# క్రాంతి

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు-లెనినిస్టు) [పీపుల్స్‌వార్] రాష్ట్రకమిటీ అధికార పత్రిక

**సంపుటి : 24 సంచిక : 5** **సెప్టెంబర్-అక్టోబర్ 2000** **వెల : ఐదు రూపాయలు**


**లోపలి పేజీల్లో...**


| | |
|---|---|
| వ్యవసాయ సంక్షోభం | 9 |
| ఈస్టు డివిజను రిపోర్టులు | 18 |
| సిద్ధార్థ వ్యాసం | 20 |
| వ్యవసాయ విధానం | 23 |
| ప్రధాని అమెరికాయాత్ర | 31 |
| జింబాబ్వే | 34 |


# బి.జె.పి. నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం విప్లవోద్యమంపై ఎక్కుపెట్టిన మొట్టమొదటి ఎదురుదాడిని ఓడించండి!

ఏప్రిల్ నెల మొదటి వారంలో జరిగిన బందిపోట్ల సమావేశంలో (నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర హోంమంత్రి, ఐదు రాష్ట్రాలలోని ఇతర అధికారులు), ఈ ఐదు రాష్ట్రాల ఉన్నతాధికారుల సమన్వయ సమావేశాన్ని ప్రతి 15 రోజులకోసారి జరుపుతూ పోవాలన్న నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం ప్రకారం ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒరిస్సా, బీహార్ రాష్ట్రాల డి.జి.పి.లు ఏప్రిల్ నెల చివరి వారంలో భోపాల్‌లో సమావేశమయ్యారు. ఈసారి వీరంతా ఈ ఐదు రాష్ట్రాల్లోని ''నక్సల్స్ ప్రాభావిత ప్రాంతాలలో'' ఖర్చు పెట్టడానికి 23,000 కోట్ల రూ॥లతో కూడిన కార్యాచరణ పథకాన్ని ఉమ్మడిగా ప్రతిపాదించారు.

ఈ బందిపోట్ల సమావేశానికి ముందూ, తర్వాతా మీడియాలో రెండు అంశాలు ప్రాధాన్యత పొందాయి. మొదటిది; 'వామపక్ష (లేక నక్సలైట్) తీవ్రవాదం' ప్రభావానికి గురైన రాష్ట్రాల ప్రభుత్వాలే చర్చలకు చొరవ తీసుకోవాలన్నది రెండు; ఇపుడు నిషేధం అమలవుతున్న ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా. ఈ ఐదు రాష్ట్రాలలోనూ, దేశ వ్యాప్తంగానూ సి.పి.ఐ. (యం-యల్) [పీపుల్స్‌వార్] పై నిషేధం విధించాలన్నది.

ఒకవైపు హోంమంత్రి అద్వాని, ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, దిగ్విజయ్‌సింగ్‌లు మీడియాలోనూ, (అసెంబ్లీలో కూడా) 'నక్సలైట్లతో చర్చల' గురించి నాటకాలు ఆడుతూనే మరోవైపు తాము చేసిన బహిరంగ ప్రకటనలకు పూర్తిగా భిన్నమైన పద్ధతులను అవలంభిస్తూ వచ్చారు.

## కేంద్ర ప్రభుత్వ నాయకత్వంలో పెరిగిన రాష్ట్ర ప్రభుత్వాల ఎదురుదాడి

1980ల చివర నుండి, అట్లే 1990ల ప్రారంభంలోనూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సి.పి.ఐ. (యం-యల్) [పీపుల్స్‌వార్] కార్యకలాపాలను నిరోధించేందుకు, నాలుగు రాష్ట్ర ప్రభుత్వాల ప్రత్యక్ష సమన్వయానికి చొరవ తీసుకోవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని ముగ్గులోకి లాగుతూ వచ్చింది. గత దశాబ్ద కాలంగా ఇందుకు సంబంధించి అనేక సమావేశాలు జరిగాయి. అధికారులు నక్సలైట్ల సమస్య నిరోధానికి పలు ప్రతిపాదనలు కూడా చేశారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెండు ప్రయోజనాలు పొందింది. మొదటిది క్రమబద్ధమైన సమన్వయంతో ప్రత్యేక బలగాల కార్యకలాపాలు మొదలైనాయి. రెండోది; ప్రభుత్వాలు నక్సలైట్ నిరోధక పోరాటంలో తమ అనుభవాలను, సమాచారాన్ని నిత్యం పంపిణీ చేసుకోవడం మొదలెట్టాయి. వీటికి తోడుగా ఆంధ్ర ప్రభుత్వం (అటు కాంగ్రెస్ నాయకత్వంలోనైనా ఇటు టి.డి.పి. నాయకత్వంలోనైనా) విప్లవోద్యమాన్ని అణచివేసే పద్ధతుల్లో ఇతర రాష్ట్రాలకు నేతగా, మార్గదర్శకుడిగా ఆవిర్భవించింది.

ఈ క్రమంలో ఈ పరిణామాలన్ని కలిసి అన్ని పోరాట రంగాలలో ఏకీకృత విధానంగా మార్పు చెందాయి. ముందుగా మనం ఈ రాష్ట్రాలన్నింటిలోనూ అమలవుతున్న ఒక ప్రధాన అణచివేత రూపాన్ని పరిశీలిద్దాం. ఆ తర్వాత ప్రభుత్వ అణచివేత కార్యకలాపాలకు చెందిన సర్వసాధారణ మిలటరీ పద్ధతుల ఏకీకృత రూపాన్ని కూడా చూద్దాం.

**ఇన్ఫార్మర్ల యంత్రాంగం:** శత్రు ఎత్తుగడలలో ఇన్ఫార్మర్ల యంత్రాంగానికి సన్నాహక చర్యలు, కోవర్ట్ ఆపరేషన్ల వాడకం అనేవి మరింతగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

ప్రారంభంలో కొంతమంది ప్రజావ్యతిరేక లంపెన్లు, స్థానిక వర్గ శత్రువులు పోలీసులతో సంబంధంలో వుండి గ్రామీణ కార్యకర్తల

గురించి, పార్టీ ఆర్గనైజర్ల, దళాల కదలికలకు సంబంధించిన ఉప్పందియ్యడానికి శాయశక్తులా ప్రయత్నించేవారు. వర్గపోరాటం నూతన లక్ష్యాలను రూపొందించుకుని తీవ్రతరమైనపుడు శత్రువు ఎదురుదాడి ద్వారా ఉద్యమాన్ని అణచివేయాలని తీవ్రంగా ప్రయత్నించాడు. ప్రభుత్వం విస్తృత సంఖ్యలో ప్రత్యేక సాయుధ బలగాలను నియమించినప్పటికీ ఉద్యమాన్ని అణచివేయలేక పోయింది. ఈ దశలో స్థానికంగా విప్లవోద్యమానికి వ్యతిరేకులైన వారిని శత్రువు డబ్బులిచ్చి కొని లేక నియమించి తన ఇంటెలిజెన్స్ యంత్రాంగంలో వుంచుకునేవాడు. అయితే ఈ శక్తులను శిక్షించటంలో పార్టీ ముందుండేది. అందుచేత తిరిగి శత్రువు తన పద్ధతులు మార్చుకున్నాడు. విప్లవ కార్యకర్తల, గెరిల్లా దళాల గురించి సమాచారాన్ని పొందేందుకుగాను శత్రువు విప్లవ ప్రజానీకానికి బహిర్గతం కాని నూతన శక్తులను రహస్యంగా ఎంచుకుని పని చేయించాడు. దీంట్లో శత్రువు కొంతమేరకు విజయవంతమై కొన్ని సంఘటనలలో ఉద్యమానికి నష్టం కల్గించాడు.

ఈ అవాంఛనీయ శక్తులను పార్టీ, ప్రజలు ఎప్పటికప్పుడు పరిశీలించి శిక్షిస్తూ వచ్చారు కానీ, కొనసాగుతున్న యుద్ధంలో వీరిపై పూర్తి అదుపు సాధించటం సాధ్యం కాలేదు. విప్లవ క్యాంపుకు సంబంధించిన సమాచార సేకరణకుగాను శత్రువు ఈ శక్తులను ప్రోత్సహించి నిరంతరం తన యంత్రాంగాన్ని మెరుగుపర్చుకుంటూ వచ్చాడు. ప్రజలలోని అసమ్మతిపరులను శత్రువు తమ దారికి తెచ్చుకోవడమనే ఈ గూఢచర్యా పద్ధతి రాజ్య వ్యవస్థ ఉనికిలోకి వచ్చింది మొదలుగా నెలకొని కొనసాగుతున్న సాంప్రదాయక రూపమే తప్ప వేరు కాదు. పై ఐదు రాష్ట్రాల ప్రభుత్వాలూ సమాచారాన్ని సంగ్రహించేందుకు ఈ యంత్రాంగాన్ని ఉపయోగిస్తూ, దాని స్వరూపాన్ని నిత్యం మెరుగుపరుస్తూ, ఆధునీకరిస్తుండటంతో ఇది ఇప్పుడు ఆధునిక రూపాల్లోకి మారింది.

## ఈ యంత్రాంగపు కొన్ని ప్రత్యేక లక్షణాలు

ఈ ఆధునిక రహస్య గూఢచర్యా యంత్రాంగానికి కొన్ని ప్రత్యేక లక్షణాలున్నాయి. అవేమిటంటే, 1. ఏజెంట్లకు క్రమం తప్పకుండా జీతాలు చెల్లిస్తారు. 2. వీరి ఆనుపానులను రహస్యంగా ఉంచుతారు. 3. వీరి వునికి బయటపడకుండా వుండేందుకు సంబంధిత వ్యక్తి లేదా అధికారి మాత్రమే వీరితో సంబంధాలను విడిగా కొనసాగిస్తాడు. మూడో వ్యక్తికి ఈ వ్యవహారంలో సంబంధముండదు. 4. ముఖ్యమైన ఇన్ఫార్మర్లకు అధునాతన సమాచార సామాగ్రిని అందజేస్తారు. 5. పలువురు ఇన్ఫార్మర్లకు ఆయుధాలను విచ్చలవిడిగా పంపిణీ చేస్తారు. 6. ఇటీవలి కొత్త పరిణామమేదంటే ప్రజాసంఘాల కార్యకర్తలను, ప్రజా గెరిల్లా బలగాల (పి.జి.యఫ్.) కు చెందిన సభ్యులను చంపేందుకు ఇన్ఫార్మర్లను ప్రోత్సహిస్తున్నారు. 7. ఇన్ఫార్మర్ల గుట్టు బయటపడినపుడు, ఏరియా ప్రజలను అదుపు చేయడానికి లేక భయపెట్టడానికి ఈ హంతకులకు తిరుగులేని అధికారాన్ని కల్పిస్తున్నారు. 8. ప్రజలముందు బయటపడిపోయిన ఇన్ఫార్మర్లలో చాలామందిని సర్వసాధారణంగా పోలీస్‌శాఖకి చెందిన రెగ్యులర్ సర్వీసులోకి చేర్చుకుంటున్నారు. 9. సాయుధ బలగాలకు సంబంధించిన డైరెక్ట్ స్టాఫ్ కూడా గ్రామాల్లో వివిధ కవర్ల ద్వారా (షాప్‌కీపర్లు, ఉద్యోగులు, వైద్యులు తదితర రూపాలు ధరించి) మరీ సమాచార సేకరణలో మునుగుతున్నారు. 10. 'కౌన్సిలింగ్' పేరుతో ప్రభుత్వ అధికారులు (ప్రధానంగా పోలీసులు) విప్లవకారుల కుటుంబాలతో నిత్య సంబంధాలను కొనసాగిస్తున్నారు. సమగ్రమైన సమాచారం తీసుకుని, ఆ కుటుంబంలోని కామ్రేడ్‌ని లొంగదీసుకునేందుకుగాను కొంతమంది బలహీన శక్తులను ఇన్ఫార్మర్ గానో లేక మధ్యవర్తిగానో పాత్ర నిర్వహించేందు కోసం తమవైపు తిప్పుకుంటున్నారు.

సమాచార సేకరణ కోసం వీరు అవలంభిస్తున్న పద్ధతుల్లో ఇవి కొన్ని మాత్రమే.

ఈ పద్ధతులతోపాటు ప్రజా గెరిల్లా బలగాలను ఎదుర్కొనేందు కోసం శత్రువు అనేక రూపాలను ఎన్నుకొంటున్నాడు. పలు దేశాలలో వివిధ గెరిల్లా పోరాటాలను అణచివేయటంలో తమ అనుభవాలను ఆధారంగా చేసుకుని, సామ్రాజ్యవాదులు తిరుగుబాటు వ్యతిరేక, అటవీ యుద్ధ వ్యతిరేక టెక్నిక్‌లను పెంపొందించుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వర్గపోరాటం తీవ్రమైన కారణంగా రాష్ట్ర ప్రభుత్వం సామ్రాజ్యవాద యజమానుల నుండి పాఠాలు నేర్చుకుని పై పద్ధతులలో చాలా వాటిని ఇక్కడ మొదలెట్టింది. ఇప్పుడీ పద్ధతులు నక్సల్స్ ప్రాభావిత రాష్ట్రాలు అయిదింటిలోను వ్యాపిస్తున్నాయి.

ఈ ఐదు రాష్ట్రాలలో అమలవుతున్న అణచివేత పద్ధతుల్లో పెరుగుతున్న ఏకత్వాన్ని ప్రక్క పేజీల్లోని పట్టిక చిత్రిస్తుంది.*

సైనిక చర్యల ఏకీకృత రూపం కోసం శత్రు బలగాలు అవలంభిస్తున్న పద్ధతులలో ఇవి కొన్ని.

సి.పి.ఐ. (యం-యల్) [పీపుల్స్‌వార్] నేతృత్వంలో ప్రజలు, తమదైన శైలిలో ఈ పద్ధతులను ఎదిరిస్తున్నారు. ప్రభుత్వ స్వభావాన్ని ఎండగడుతూ, ఓడిస్తూన్నారు. చట్టబద్ధమైన డిమాండ్లపై పోరాడేందుకు ప్రజలను మేల్కొల్పుతున్నారు.

## ఇప్పుడు ఐదు రాష్ట్రాలలో ఎదురుదాడికి కేంద్ర నాయకత్వం

1990లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. 7 సం॥లపాటు పదవికి దూరమైన తర్వాత ముఖ్యమంత్రి పదవి చేపట్టిన చెన్నారెడ్డి తన స్థానాన్ని సంఘటితం చేసుకునేందుకుగాను తాత్కాలికంగా ఎదురుదాడిని ఆపివేశాడు. అంతకుముందు పాలక తెలుగుదేశం పార్టీ పీపుల్స్‌వార్‌పై నాలుగేళ్ళుగా సాగించిన అప్రకటిత యుద్ధం విఫలం కావడం కూడా ఇందుకు మరొక కారణం. అయితే కొద్ది నెలలలోపే చెన్నారెడ్డి వారసుడు కాంగ్రెస్ ముఖ్యమంత్రి జనార్ధన్‌రెడ్డి క్రూరమైన నిర్బంధాన్ని ప్రారంభించి పీపుల్స్‌వార్‌ని నిషేధించాడు. మీడియాలో పీపుల్స్‌వార్‌ని తుదముట్టించే ఘనుడిలాగా ఇతగాడు ప్రచారమైనాడు. ఈరోజు మరొక పాలక పార్టీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పీ.వా.ని తుదముట్టించగల సమర్థుడిగా ప్రచారం పొందుతున్నాడు.

ఇంకా వెనక్కిపోతే 1946-52 నాటి తెలంగాణా రైతాంగ తిరుగుబాటును, 1960ల తిరుగుబాట్లనూ వ్యతిరేకించి, పోరాడిన జలగం వెంగళరావును ప్రచార సాధనాలు, పాలకవర్గాలు ఉక్కుమనిషిగా ప్రశంసించాయి. నక్సల్బరీ కాలంలో నాటి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సిద్ధార్థ శంకర్ రే ని కూడా అతగాడి సొంత (పాలక)

| [illegible] | [illegible] | | | |
|---|---|---|---|---|
| | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 1. బలగాల ఆధ.నీకరణ (. ర.గ.బాట. వ్య. రేక, అటవీ య..ద్ధతంత్ర శిక్షణలో అధ.నాతన ఆయ..ధాలన., సమాచార సావ.గ్రిని ఉపయోగించటంలో) | ఎప్పుడో ఆధ.నీకరించార. | ఆధ.నికీకరించార. | 1. వ.హారాష్ట్రలో (MR) ఆధ.నికీకరణ పూర్తం..ంది.<br>2. ఇతర రాష్ట్రాలలో కొనసాగ.తోంది. | కొనసాగ.తోంది |
| 2. రోడ్ల నిర్మాణం | పోరాట ప్రాంతంలోని రోడ్లన్నింటినీ సవ.ర్థవంతంగా నిర్మించార. | ఏరియా వె..త్తంగా అన.వైన రోడ్ల. వేశార. | 1. MRలో బోర్డర్ రోడ ఆర్గనైజేషన (బి.ఆం.ఒ.) సవ.ర్థవై.న రోడ్లన. నిర్మించింది.<br>1. MPలో ఈ క్రవ.ం వె..దలైంది.<br>2. ఒరిస్సా ప్రభ.త్వం వివిధ ప్రాజెక్టుల ద్వారా వాహనాల. . రగగల రోడ్ల నిర్మించింది. | వై.దాన ప్రాంతవై.నంద.న గ్రామాలన. అన.సంధించే రోడ్లన్నీ వాహనాల. . రగేంద.కన.వుగా వున్నాం.. |
| 3. సమాచార య.ంత్రాంగం | య..ద్ధరంగంలో వున్న ప్రత్యేక బలగాల. వివిధ రకాల ఆధ.నిక పరికరాలన. వుపయోగిస్త.న్నాం... | ఏ.పి. ప్రభ.త్వం తన సాధన సావ.గ్రిల్లో చాలా భాగాన్ని ప్రధానంగా ఈ రీజియ.ఎలోనే కేంద్రీకరించింది. | 1. MRలో ఆధ.నిక సావ.గ్రి వాడకంలో వుంది.<br>2. ఇతర ప్రాంతాల్లో పోలీస. వైంటె సెట్లే ప్రధాన వనర.ల. | ఆధ.నిక సావ.గ్రిని సాధిస్త.న్నార. |
| 4. ఇన్ఫార్మర్ల య.ంత్రాంగం | స.శిక్షిత శక్తిగా మార్చేంద.కు ప్రయ..న్నిస్త.న్నార. | అనేక ఎద.ర.కాల్పుల్లో ప్రధానంగా ఇన్ఫార్మర్ల య.ంత్రాంగంవీ.దే ఆధార పడ.త.న్నార.. | 1. MRలో ఇన్ఫార్మర్ల య.ంత్రాంగం ఒక ప్రధాన, రెగ.్యలం బలగం.<br>2. MPలో ఇప్పటికి పెద్దగా స.శిక్షితవై. లేద.. | శైశవదశలోనే వుంది. (స.శిక్షిత బలగం కాద.) |
| 5. దిగజారిపోం.. ప్రభ.త్వ బలగాలలో చేరిన మాజీ దళ సభ.్యలన. ఉపయోగించటం | ప్రధానంగా NT, STలలో ప్రజా గెరిల్లా బలగాలన., పార్టీని ఎద.ర్కోవటానికి ఈ అణచివేత రూపవే. ప్రధాన వనర.గా వృద్ధి చెందింది. | | ఇది ప్రధాన రూపం కాద. | ప్రధానం కాద. |
| 6. సాధారణ గస్తీని ఆపివేయ.టం | అవున. | అవున. | అవున. | కొనసాగ.తోంది. |
| 7. అన్ని స్థాం..ల్లో కోవ్ర్ట చర్యల. | ,, | ,, | ,, | చాలా తక్కువ |
| 8. సాధారణంగా వాహనాలలో పోవడం ఆపివేశార. | ,, | ,, | ,, | ఇది చర్చనీయాంశంగా వుంది. |
| 9. కాలినడక, రహస్యంగా బలగాల మోహరింపు ప్రధాన రూపం | ,, | ,, | ,, | కొన్నిసార్ల అన.లవుతోంది. |
| 10. ఆటో ఆయ..ధాలన. వాడటం. ఇప్పుడ. గ్రనేడ్లని, మోర్టార్లని వాడ.త.న్నార.. | ,, | ,, | ,, | వాడకం వె..దలైంది. |
| 11. సైనికుల మోహరింపుకు గాయ.పడిన వారి తరలింపుకు హెలికాప్టర్లన. సిద్ధం చేయ.టం | ,, | ,, | ,, | లేద. |

| | | | | |
|---|---|---|---|---|
| 12. ఎ). సైనిక చర్యల కాలంలో ప్లెటూన తరహా బ్యాచీల.గా ప్రత్యేక బలగాల కదలికల., లోతట్టు ప్రాంతాలలో వుండి పోవటం | ,, | ,, | ,, | అవున. |
| 12. బి). చర్యలో వేగాన్ని, సత్వర మోహరింపున., సవ.న్వయాన్ని సాధించటం | ,, | ,, | ,, | లేద.. |
| 13. ఎ). ఎలైట కమె.ండో బలగంపై ప్రధానంగా ఆధారపడ.తూ, పారా మి.లటరీ, ప్రభ.త్వ ప్రత్యేక బలగాలన. వాడటం | ,, | ,, | 1. MR లో ఇది సాధింపబడింది.<br>2. MPలో ఈ క్రమ.ంలోనే వున్నార..<br>3. ఒరిస్సాలో బలహీనంగా వుంది. | ఇంకా సాధించలేద.. |
| 13. బి). ఇతర ప్రైవేట సాయ..ధ నిర్మాణాల. | రాయ.లసీమ.లో టి.డి.పి., కాంగ్రె పార్టీల భూస్వామ..ల. సాయ..ధ గ్యాంగ.లన. నడ.పుత.న్నార. | లేద. | లేద. | 1. రణవీంసేన<br>2. అనేక బందిపోట. గ్యాంగ.ల. |
| 14. ఎప్పటికప్పుడ. నూతన సంస్కరణలన. ప్రకటించటం | అవున. | అవున. | అవున.<br>(మ.గాడ. రాష్ట్రాలలోనూ) | అవున. |
| 15. పునరావాస పథకాల పేర.తో మాజీ దళసభ.్యల సేవలన. వాడ.కోవటం | ,, | ,, | ,, | సమాచారం లేద.. |
| 16. అన్ని పోలీస. స్టేషన్ల దృఢపర్చటం, తరలించటం, ప్ర. ఘటనమెద.ర్కొనేంద.కు కోటలాగ తయార.చేయ.టం | ,, | ,, | ,, | ,, |
| 17. ద.ష్ప్రచారాన్ని య..ద్ధ ప్రా. పదికన చేపట్టడం | ,, | ,, | ,, | బలహీనంగా వుంది. |
| 18. కేంద్ర ప్రభ.త్వానికి ప్రత్యేక కార్యాచరణ పథకాన్ని సమ.ర్పించటం | అవున. | అవున. | అవున. | ఏప్రిల సమావేశంలో బీహార్‌కి 4000 కోట్ల రూ॥లన. ఇచ్చేంద.కు అధికార.ల. అంగీకరించార.. |
| 19. బూటకపు ఎన్‌కౌంటర్ హత్యల. ప్రధాన అణచివేత రూపం | ,, | ,, | మ..రా.లో కొంతమే.రకు. ఇతర ఏరియాల్లో ఇప్పటివరకూ ప్రధానరూపం కాద.. | ప్రధాన రూపం కాద.. |

వర్గం బెంగాల్‌ని మండిస్తున్న ఉద్యమాన్ని నిర్మూలించివేసిన ఘటికుడిగా పొగిడేశాయి.

ఇక ఆరెస్సెస్, బి.జె.పి., ఇతర సంఘ్ పరివార్ సంస్థలు జన్మతః కమ్యూనిస్ట్ వ్యతిరేకతను పుణికి పుచ్చుకున్నట్టివే. కాబట్టి సహజంగానే వారి ముఖ్యనేత అద్వానీ, యువతారలైన హోంశాఖ సహాయ మంత్రి విద్యాసాగర్‌రావు, ఆంధ్రప్రదేశ్ బి.జె.పి. గూండా ఎమ్మెల్యే ఇంద్రసేనారెడ్డి, ఇంకా ఈ కోవకు చెందిన వారందరికీ విప్లవోద్యమాన్ని తుదముట్టించే వరకూ పోరాడటమే తమ ప్రధాన లక్ష్యంగా వుంది.

అయినప్పటికీ నాటి తెలంగాణా నుండి శ్రీకాకుళం వరకూ, నక్సల్బరీ నుండి ఆంధ్రప్రదేశ్, ఉత్తర తెలంగాణా, దండకారణ్యం, బీహార్‌లలో ప్రస్తుతం సాగుతున్న పోరాటాల వరకూ విప్లవోద్యమమనేది ప్రభుత్వ ఎదురుదాడి యుద్ధం మధ్య సైతం తన లక్ష్యసాధన వైపుగా పురోగమించటాన్ని కొనసాగిస్తూనే వుంది.

ఇప్పుడు బి.జె.పి. కేంద్రంలో అధికారం చేపట్టడంతో వీళ్ళంతా

అద్వానీ నాయకత్వంలో సి.పి.ఐ. (యం-యల్) [పీపుల్స్‌వార్] పై చివరి దెబ్బ తీసేందుకు పథకమేస్తున్నారు. ఈ పథకంలో ఇతగాడికి ఆంధ్ర, మహారాష్ట్ర, ఒరిస్సా ప్రభుత్వాల నుండి కావలసినంత మద్దతే లభిస్తోంది. ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇతర రాష్ట్రాలను, కేంద్రాన్ని సైతం ప్రోత్సహిస్తోంది. సహజంగానే అద్వానీ, చంద్రబాబులకు ఉమ్మడి ఎజెండా వుంది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూచించిన ప్రతిపాదనలకనుగుణంగా పీపుల్స్‌వార్‌కి వ్యతిరేకంగా దేశవ్యాప్త దాడికి పథకం సిద్ధమవుతోంది. దీనికి ఆర్.ఎస్.ఎస్., సంఘ్ పరివార్‌లు అత్యుత్సాహంతో అభినందిస్తుండగా కేంద్రంలో అద్వానీ ఈ పథకాన్ని ప్రారంభిస్తూ నేతృత్వం వహిస్తున్నాడు. ఎలాంటి ఆశ్చర్యానికి తావులేకుండా కర్నాటక విప్లవోద్యమ చరిత్రలో మొట్టమొదటి 'ఎన్‌కౌంటర్' ఇటీవలే నమోదైంది. ఇక తమిళనాడులో మరోసారి బూటకపు ఎన్‌కౌంటర్లు మొదలైనాయి. పశ్చిమబెంగాల్‌లో రాష్ట్ర ప్రభుత్వం పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తూ దెబ్బతీసేందుకు వేచి చూస్తోంది.

ప్రస్తుతానికి కేంద్రం తన కదలికల్లో కుట్ర, కుతంత్రాలను ప్రదర్శిస్తూ ఉపాయంతో చర్యలు చేపడుతోంది. అయితే కేంద్రం త్వరలోనే నిర్బంధాన్ని పెంచేందుకు ప్రత్యక్షంగా జోక్యం చేసుకుంటుంది.

**ఇప్పుడు కేంద్రం మాట్లాడుతున్న కొన్ని చర్యలను పరిశీలిద్దాం.**

### 1. చర్చల సమస్య

1999 చివరి నుండి అద్వానీ ఈశాన్య భారత జాతులతో, జమ్మూ-కాశ్మీర్ నాయకులతో చర్చలు జరపడానికి తాను సిద్ధంగా వున్నానంటూ పత్రికలకు చెబుతూ వస్తున్నాడు. ఈ క్రమానికి వీలు కల్పించేందుకుగాను చర్చలకు తగిన వాతావరణం సృష్టించే పేరుతో ఇతగాడు ఇటీవలే కొంతమంది జమ్మూ-కాశ్మీర్ నేతలను విడుదల చేయటం మొదలెట్టాడు. ఆ తర్వాత దీర్ఘకాలం నుండి జైళ్ళలో వుంటున్న కొంతమంది సిక్కు నాయకులను కూడా విడుదల చేసే విషయమై తన మంత్రిత్వశాఖ యోచిస్తూందని చెప్పాడు. అదే విధంగా ఏప్రిల్‌లో కొత్త ఢిల్లీలో జరిగిన 'బందిపోట్ల గూడుపుఠాణి'కి ముందే అద్వానీ పత్రికలకు ''నక్సలైట్ ప్రభావిత రాష్ట్రాలకు వామపక్ష తీవ్రవాదులతో చర్చలు జరపాల్సిందిగా కేంద్రం చెప్పాలనుకుంటోందని'' తెలిపాడు. ఇక ముఖ్యమంత్రుల సమావేశం చివర్లో ''రాష్ట్రాలు నక్సలైట్లతో చర్చలకు తలపెట్టాలని చూసినప్పటికీ నక్సలైట్ సంస్థలపై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించటం అవసరమే'' అని ఇదే అద్వానీ వాగాడు.

ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఈ అంశంపై చర్చ మొదలైంది కానీ ''నక్సలైట్ల భయం'' కారణంగా అది ముందుకు సాగలేదు. దీంతో శాసనసభ స్పీకర్ ''నక్సలైట్లంటే భయం లేనివారు మాట్లాడతారు''ని ప్రకటించాడు. అప్పుడు రాజధాని హైదరాబాద్‌కి చెందిన బిజెపి, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు-ఇంద్రసేనారెడ్డి, గోవర్ధన్-మాత్రమే మాట్లాడారు. చిన్న వయసులోంచే ఈ ఇద్దరు ఎమ్మెల్యేల గూండాగిరి, నేరస్థ చర్యల గురించి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు బాగా తెలుసు...వీరు మినహా మరెవ్వరూ శాసనసభలో నక్సల్స్ సమస్య గురించి మాట్లాడడానికి ఇష్టపడలేదు. శాసనసభ కొనసాగుతుండగా ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి దేవేందర్‌గౌడ్ కుటుంబ వత్తిడి కారణంగా తన హోంమంత్రి పదవికి రాజీనామా చేయాలనుకుంటున్నట్లుగా దాదాపు స్థానిక దినపత్రికలన్నీ తెలిపాయి.

స్పష్టంగానే ఈ పాలకవర్గ నేరగాళ్ళు ప్రజలనెదుర్కోవాలంటే భయపడుతున్నారు. సి.పి.ఐ. (యం-యల్) [పీపుల్స్‌వార్] ఈ పాలకులందరిపై, వారి ప్రజా వ్యతిరేక కార్యకలాపాల స్థాయిపై ఒక కన్నేసి వుంచుతూ వీరితో పోరాడేందు కోసం ప్రజలను చైతన్యపరుస్తోంది. పాలకవర్గాలకు భయం కల్గినా, నైతిక స్థైర్యం లోపించినా కారణమిదే. పీపుల్స్‌వార్ పార్టీకి వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన మొట్టమొదటి ఎదురుదాడిని 1985-89 కాలంలో మొదలెట్టింది. రెండో ఎదురుదాడి 1990-96 మధ్యలో కొనసాగింది. ఇక 1997 నుంచి రాష్ట్ర ప్రభుత్వం, సామ్రాజ్యవాదుల ఆదేశానుసారం, చంద్రబాబు నాయుడి ప్రత్యక్ష నిర్దేశకత్వంలో తన నూతన (3వ) దశ ఎదురుదాడి ఎత్తుగడలను అమలు చేస్తోంది.

1989లో అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం నక్సలైట్లతో చర్చలను ప్రారంభించాలనే అభిప్రాయాన్ని ప్రకటించింది. ఆ సమయంలో పీపుల్స్‌వార్ ఆంధ్ర రాష్ట్రకమిటీ దీనికి ప్రతిస్పందిస్తూ ప్రభుత్వం తన ఎదురుదాడిని ఆపివేస్తే అప్పుడు చర్చలకు తాను సిద్ధమేనని ప్రకటించింది. మహారాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వం 1993 నుండి తీవ్రమైన నిర్బంధాన్ని మొదలెట్టింది. బి.జె.పి. శివసేన సంకీర్ణ ప్రభుత్వం దీన్ని కొనసాగించింది. ఈరోజు సరికొత్త కాంగ్రెస్ కూటమి ప్రభుత్వం సైతం ఈ సుదీర్ఘ నిర్బంధాన్ని ఎలాంటి సడలింపూ లేకుండా సాగిస్తోంది. మధ్యప్రదేశ్‌లో బిజెపి అధికారంలో వున్నపుడు తీవ్రమైన నిర్బంధం మొదలెట్టింది. రాష్ట్రపతి పాలనలో సైతం అది కొనసాగింది. తర్వాత ప్రజల ఒత్తిడితో కాస్త సడలింపు వచ్చింది కానీ త్వరలోనే ప్రభుత్వం ప్రత్యేకించి ఉద్యమం బలహీనంగా వున్న ప్రాంతాలలో నిర్బంధాన్ని పెంచివేసింది. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి దిగ్విజయ్‌సింగ్ జగదల్‌పూర్, రాయ్‌పూర్, భోపాల్ తదితర ప్రాంతాల్లో పదే పదే తాను చర్చలకు సిద్ధమేనని చెప్పాడు. ఇక ఒరిస్సాలో వర్గపోరాటం బలహీనంగా వుంది కాబట్టి నిర్బంధం కూడా తక్కువే. అయినప్పటికీ బిజూపట్నాయక్ రోజుల్లో ముఖ్యమంత్రి పీపుల్స్‌వార్‌తో చర్చలకు సుముఖత తెలిపాడు. బీహార్‌లో సైతం లాలూప్రసాద్ పదే పదే నక్సలైట్లతో చర్చలకు తన సమ్మతిని తెలియజేస్తూ వచ్చాడు.

ఇందుకు భిన్నంగా ఆంధ్రప్రదేశ్‌లో ఒకవైపు చర్చల గురించి మాట్లాడుతూనే లెక్కలేనన్ని బూటకపు ఎన్‌కౌంటర్ హత్యలు పెరుగుతూ వచ్చాయి. ప్రత్యేకించి 2000 సం॥రం ఫిబ్రవరి-మార్చి నెలల్లో పీపుల్స్‌వార్ ప్రతిఘటన తర్వాత ఇవి పెరుగుతూ వచ్చాయి. దీనికి ముందు డిసెంబర్ '99 మొదలు పీపుల్స్‌వార్ ముగ్గురు కేంద్రకమిటీ అమరుల స్మృత్యర్థం క్రమం తప్పకుండా ప్రజల ప్రతీకార దాడులు జరుగుతూ వచ్చాయి. ఈ క్రమంలో పంచాయితీరాజ్ శాఖా మంత్రి మాధవరెడ్డి సైతం మట్టికరిచాడు. ఆ సమయంలో సైతం డి.జి.పి. దొర ఒక టీవీ ఇంటర్వ్యూలో పీపుల్స్‌వార్ పని పట్టేందుకుగాను తాము మరింతగా వార్ కార్యకర్తలను చంపనున్నట్లు ప్రకటించాడు.

వాస్తవంగా ఈ 3వ దశ శత్రుదాడిలో బూటకపు ఎన్‌కౌంటర్లు, ఇన్ఫార్మర్ల నుండి ఉప్పందుకుని షెల్టర్లలోనే దళాలను/ఆర్గనైజర్లను చుట్టుముట్టడం, ఆటోమేటిక్ ఆయుధాలతో బుల్లెట్ల వర్షం కురిపించటం, లాంచర్లతో గ్రనేడ్లు విసరడం, లేక మోర్టార్లు పేల్చడం వంటివి ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక కావలికుక్కలైన గ్రేహౌండ్స్‌కి నిత్యకృత్యాలై పోయినాయి. అయినప్పటికీ గెరిల్లా బలగాలు తమ సొంత పద్ధతిలో చాలా తక్కువ మందుగుండుతో, చాలా తరచుగా దేశవాళీ తుపాకులనే వుపయోగిస్తూ గ్రేహౌండ్స్‌ను సమర్థంగా ఎదుర్కొన్నారు. ఇక నిజంగానే ఎన్‌కౌంటర్ సంఘటనలు జరిగినపుడు వాటిలో 90 శాతం ఎదురు కాల్పుల్లో రెండు పక్షాలకూ ఎటువంటి గాయాలూ తగిలేవి కావు. గెరిల్లాలు చాకచక్యంగా తిరోగమించేవారు. ఇలాంటి తీవ్రస్థాయి పోరాటాలు అనేక సం॥ల నుండి సాగుతూనే వున్నాయి. అయితే ఇలాంటి సందర్భాల్లో ఒకే సంఘటనలో అత్యధికంగా 13 మంది పీపుల్స్‌వార్ గెరిల్లాలు అమరులయ్యారు. మెదక్ జిల్లాలో అయితే ఒకటి తర్వాత ఒకటిగా నాలుగు దళాలు శత్రు బలగాల చేతిలో నేలకూలాయి. ఇది మెదక్ జిల్లా ఉద్యమానికి చాలా నష్టమే అయినా, ప్రజలూ, పార్టీ సాహసోపేతంగా అలాంటి నష్టాలను ఎదుర్కోవటంలో ఆచరణలో ఈ నష్టాలను అధిగమించటం జరిగింది.

ఏప్రిల్ నెలలో మూడు ముఖ్యమైన సంఘటనలలోనూ, అనేక చిన్న సంఘటనలలోనూ పీపుల్స్‌వార్ పార్టీ 26 మంది కామ్రేడ్స్‌ని కోల్పోయింది. అయినప్పటికీ ఆంధ్ర రాష్ట్రకమిటీ, ఉత్తర తెలంగాణా స్పెషల్ జోనల్ కమిటీలు ప్రజల ప్రజాసంఘాల మద్దతుతో తమ స్థానాలను నిలబెట్టుకొని, ఈ నష్టాల మధ్యే ముందుకు సాగుతున్నాయి. ఈ భారీ నష్టాలతో ఇవి నైతిక స్థైర్యాన్ని ఏమాత్రం కోల్పోలేదు. విప్లవకారుల రక్తంతో నేల తడిసి వున్నంతవరకూ విప్లవ పుత్రులూ, పుత్రికలూ ఈ రక్తధారల్లోంచే తమ కామ్రేడ్స్ హత్యలకు ప్రతీకారాన్ని తీర్చుకోవటం కోసం ఈ నేలలోంచి తిరిగి తిరిగి పుట్టుకొస్తారు.

అయితే ప్రతి విప్లవ యుద్ధానికీ దాని సూత్రాలు దానికుంటాయి. ఈ సూత్రాలను సరైన విధంగా అమలు చేయటం ద్వారానే మనం ఒడిదుడుకులలోనూ పురోగమించగలం. కా॥ మావో చెప్పినట్లుగా **''యుద్ధమంటే ఇరుపక్షాల బలాబలాల మధ్య పోటీ, యుద్ధ క్రమంలో ఇరుపక్షాల బలాబలాల్లో మార్పు వస్తుంది. ఇక్కడ స్వీయాత్మక కృషి నిర్ణయాత్మక పాత్ర నిర్వహిస్తుంది. ఎక్కువ విజయాలు సాధించటం, తక్కువ తప్పులు చేయటం అనేదే స్వీయాత్మక కృషి. భౌతిక పరిస్థితులు ఇలాంటి మార్పుకు అవకాశం కల్గిస్తాయి. కానీ, ఈ అవకాశం వాస్తవ రూపం తీసుకోవాలంటే సరైన విధానం, స్వీయాత్మక కృషి అవసరం. అపుడే స్వీయాత్మక కృషి నిర్ణయాత్మక పాత్ర వహిస్తుంది''** (దీర్ఘకాలిక ప్రజాయుద్ధం, మావో సంకలిత రచనలు, సంపుటి:2, పేజి:219).

కామ్రేడ్ మావో ఇంకా ఇలా చెప్పాడు. **'' మన బలం కంటే శత్రు బలం అనేక రెట్లు ఎక్కువగా వున్నపుడు మాత్రమే, శత్రువును ఓడించే సమయం ఆసన్నమయ్యేవరకు, మన బలాన్ని కాపాడుకోవడానికి మన విప్లవ స్థావరంలోకి తిరోగమించాలని, శత్రువును మన భూభాగంలోకి చొచ్చుకురానివ్వాలని ప్రతిపాదిస్తున్నాం. ఈ విధంగానే ఎదురుదాడికి అవసరమైన పరిస్థితుల్ని సృష్టించుకోగలుగుతాం''** (చైనా విప్లవ యుద్ధంలో వ్యూహానికి సంబంధించిన సమస్యలు, మావో సంకలిత రచనలు, సంపుటి:1, పేజి:219).

పోరాట క్రమంలో పీపుల్స్‌వార్ నిర్దిష్ట పరిస్థితికి అనుగుణంగా ఎత్తుగడలను చేపడుతూంది. అది తన బలాన్ని పరిరక్షించుకుంటూనే, నూతన శక్తితో వున్నతదశకు పురోగమించాలని చూస్తోంది. అందుకని ఈ దశలో నిర్దిష్ట పరిస్థితిపై ఆధారపడి, శత్రువు చర్చలకు సిద్ధమైతే పార్టీ కూడా చర్చలకు సిద్ధమవుతుంది. ఈ చర్చలకు శత్రువు తన సొంత షరతులను విధిస్తే పీ.వా. తనదైన షరతులను విధిస్తుంది. ఈ రెండింటి బాగోగుల్ని ప్రజలే నిర్ణయిస్తారు. చర్చల ప్రతిపాదనవైపు ఎగిరిగంతేసే ఊగిసలాటదారులు (వాసిలేటర్స్) ఎప్పటికీ వుంటూనే వుంటారు. అయితే ఇలాంటి చర్చలేవయినా ముందుకొచ్చినపుడు వీలైనంత ఎక్కువగా ప్రయోజనాలు పొందేందుకు షరతులను, నియమాలను రూపొందించుకోవటమనేది పోరాట జ్వాలలో రాటుదేలిన నాయకత్వం బాధ్యతే అవుతుంది.

### ౨. అన్ని రాష్ట్రాలలో పార్టీని నిషేధించటం

నిజానికి, ఉత్తర తెలంగాణాలో, మహారాష్ట్రలో, మధ్యప్రదేశ్ లలోని గెరిల్లాజోన్ ప్రాంతాలలో 1984 నుండి ప్రభుత్వం ఎలాంటి బహిరంగ కార్యకలాపాలను అనుమతించటం లేదు. బీహార్‌లో బహిరంగ కార్యక్రమాలకు కొంతమేరకు అనుమతిస్తున్నారు కానీ ఒక బహిరంగ ప్రజాసంఘమైన యం.కె.కె.యస్.ని 1986లోనే అక్కడ నిషేధించారు. ఆంధ్రప్రదేశ్‌లో 1992 నుండే పార్టీ, ప్రజాసంఘాలు నిషేధింపబడినాయి.

ఉత్తర తెలంగాణా, దండకారణ్యాలలో పార్టీకి లోతైన ప్రజాపునాది ఏర్పడినాక, 1995 నుండి అనేక రహస్య ప్రజా కార్యక్రమాలు జరుగుతూ వచ్చాయి. శత్రువుకు ఏ మాత్రం తెలీకుండానే ఈ కార్యక్రమాలు, సభలలో 15,000 మంది ప్రజలు హాజరైనారు. ఒకే ఒక గెరిల్లా దళం చొరవతో 1000 నుండి 5000 వరకూ ప్రజలతో కూడిన సభలు విజయవంతంగా జరిగాయి. శాక్ నుండి కేంద్రకమిటీ సభ్యుల వరకూ ఈ సభల్లో ప్రసంగించారు. పోరాటం గెరిల్లాజోన్ ఉన్నతదశ వైపుగా పురోగమిస్తున్నందువల్ల భవిష్యత్తులో ఇలాంటి బహిరంగ, రహస్య కార్యక్రమాలలో మరింతగా ప్రజలు పార్టీ ప్రత్యక్ష నేతృత్వంలో సమీకరింపబడతారు కూడా.

పీపుల్స్‌వార్ పార్టీ మొట్టమొదటి నుండి కూడా ప్రజలను, ప్రజాసంఘాలను, పార్టీ సభ్యులను, ప్రజా గెరిల్లా బలగాలను అజ్ఞాత జీవితానికి సిద్ధపరుస్తూ వచ్చింది. శత్రుదాడిని ఎదుర్కొనేందుకు బహిరంగ/రహస్య ప్రజా ఉద్యమాలను నిర్మిస్తూ వచ్చింది. కాబట్టి లీగల్ పత్రికలపై మినహా, నిషేధం విధించటమన్నది ఉద్యమంపై ప్రాథమికంగానే పెద్దగా ప్రభావం కల్గించలేదు. ప్రస్తుత వ్యవస్థకి సంబంధించిన 'ప్రజాస్వామ్యం' అనబడుతున్న దానిపై పార్టీకి ఎలాంటి భ్రమలూ లేవు. నిషేధంతో నిమిత్తం లేకుండా, పోరాటం వున్నతదశకి పురోగమించినట్లయితే ప్రభుత్వం క్రూరాతి క్రూరంగా వ్యవహరిస్తుంది. నిజానికి, ఆంధ్రప్రదేశ్ విప్లవోద్యమ చరిత్రలో నిషేధం లేనప్పుడే అనేకమంది పౌరహక్కుల నేతలు చంపబడినారు. ప్రపంచ కార్మిక వర్గ పోరాటాల చరిత్రలో పాలకవర్గాలు పీడితుల

హక్కులను నిత్యం పీడిస్తూనే వచ్చారు. 1970ల మధ్యలో ఇందిరాగాంధీ పరిపాలనలో ఎమర్జెన్సీ ద్వారా 'ప్రజాస్వామ్యం' ఎలా అమలు చేయబడిందో మనదేశ ప్రజలకు కూడా బాగానే తెలుసు.

ఈరోజు సైతం సంఘ్‌పరివార్ దేశంలోని వివిధ ప్రాంతాల్లోని మైనారిటీలపై దాడులు చేస్తూనే ఏ శిక్షలూ లేకుండా తప్పించుకుంటోంది. దీన్ని ఎదుర్కొనేందుకు ఈ ఘనత వహించిన ప్రజాస్వామిక సంస్థలన్నీ నిర్వహించిన పాత్ర ఏది మరి? రాష్ట్రాల్లోనూ, కేంద్రంలోనూ అధికారం చేజిక్కించుకున్నాక బి.జె.పి. తన ప్రత్యర్థులపై ప్రత్యక్ష దాడులకు పాల్పడుతోంది. అందుచేత రాష్ట్రాల్లో, కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో వున్నది అనే దానితో నిమిత్తం లేకుండానే విప్లవకర, ప్రజాతంత్ర, జాతుల ఉద్యమాలను అణచివేయటంలో అన్ని పార్టీలూ, సరిసమాన పాత్ర వహిస్తున్నాయి. వెనుకబడిన కులాలను, మైనారిటీలను, మహిళలను కూడా అవి ఒకే విధంగా అణచివేస్తున్నాయి.

నిషేధమన్నది ప్రభుత్వ యంత్రాంగానికి మరిన్ని అధికారాల నిస్తుందని కొందరు వాదించవచ్చు. అయితే ఇలా వాదించే మిత్రులు పాలకవర్గాల నిజ స్వభావాన్ని, రాజ్యం పాత్రని అర్థం చేసుకోలేకున్నారు. రాజ్యం పాత్ర గురించి భ్రమలు పెంచుకున్నవారు మానవ చరిత్రను పైపైన తడిమిచూసినా సరే వారి భ్రమలన్నీ పటాపంచలు కాక మానవు.

సామ్రాజ్యవాదుల పెంపుడుకుక్క అయిన చంద్రబాబు, నిషేధాన్ని మరింత ముందుకు తీసుకుపోవటానికిగాను ఢిల్లీలో ముఖ్యమంత్రుల సమావేశంలో తన ఇంటెలిజెన్స్ యంత్రాంగం కొన్ని నిజాలను గుర్తించిందని, వాటి ప్రకారం పీపుల్స్‌వార్ పార్టీ అంతర్జాతీయంగా పెరూ, ఫిలిప్పైన్స్, బెల్జియం, నార్వే, జర్మనీ, టర్కీ, నేపాల్, బంగ్లాదేశ్ వగైరా దేశాల్లోని రాడికల్ పార్టీలు కొన్నింటితో సంబంధాలు కొనసాగిస్తోందని చెప్పాడు. ఇక దేశీయంగా అది జాతుల ఉద్యమాలతో సంబంధాలు సాగిస్తోందని కూడా ఇతగాడు ప్రకటించాడు. కొన్ని పత్రికలైతే ''ముఖ్యమంత్రుల సమావేశంలో చంద్రబాబు ఈ బాంబు పేల్చాడంటూ'' రాశాయి.

ఆహా! ఢిల్లీలో సమావేశమైన ఈ బందిపోట్లు ఎవరిని మూర్ఖుల్ని చేస్తున్నట్లో? భారతదేశంలో పీపుల్స్‌వార్ సాధించిన విజయాలు ప్రపంచ విప్లవోద్యమ క్యాంపు మొత్తానికీ తెలుసు. పీపుల్స్‌వార్ పార్టీ మరియు పైన పేర్కొన్న దేశాల్లోని కమ్యూనిస్ట్ పార్టీలు దేశంలోనూ, విదేశాల్లోనూ అనేక కార్యక్రమాల్లో సంయుక్తంగా పాల్గొన్నాయి. ఇది బహిరంగంగా ప్రకటించిన విషయమే. దీంట్లో దాచుకోవలసిందీ ఏదీ లేదు. సాధ్యమైన ప్రతిచోటా వివిధ దేశాల్లోని కార్మికవర్గ పోరాటాలలో పాల్గొని సహాయపడటం ప్రపంచ కార్మిక వర్గపు విధి. చంద్రబాబూ...నీ 'లాప్‌టాప్' కంప్యూటర్‌ని తెరిచి ఇంటర్‌నెట్‌లో ప్రపంచంలోని విప్లవోద్యమాలకు సంబంధించిన 'వెబ్ పేజీ'లలోకి పోయి పరిశీలించినట్లయితే ప్రపంచవ్యాప్తంగా కార్మికవర్గ ఐక్యత ఎలా ముందుకు పోతోందో నీకు బాగానే అర్థమవుతుంది. ఈ శతాబ్దం అంతర్జాతీయ కార్మికవర్గపు విజయాలు మరెన్నింటికో సాక్షీభూతమై నిలుస్తుంది.

### 3. విప్లవకారులకు వ్యతిరేకంగా 'దీర్ఘకాలిక దృక్పథమే' ప్రభుత్వ ప్రధాన వైఖరి

1960ల చివర్లో '70ల మొదట్లో పశ్చిమ బెంగాల్‌లో సిద్ధార్థ శంకర్ రే విప్లవోద్యమాన్ని అణచివేసిన రీతిలో తాను పోవడం లేదని అద్వానీ కొంతమంది విలేకరులతో చెప్పాడు. ఇది అద్వానీ ప్రజాస్వామిక స్వభావాన్ని తెలియజేస్తుందా? ఏ మాత్రం కాదు. ప్రస్తుత విప్లవోద్యమాన్ని అణచివేయటమనేది 1970లలో జరిగినంత సులభం కాదని అద్వానీకి బాగానే తెలుసు. ఆ రోజులలో పార్టీ అతివాద దుస్సాహసిక తప్పులకు పాల్పడినందువల్ల అది రెండు మూడేళ్ళ వ్యవధిలోనే అణచివేయబడింది. అయితే పోరాటంలోని ఈ వెనుకంజ నుండి పార్టీ గుణపాఠాలు నేర్చుకుంది. అందుకే అప్పట్లో సిద్ధార్థ శంకర్ రే, జలగం వెంగళరావు తదితరులు మరియు కేంద్ర ప్రభుత్వం దేన్నయితే సాధించగలిగిందో, దాన్ని అంటే పార్టీ నిర్మూలనను గత రెండు దశాబ్దాలుగా పాలకవర్గాలన్నీ కలిసి కూడా సాధించలేక పోయాయి. ఎందుకంటే ప్రస్తుతం సాగుతున్న పోరాటంలో ప్రజలు దృఢంగా పార్టీ వెన్నంటి నిలిచారు. పార్టీ కూడా తన అతివాద, మితవాద పెడధోరణుల నుండి బయటపడింది.

అయితే, గత 30 సం॥లుగా పాలకవర్గాలు సైతం కొన్ని గుణపాఠాలు తీసుకున్నాయి. వాళ్ళు నేర్చుకున్న ముఖ్యమైన గుణపాఠమేమిటంటే భారత విప్లవోద్యమానికి వ్యతిరేకంగా దీర్ఘకాలిక వ్యూహాన్ని అవలంభించాలన్నదే. అందుకే రాష్ట్రాల్లోని, కేంద్రంలోని పాలకవర్గాలు దృఢంగా ఈ వ్యూహాన్ని చేపడుతున్నాయి. ఈ పార్టీలు పరస్పరం విమర్శించుకుంటున్నప్పటికీ, పీపుల్స్‌వార్‌పట్ల ఒక స్థిరమైన విధానం చేపట్టలేదంటూ గత ప్రభుత్వాలను నిందిస్తున్నా-ఇది కేవలం నటన మాత్రమే. ఎందుకంటే పార్టీపట్ల పాలకవర్గాల విధానాలు దృఢంగానే వుంటూ వస్తున్నాయి. కాబట్టి ఏ.పి., యన్.టి., డి.కె., బీహార్ వంటి పోరాటం వున్నతదశకు చేరుకున్న ప్రాంతాలలోనే కాక, విప్లవోద్యమం ఇప్పటికీ సన్నాహక లేక పిండరూపంలోనే వున్న ప్రాంతాలలో కూడా శత్రువు ఉద్యమాన్ని ఎలా ఎదుర్కోవాలన్న విషయాన్ని వ్యూహాత్మకంగానే అర్థం చేసుకుంటూ వస్తున్నాడు. దీంతోపాటు ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలలోని నడుస్తున్న ప్రపంచ ప్రజానీకపు పోరాటాల ధోరణులను నిరంతరంగా అంచనావేస్తూ ఆయా ప్రభుత్వాలకు సూచనలు పంపుతున్న సామ్రాజ్యవాదుల సూచనను సైతం దేశ పాలకవర్గాలు సకాలంలో అందుకుంటున్నాయి.

అందుచేత, విప్లవకారులు తెల్ల భీభత్సం నడుమనే వుద్యమాన్ని పురోగమింపజేసేందుకు ప్రజలను, పార్టీని సంసిద్ధపర్చాలి. ఈరోజుల్లో పాలకవర్గాలు సంఘటితరూపంలోని నిరసనలను ఏ రూపంలోనూ అనుమతించడం లేదు. సంఘటిత రూపంలోని నిరసన ప్రదర్శనలకు ఏ సాయుధ విప్లవ కార్యక్రమం కూడా లేనప్పటికీ నిర్బంధాన్ని ఎదుర్కోక తప్పదు. అందుచేత నిర్దిష్ట పరిస్థితులకు అనుగుణంగా నిత్యనూతన ఎత్తుగడలను అవలంభించడం విప్లవకారుల కర్తవ్యంగా వుంటోంది.

### విప్లవకారులకు, ప్రజాస్వామ్యవాదులకు పీపుల్స్‌వార్ పిలుపు

ఏ పార్టీ అధికారంలో వున్నదనే దాంతో నిమిత్తం లేకుండానే

భారత ప్రభుత్వం మనదేశాన్ని బహుళజాతి సంస్థలకు, ప్రపంచబ్యాంకు వగైరాలకు అమ్మి పారేస్తోంది. ప్రభుత్వరంగ సంస్థలన్నింటినీ భారత బడా బూర్జువాలకు, టి.ఎన్.సి.లకు అమ్మేస్తున్నారు. ప్రపంచబ్యాంకు, ఐ.యం.యఫ్.ల ఆదేశాలతో ముఖ్యమైన సబ్సిడీలన్నింటిపైనా కోత విధిస్తున్నారు. అమ్మివేయదగిన ప్రతిదాన్నీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమ్మకానికి పెడుతున్నాయి. అందుకనే దేశ సంపదలను అత్యంత స్వల్ప ధరలకే సామ్రాజ్యవాదులకు అమ్మేస్తున్న పాలకవర్గాల విధానాలకు వ్యతిరేకంగా పోరాడటానికి, దేశభక్తిని ప్రదర్శించటానికి ప్రజలకు, ప్రజాస్వామిక వాదులందరికీ ఇదే అనువైన సమయం. పాలకవర్గ విద్రోహులు తమ్ముతాము దేశభక్తులుగా ప్రదర్శించుకుంటున్నారు కాబట్టే వీరి విధానాలను ప్రతిఘటించడానికి, సాధ్యమైన మేరకు ప్రతిఘటనా పోరాటాలను నిర్మించేందుకు ప్రజలు, ప్రజాస్వామికవాదులు, కదిలి రావలసిన తక్షణ అవసరముంది.

ఈ పరిస్థితుల్లో, శత్రువును ప్రతిఘటించడానికి ఐక్యమవటం మావోయిస్టు శక్తులందరి విధి. ఇటీవలే ఎం.సి.సి. కరపత్రాల ద్వారా, పీపుల్స్‌వార్‌పై భౌతికదాడులను ఆపుకుంటున్నట్లుగా ప్రకటించింది. దీనికి బదులుగా పీ.వా. కూడా యం.సి.సి.పై తన ప్రతిఘటనా దాడులను తక్షణం ఆపుకుంటున్నట్లుగా ప్రకటించింది. ఈ సానుకూల వాతావరణంలో ఈ రెండు పార్టీలూ శత్రువుకు వ్యతిరేకంగా పోరాడటానికి ఐక్యంగా ముందుకు రావలసిన అవసరం వుంది. ఈ రెండు పార్టీలు తమ ఆచరణలో ఏ పెడధోరణులున్నా వాటిని గుర్తించి దిద్దుబాటు కేంపెయిన్లను చేపట్టాలి. ఆ తర్వాత రెండు పార్టీలూ ఉమ్మడిగా ప్రజా ఉద్యమాన్ని నిర్మించాలి. శత్రువుకు ఇదే ఒక మంచి గుణపాఠాన్ని నేర్పించగలదు. ఈలోగా శత్రుదాడిని చవిచూస్తున్న పార్టీలు తమ సొంత శక్తి మీదే ఆధారపడి విశాల ప్రజానీకాన్ని శత్రువుతో పోరాడేందుకు కూడగట్టాల్సి వుంది. పోరాటం ముందడుగేస్తున్న క్రమంలో సమస్యలు సామరస్యంగా పరిష్కారమయ్యేలా చూడాలి.

ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఇతర ఎం-ఎల్ గ్రూపులపై కూడా దాడి చేస్తోంది. ఈ ఎం-ఎల్ గ్రూపులు పార్లమెంటరీ పంథాని బోధిస్తున్నప్పటికీ ఏదో ఒక మేరకు నిర్బంధాన్ని చవిచూస్తున్నాయి. ఈ గ్రూపులు తమ పంథాని సమీక్షించుకుని, భారత విప్లవోద్యమ గుణపాఠాల నుండి నేర్చుకుని తమ పెడధోరణుల నుండి బయట పడేందుకు ఇదే తగిన సమయం. గత మూడు దశాబ్దాల భారత విప్లవోద్యమ అనుభవం పార్లమెంటరీ పంథాని వదిలిపెట్టి మితవాద అవకాశవాదంతో పోరాడాల్సిన అవసరాన్ని, పోరాటాలను గెరిల్లా జోన్లకు, గెరిల్లా స్థావరాలకు, స్థావర ప్రాంతాలకు పురోగమింపజేయడానికిగాను సాయుధ నిర్మాణాలను ప్రధాన రూపంగా ఎంచుకోవడం ద్వారా సాయుధ ప్రతిఘటనను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని సూచిస్తూ వచ్చింది. ఇందుకుగాను బలమైన ప్రజా గెరిల్లా బలగాలను (పి.జి.యఫ్.); తన రాజకీయ పంథా, ఆచరణల ద్వారా ప్రజా రాసులకు నమ్మకం కల్గించే దృఢమైన రహస్య పార్టీని నిర్మించటం ప్రస్తుతం ఆవశ్యకమైనది.

సానుకూల విమర్శ అనేది దిద్దుబాటుకు తోడ్పడుతుందని, లేక శత్రువుతో సాహసోపేతంగా, ఐక్యంగా పోరాడేందుకు, ప్రభుత్వ ఎదురుదాడిని ఓడించేందుకు కనీసం ఒక దృక్పథాన్నయినా అది పెంపొందిస్తుందని మనం ఆశిద్దాం.

బి.జె.పి. ఫాసిస్ట్ శక్తుల ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం విప్లవకారులకు వ్యతిరేకంగా మొదలెట్టిన ఈ మొట్టమొదటి ఎదురుదాడిని ఓడించేందుకు ప్రజానీకం చేపట్టబోయే తీవ్ర ప్రతిఘటనకు సంబంధించిన మరిన్ని వార్తలు సమీప కాలంలోనే వస్తాయని మనం ఆశించగలం. ఇప్పటికే ఏ.పి., యన్.టి., డి.కె.ల ప్రజానీకానికి ఆయా రాష్ట్ర ప్రభుత్వాల ఒకటవ, రెండవ అప్రకటిత యుద్ధాన్ని ఓడించిన అనుభవాలున్నాయి. అట్లే రాష్ట్రాలు, ఇప్పుడు కొత్తగా కేంద్ర ప్రభుత్వం మొదలెట్టిన మూడవ ఎదురుదాడిని ఓడించేందుకుగాను ప్రజలు మొక్కవోని రీతిలో పోరాడతారు కూడా. చరిత్ర నిర్మాతలైన ప్రజలు మహత్తర విజయాలను సాధిస్తారని ఆశిద్దాం. ❑

(వాజ్‌పేయి అమెరికా పర్యటన: 33 వ పేజీ తరువాయి.....)

ఇళ్ళులేని వారికి ఒక్క అంగుళం భూమిని సైతం ఇవ్వని ఈ చీడపురుగు కోట్లాది రూ॥ల విలువైన భూమిని ఒక విదేశీయుడికి అప్పనంగా కట్టబెట్టటానికి సమ్మతించాడు. ఆ విదేశీయుడు ప్రపంచంలోకెల్లా సంపన్నుడు, చెల్లించడానికి అపార సంపదలున్నవాడే. ఇక భారతీయ పారిశ్రామికాధిపతులు, సి.ఇ.ఒ.లు కూడా ఈ కోవలోకే వస్తారు. వీళ్ళు సైతం కాసిని రొట్టెముక్కల కోసం, భారతీయ హైటెక్ లేబర్ కాంటాక్టుల కోసం అడుక్కుతింటున్నారు.

### బిగుసుకుంటున్న నయావలసవాద పట్టు

కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఏ పార్టీ అధికారంలో వుంది అన్నది అప్రస్తుతం. ఈ పార్టీలన్నింటికీ విదేశీ పెట్టుబడికి దాస్యం చేయటమనే ఏకైక విధానమే వుంది. ఏమంటే బిజెపి నాయకత్వం వహిస్తోందంతే. వీరి మధ్య పోరాటాలన్నీ కుర్చీలు, మైకులు విరిచేయడానికి, సామ్రాజ్యవాదుల బల్లమీది రొట్టెముక్కల కోసం తప్ప మరేం కాదు. ప్రస్తుతానికయితే భారత పాలకవర్గాలు తమ ప్రయోజనాలను తమలోని అత్యంత శక్తిమంతులతో ముడిపెట్టుకోవడానికి కృత నిశ్చయులై వున్నట్లు కన్పడుతోంది. బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వపు గత రెండేళ్ళ కాలంలో మన దేశం అమెరికాతో వందలాది రంగాల్లో, స్థాయిల్లో అసంఖ్యాకమైన ఒప్పందాలు, సంబంధాలతో బలంగా పెనవేసుకు పోయింది. మన రాజకీయ నాయకులు ఏ మేరకు అమ్ముడు పోయారనేందుకు వాజ్‌పేయి ఇటీవలి అమెరికా యాత్ర, అతగాడి అవధులు మీరిన బానిసత్వం ఒక్కగానొక్క ఉదా॥ కాగా, గేట్స్ ముందు ముఖ్యమంత్రులు బారులు తీరటమన్నది రెండో ఉదాహరణ. అయితే కొద్దిమంది దళారులు విదేశీ బడితొత్తులుగా పనిచేస్తూ మనదేశాన్ని నిర్భయంగా, నిర్భీతిగా అమ్మివేయడాన్ని భారత ప్రజలు ఎంతో కాలం చూస్తూ వుండిపోరు. ❑

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటిస్తున్న నూతన వ్యవసాయ విధానం అమలుకు భూమిక సిద్ధంచేయటంలో భాగమే నేడు రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సంక్షోభం!

# ఆత్మహత్యలు కాదు పరిష్కారం! ఆయుధాలు చేపట్టడమే మార్గం!!

గతంలో ఎప్పుడూ లేనటువంటి సంక్షోభం ఇవాళ రాష్ట్ర వ్యవసాయ రంగంలో ఏర్పడింది. ఇప్పటిదాకా వాణిజ్య పంటలకే ధరల సమస్య, మార్కెట్ సమస్య అని భావిస్తున్న వాళ్ళకి బియ్యం, ధాన్యానికి కూడా మార్కెట్ లేకపోవడం, ధరలు లేకపోవడం దిగ్భ్రమకు గురిచేస్తోంది. వాణిజ్య పంటలను కనీస మద్దతు ధరకు అమ్ముకోవటం సమస్యకాగా, ఇప్పుడు ధాన్యం కూడా ఆ జాబితాలో వచ్చి పడింది. గత సం॥రం బియ్యం నిల్వలే మిల్లర్ల వద్ద ఇంకా 25 లక్షల టన్నుల వరకూ మూలుగుతున్నాయి. దాంతో, ధాన్యం అమ్ముకోవటం రైతులకు సమస్యగా మారింది. గత ఏడాది నవంబర్‌లో 1001, 1010, స్వర్ణ లాంటి రకాల ఖరీఫ్ ధాన్యాన్ని 75 కిలోల బస్తాను 425 రూ॥లకు కొనుగోలు చేయగా, ఈ ఏడాది 360 రూ॥లకు కూడా కొనటం లేదు. పి.యల్ 1100, సోనా మసూరి లాంటి రకాలకు కూడా ధర బాగా పడిపోయింది. '99 నవంబర్‌లో పాత ధాన్యం 75 కేజీలు 750 రూ॥ల ధర పలకగా, ప్రస్తుతం 500 రూ॥లకు కూడా కొనేవాళ్ళు లేరు. ఈ ఖరీఫ్ సీజన్ (జూలై- డిసెంబర్) నూర్పిళ్ళు పూర్తయితే మరో 82 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుంది. రబీలో మరో 40 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుంది. వున్న ధాన్యం, బియ్యానికే మార్కెట్ లేకపోతే, ఆ వచ్చే ధాన్యంకు మార్కెట్ ఏమిటని రైతాంగానికి అగమ్య గోచరంగా వుంది. ఇక మిగిలిన పంటల పరిస్థితి, రైతాంగ పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు.



రాష్ట్రంలో ఈ సం॥రం 4.07 లక్షల హెక్టార్లలో మొక్కజొన్న వేశారు. వాతావరణం అనుకూలంగా వుండటంతో, పంట దిగుబడి 13 లక్షల టన్నులు వచ్చింది. గత ఏడాది క్వింటాలుకు 700 రూ॥ పలికిన ధర ఈ ఏడాది సగానికి పైన పడిపోయింది. కేంద్రం ప్రకటించిన మద్దతు ధర 445 రూ॥లు కాగా, ఈ సం॥రం ధర 300కి మించడం లేదు. ఆ ధరకీ కొనేవాళ్ళు కరువయ్యారు. ఈ సంవత్సరం ప్రత్తి వేయని రైతులు చాలామంది ఆముదాలు వేశారు. రాష్ట్రంలో ఆముదం సాధారణ సాగు విస్తీర్ణం 2.2 లక్షల హెక్టార్లు కాగా, ఈ ఏడాది 3.60 లక్షల హెక్టార్లలో వేశారు. సుమారు 2.52 లక్షల టన్నుల పంట రావచ్చని అంచనా. గత సం॥రం 1500 రూ॥ల నుండి 2 వేల వరకూ అమ్మిన ఆముదం గింజల ధర ఇప్పుడు 800 రూ॥కి మించి లేదు.

సాధారణంగా మిరపకాయ కొరికిన వాళ్ళకు ఘాటుకి కళ్ళనీళ్ళు తిరుగుతాయి. కానీ పండించిన 'నేరానికి' ఇపుడు రైతుకి కళ్ళనీళ్ళు తిరుగుతున్నాయి. గత సం॥రం పంట సుమారుగా 20 లక్షల క్వింటాళ్ళు శీతల గిడ్డంగు (కోల్డ్‌స్టోరేజి)ల్లో వుంది. ఎర్రటి ఎండుమిర్చి కనీస ధర క్వింటాల్‌కు 1630 రూ॥ల నుండి 1020 రూ॥లకి, గరిష్ట ధర 4210 నుండి 3700 రూ॥లకు పడిపోయింది. తెల్లమిర్చి కనీస ధర 480 నుండి 270 రూ॥లకి, గరిష్ట ధర 2190 నుండి 1570 రూ॥లకి పడిపోయింది. పాత పంట పరిస్థితే ఇలాగుంటే, సాగుచేసిన 1.25 లక్షల హెక్టార్లలో 2.45 లక్షల టన్నుల మిర్చి దిగుబడి కానుంది. ఆ పంట చేతికొస్తే, ధర ఇంకెంత పడిపోతుందో ఊహించాల్సిందే!

కందుల పరిస్థితీ అంతే! కొత్త పంట మార్కెట్‌కి రావడానికి ఇంకా 2 నెలలు వ్యవధి వుండగానే, పాత సరుకు క్వింటాలుకు 2300 నుండి 1100 రూ॥లకి పడిపోయింది. ఈ సం॥రం పంట విస్తీర్ణం కొంత పెరిగింది కూడా. సుమారు 2 లక్షల టన్నుల దిగుబడి రావచ్చని అంచనా. గోగు పంట వేసిన రైతులు, పంటకు తెగుళ్ళు సోకటం వలన అది పొయ్యిలోకి కట్టెపుల్లలుగా తప్ప ఎందుకూ పనికిరాకుండా పోయిందని గగ్గోలెత్తుతున్నారు. '96లో వచ్చిన తుఫాన్ దెబ్బనుండి ఈఏడే తేరుకుని, కాపుకొచ్చిన కొబ్బరికి ఎర్రనల్లి సోకి ఆ పంట దెబ్బతింది. దానికితోడు నిరుడు క్వింటాల్ ధర 4200 రూ॥లు వుంటే, ఇప్పుడు 2100 రూ॥లకి పడిపోయింది.

పామాయిల్ రైతుల పరిస్థితి అయితే ఇవాళ, రేపు అన్నట్లుగా వుంది. ప్రభుత్వమే ప్రోత్సహించి మెట్ట ప్రాంత రైతులచేత పామాయిల్ తోటలు వేయించింది. ఇవాళ విదేశాల నుండి ఇబ్బడిముబ్బడిగా దిగుమతి చేసుకుంటున్న పామాయిల్ వలన, ఇక్కడ రైతులు పండిస్తున్న పంటకు రేటు పడిపోవటమేకాక, కొనేవాళ్ళు కూడా లేకుండా పోయారు. 'మార్కెట్ ఇంటర్‌వెన్షన్' పథకం కింద కేంద్ర ప్రభుత్వం సబ్సిడీపై కొనుగోలు చేయటం వలన ప్రస్తుతం పామాయిల్ రైతులు కనీస ధరకి అమ్ముకుంటున్నారు. ఆ పథకం గడువు దగ్గర పడింది. దాన్ని కేంద్ర ప్రభుత్వం పొడిగించకపోతే, చెట్లు నరకటం మినహా రైతులకు మరోదారి లేదు. చింతపండు పరిస్థితీ దారుణంగానే వుంది. నిరుటి సరుకే గోడౌన్లలో మూలుగుతోంది. ఈ సం॥రం పండిన పంటను కొనేవాళ్ళే కన్పడటం లేదు. పసుపు, నువ్వుల పరిస్థితీ దయనీయంగానే వుంది. ఇక పొగాకు

పంటకు, ఈ ఏడాది ఏకంగా రాష్ట్ర ప్రభుత్వం 'క్రాప్‌హాలిడే' (రైతులు ఆ పంట వెయ్యకుండా వుండటం) ప్రకటించేసింది. ఇదిలా వుంటే ప్రకాశం, గుంటూరులలో పెద్ద ఎత్తున జరిగిన ప్రత్తిరైతుల ఆత్మహత్యల తర్వాత, '98లో తిరిగి వరంగల్ జిల్లాతో మొదలై, 300కి పైగా జరిగిన ప్రత్తిరైతుల ఆత్మహత్యలు నేటికీ కొనసాగుతున్నాయి. అప్పులిచ్చేవాళ్ళు లేక, కనీస పెట్టుబడి లేక ఈ సం॥రం 2 లక్షల హెక్టార్లలో ప్రత్తిసాగు జరగలేదు. వేసిన ప్రత్తిరైతులు కూడా, పెట్టుబడుల కొరత, నకిలీ విత్తనాలు, నాణ్యత లేని విత్తనాలు; నాణ్యత లేని ఎరువులు, పురుగుమందులు, ఇంకో ప్రక్క వర్షాభావ పరిస్థితి, దానికితోడు చీడపీడల బెడదతో దిక్కుతోచని స్థితిలో వున్నారు. ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో నకిలీ విత్తనాలు మొదట్లోనే దెబ్బతీశాయి.

శెనగపచ్చ పురుగు అన్ని జిల్లాల్లోని పంటను దెబ్బతీసింది. అక్టోబర్‌లో వర్షాభావం మరింత దెబ్బతీసింది. ఎకరానికి 8వేల వరకూ పెట్టుబడి పెట్టిన రైతులు ఎకరానికి 5 క్వింటాళ్ళు దిగుబడి వస్తే, కనీసం పెట్టుబడి అయినా వస్తుందనే ఆశతో వున్నారు. వరంగల్, నల్గొండ, మెదక్‌లలో ప్రత్తి ఏరిన రైతులు మొదటిసారి ఏరడంలో 2 క్వింటాళ్ళు వచ్చిందని, ఇక వచ్చేది కన్పించటం లేదని వాపోతున్నారు. గుంటూరు, ప్రకాశం, కృష్ణా జిల్లాల రైతుల పరిస్థితీ ఇంతకు మించి భిన్నంగా లేదు. పండిన పంటకు కనీస పెట్టుబడి కూడా రాదనే దిగులుతోనే వున్నారు. ఇపుడు వేరుశెనగ రైతులు కూడా ఆ బాటే పట్టారు. వేరుశెనగ హెక్టార్‌కు 8, 9 వేల రూ॥లు ఖర్చయితే, సగటున 5½ క్వింటాలు మాత్రమే దిగుబడి వస్తుంది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర 1200 రూ॥లు కాగా, ప్రస్తుతం మార్కెట్ ధర 700 నుండి 1000 రూ॥ల లోపే వుంది. ఇక ఖరీఫ్ దిగుబడి వస్తే ఇంకెంత తగ్గుతుందో?

ఇలా, ఇవాళ ఈ పంటా, ఆ పంటా అని కాకుండా అందరు రైతులు అష్టకష్టాలుపడి తాము పండించిన పంటలకు కనీస ధరకు కూడా అమ్ముకోలేని పరిస్థితిలో పడి, 'వ్యవసాయం ఇక మన వల్లకాదు' అని భయపడిపోయే స్థితిలోకి వస్తున్నారు.

### డంకెల్ డ్రాఫ్టు - డబ్ల్యు.టి.ఒ. సర్దుబాట్లు, ప్రపంచబ్యాంకు సంస్కరణల వెరసి ఈ సంక్షోభం!

రాష్ట్రంలో నెలకొన్న ఈ సంక్షోభానికి రాష్ట్ర ప్రభుత్వం కొన్ని కారణాలు చెప్తున్నది. రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వలన రాష్ట్రంలో పంటల దిగుబడి అధికంగా వచ్చిందని, అందువలన అధిక ఉత్పత్తి వలన ఈ సంక్షోభం వచ్చిందన్నది ఒక కారణం. అలాగే, కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తులకు దిగుమతి సుంకాలు తగ్గించిందని, దానివలన విదేశాల నుండి వ్యవసాయ ఉత్పత్తులు చౌకగా దిగుమతి అవుతున్నాయని, వంటనూనెలతో పాటు బియ్యం కూడా అలా దిగుమతి కావటం వలనే మన ఉత్పత్తులకు మార్కెట్ లేకపోవటం, ధర తగ్గటం జరిగిందని చెప్తున్నారు. ఇంకా, మన రైతులు వ్యవసాయానికి పెట్టుబడులు ఎక్కువ పెడ్తున్నారని, కానీ దిగుబడి తక్కువ వుంటుందని కారణాలు చెప్తున్నారు.

దీనికి పరిష్కారంగా, మన రైతులు చౌకగా, నాణ్యతగా ఉత్పత్తులు తయారు చేస్తే, మన వ్యవసాయ ఉత్పత్తులు ఎగుమతి అవుతాయని, రైతులకు గిట్టుబాటు అవుతుందని శెలవిస్తున్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వాన్ని దిగుమతి సుంకాలను పెంచాల్సిందిగా కోరుతున్నామని, దానివలన దిగుమతులు తగ్గి, మన ఉత్పత్తులకు మార్కెట్ వుంటుందని చెప్తున్నారు.

ఇక, ఈ వ్యవసాయ సంక్షోభం రాష్ట్ర రైతాంగాన్ని అతలాకుతలం చేస్తుండటంతో తన ప్రతి వైఫల్యానికీ ప్రతిగా ఒక కొత్త పథకం 'సృష్టించి' మలాము వేసి, మభ్యపుచ్చటంలో ఆరితేరుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు 5 సం॥ల పంటల ప్రణాళిక సిద్ధం చేయమంటూ అధికారులకు హుకుం జారీచేశాడు.

అలా అసలు ఇవాళ రైతాంగం ఎదుర్కొంటున్న సంక్షోభానికి నేరం తనమీద ఏమీ లేదన్నట్లుగా, అధిక పెట్టుబడులు, అధిక ఉత్పత్తులు, కేంద్రం దిగుమతుల మీద నెట్టేసి తప్పుకోజూస్తున్నాడు.

### రైతాంగానికి మేలు చేసే విధానం వొక్కటైనా వున్నదా?

ఇవాళ రాష్ట్రంలో రైతాంగం పండించిన పంటలు ఎందుకయ్యా అమ్ముడు పోవటం లేదు అంటే, 'మేము చేసిన అభివృద్ధి పనుల వలన అధిక ఉత్పత్తి వచ్చింది. ప్రతిపక్షాలు మమ్మల్ని అదే పనిగా విమర్శిస్తున్నాయి కదా, దీనికేమంటారు?' అని రాష్ట్ర ప్రభుత్వం అధినేత, వారి 'తానతందాన' అనుచరులు (మంత్రులు) గడుసుగా సమాధానం చెప్తున్నారు. చంద్రబాబు ఎంతటి అబద్ధాలను అయినా ఎంత అవలీలగా ఆడగలడో దీన్నిబట్టి చూడవచ్చు. అడుగడుగునా, రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ, అవే అభివృద్ధి పనులని నమ్మమంటున్నాడు.

'96లో నీటి తీరువా, విద్యుత్ రేట్లు పెంచాడు. అన్యాయం అన్నందుకు కాల్దారిలో ముగ్గురు రైతులను పొట్టన బెట్టుకున్నాడు. చంద్రబాబు వత్తాసుతో '99 చివర్లో అధికారంలోకి వచ్చిన కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వం వచ్చీరాగానే డీజిల్ ధరలు పెంచింది. ఎరువుల సబ్సిడీలు తగ్గించింది, ఎరువుల ధరలు పెంచింది. అది ఇలా వుంటే, ఈయేడు ఉత్పత్తులు పెరగటానికి చంద్రబాబు చేసిన సహాయం ఏమిటి? రైతులు వ్యవసాయం చేయటానికి అవసరమైన పంటలకు పెట్టుబడి, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, నీరు, విద్యుత్, మార్కెట్ సౌకర్యం మొదలైన మౌలిక వసతులు కల్పించటంలో కనీసం బాధ్యత పడలేదు.

నిరుడు 688 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించినా, అందించిన సహాయం నామమాత్రమే. మొత్తం రాష్ట్ర రైతాంగానికి అందిన నష్టపరిహారం 100 కోట్లు మాత్రమే. ఇక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్భాటంగా ప్రకటించిన పంటల రీషెడ్యూల్ విధానం కూడా అమలు కాలేదు. పాత అప్పులను వాయిదా (రీషెడ్యూల్) వేసి, కొత్త అప్పులు ఇవ్వాల్సిన బ్యాంక్‌లు, కొన్నిచోట్ల హెడ్డాఫీసు నుండి అనుమతి రాలేదనే పేరుతో ఆ పని చేయలేదు. కొత్త రుణాలు బ్యాంకులు ఎక్కడన్నా ఇచ్చినా, అవి ఎక్కువ శాతం 'పేపర్‌కు' మాత్రమే పరిమితం. రైతుల చేతికి వచ్చిందేమీ లేదు. పాత అప్పు కింద జమా చేసుకుని, కొత్త రుణం ఇచ్చినట్లుగా రాసుకున్నారు (బుక్ అడ్జస్ట్‌మెంట్). వ్యవసాయ పెట్టుబడుల కొరకు, అనివార్యంగా ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల మీద మరింతగా ఆధారపడే పరిస్థితి కల్పించారు.

కరువు ప్రాంత రైతాంగానిదే కాదు, మొత్తం రాష్ట్ర రైతాంగానికి అదే పరిస్థితి.

రాష్ట్ర రైతాంగానికి వ్యవసాయ పెట్టుబడులకు కావలసిన రుణ సౌకర్యాన్ని కనీసం సగం కూడా కల్పించటం లేదు. రాష్ట్రంలో ఖరీఫ్‌లో సాగు విస్తీర్ణం 80 లక్షల హెక్టార్లు. దీంట్లో వరి 27, వేరుశెనగ 19, ప్రత్తి 10 లక్షల హెక్టార్లలో వేశారు. మిగిలిన దాంట్లో ఇతర పంటలు వేశారు. పై మూడు పంటలకే ఖరీఫ్‌లో ఎంత లేదన్నా 8వేల కోట్ల పెట్టుబడులు అవసరమవుతాయి. మొత్తం ఖరీఫ పంటల సాగుకి 14వేల కోట్లు అవసరం. రైతాంగం విషయానికొస్తే, రాష్ట్రంలో చిన్న రైతులే ఎక్కువ. వీళ్ళకి 10వేల కోట్ల పెట్టుబడి అవసరం. మొత్తం సహకార వ్యవస్థలో కోటీ ముప్పై ఎనిమిది లక్షల మంది సభ్యులు వుంటే, అందులో 38 లక్షల మందికి మాత్రమే రుణాలు అందుతున్నాయి. సహజంగా ఇందులో ఎక్కువ భాగం పెత్తందార్లకు, భూస్వాములకు, ఎగువ మధ్య తరగతులకే ఎక్కువ లభిస్తున్నాయి.

దేశంలో జాతీయ స్థూల ఉత్పత్తిలో 20 శాతం కంటే తక్కువ భాగస్వామ్యమున్న పరిశ్రమల రంగానికి బ్యాంకులు 32 శాతం రుణసౌకర్యం కల్పిస్తున్నాయి. అదే సమయంలో జాతీయ స్థూల ఉత్పత్తిలో 30 శాతం ఆదాయాన్నిస్తున్న వ్యవసాయ రంగానికి కేవలం 13 శాతం ఇస్తున్నాయి. వాస్తవానికి ప్రభుత్వరంగ బ్యాంకులు తమ మొత్తం రుణాల్లో 18శాతం రైతాంగానికి రుణాలివ్వాల్సి వున్నా, వాళ్ళు 12, 13 శాతం కంటే ఇవ్వటం లేదు. అది కూడా, తమవద్ద డిపాజిట్లు, ఇతర ఖాతాలు వున్నవారికే రుణాలను ఇవ్వటానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాయిగానీ, మామూలు రైతులకు పంట రుణాలు ఇవ్వటానికి సతాయిస్తున్నాయి. పంట రుణాల విస్తృతి కూడా తక్కువగా వుంది. ప్రత్తిసాగుకు ఎకరానికి 8 వేలు దాకా ఖర్చవుతుండగా, ప్రభుత్వ సంస్థలు అందులో సగం కూడా ఇవ్వటం లేదు. వాణిజ్య బ్యాంకులు నిర్దేశించిన మేరకైనా రుణాలు ఇచ్చేటట్లు చేయటంలో రాష్ట్ర ప్రభుత్వం కనీస శ్రద్ధ పెట్టడం లేదు. వ్యవసాయ రుణాలు ఇచ్చేదే తక్కువైతే, ఇపుడు ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ, కోల్డ్‌స్టోరేజీల నిర్మాణం, తదితర వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను కూడా ఈ వ్యవసాయ రుణాలకి అర్హమైన జాబితాలో చేర్చారు. అంటే, బ్యాంకులు ఇస్తుందే తక్కువ, ఆ ఇచ్చేదాంట్లో కూడా ఇకవీళ్ళు సింహభాగం తన్నుకు పోతారు. ఇలా, పెట్టుబడులకు సంబంధించి, ప్రధానంగా ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలే, రైతులు ప్రైవేట్ అప్పుల ఊబిలో చిక్కుకుపోవటానికి కారణమవుతున్నాయి.

విత్తనాలు, పురుగుమందులు, ఎరువుల విషయానికొస్తే, ప్రభుత్వం రైతుల్ని ఆయా కంపెనీల దయాదాక్షిణ్యాలకు వదిలేసింది. ఈ సం॥రం అదునుకు వర్షాలు కురిసినా, ప్రభుత్వం రైతాంగానికి సరిపడా విత్తనాలు కూడా సరఫరా చేయలేదు. రాష్ట్రంలో ఖరీఫ సాగుకు 60 లక్షల క్వింటాళ్ళ వరి విత్తనాలు అవసరం కాగా, ప్రభుత్వం వ్యవసాయ శాఖ, రాష్ట్ర విత్తనాభివృద్ధి శాఖ, అయిల్‌ఫెడ్ సంస్థల ద్వారా 20 శాతానికి మించి విత్తనాలు సరఫరా చేయలేదు. అనంతపురం జిల్లాలో 14 లక్షల క్వింటాళ్ళ వేరుశెనగ విత్తనాలు అవసరం కాగా, ప్రభుత్వం 1.12 లక్షల క్వింటాళ్ళు మాత్రమే సప్లై చేసింది. రైతులు ఆందోళన చేయగా మరో 68 వేల క్వింటాళ్ళు సప్లై చేశారు. ఏజెన్సీలో గిరిజనులకు విత్తనాలు సరఫరా చేయక పోవటంతో, నార్లు పోసుకోలేక పోయారు. ప్రత్తి, 'బిన్ని' విత్తనాలు మార్కెట్లో కూడా దొరకలేదు. పరిస్థితి గమనించిన కల్తీ వ్యాపారులు 50వేల ఎకరాలకు కల్తీ విత్తనాలు అమ్మారు. ఖమ్మం, వరంగల్ జిల్లాల్లోనైతే ప్రత్తిరైతులను నకిలీ విత్తనాలు మొదట్లోనే దెబ్బతీసాయి. వరంగల్ రైతులు మరీ పచ్చి మోసానికి గురయ్యారు. 'ఎక్సెల్-35' అనే రకం ప్రత్తి ఏపుగా పెరిగిందే తప్ప కనీసం పూత రాలేదు.

రాష్ట్ర ప్రభుత్వం విత్తనాలు సేకరించటానికి విత్తనాభివృద్ధి సంస్థకు, ఆయిల్‌ఫెడ్ మొదలైన సంస్థలకు తగిన నిధులు కేటాయించక పోవటంతో, అవి విత్తన సేకరణలో వైఫల్యం చెందుతున్నాయి. ఇవి అసమర్థ సంస్థలని ప్రచారం చేసి, సంస్కరణల్లో భాగంగా వీటిని మూసివేసి, మొత్తం ప్రైవేట్‌పరంచేసే కార్యక్రమమే ఇది. ఇప్పటికే విత్తనాల వ్యాపారంలో పెత్తనం చేస్తున్న మోన్‌సాంటో, డూపాంట్, నోవార్టీస్, ఐ.టి.సి. లాంటి బహుళజాతి సంస్థల దయా దాక్షిణ్యాలకు రైతాంగాన్ని వదిలేయటమే ఇది.

ఈ సం॥రం ప్రభుత్వ సంస్థలే, విత్తన సంస్థలకు ఏజెంట్లుగా పనిచేసి, నిషేధించిన విత్తనాలు అయిన జె.యల్. 24, ఎం.టి.వి. 6 రకం వేరుశెనగ విత్తనాలను రైతులకు పంచారు. ఒకప్రక్క అధిక ధరలు వసూలు చేస్తూ కూడా విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు నకిలీవి, నాణ్యత లేనివీ అమ్ముతూ; రైతాంగాన్ని బహుళజాతి సంస్థలతోపాటు, ఇతర సంస్థలు, వ్యాపారులు దారుణమైన దగా చేస్తున్నా; ప్రభుత్వం వాటిని అరికట్టడానికి చర్యలు తీసుకున్నదేం లేదు. పేరుకు పురుగుమందుల నాణ్యతా పరీక్షా కేంద్రాలని వున్నా, నకిలీలకు నాణ్యతా సర్టిఫికెట్స్ ఇవ్వటమేగాక, నిషేధించిన మందులకు కూడా యధేచ్ఛగా ఫర్మీషన్ ఇస్తున్నారు. ఒప్పందం కుదరని కంపెనీలవి, ఏదైనా అనామక కంపెనీలవి 'శాంపిల్స్' నాణ్యత లేవని తేలుస్తారు. ఇది ఎంతో అరుదు. ఎక్కడన్నా నిజాయితీగా అధికార్లు 'నకిలీవి' అని పట్టుకుంటే, డిస్ట్రిబ్యూటర్లు, కంపెనీల యాజమాన్యం రంగ ప్రవేశం చేసి పై స్థాయిలోనే మేనేజ్ చేస్తున్నారు. అంటే, దీంట్లో ప్రభుత్వ లాలూచీ ఎంతో అర్థం చేసుకోవచ్చు. 'దొంగ కరెంట్' వాడుకుంటే తీవ్రంగా శిక్షిస్తామని, జైళ్లో పెడతామని రైతాంగాన్ని భయపెడ్తున్న రాష్ట్ర ప్రభుత్వం, కనీసం ఒక నకిలీ విత్తనాల కంపెనీని కానీ, పురుగుమందుల కంపెనీని కానీ శిక్షించింది లేదు. శిక్షించటం సంగతలా వుంచి, కనీసం అరెస్టు కూడా చేయటం లేదు.

ఇక తప్పనిసరి పరిస్థితులలో ఎక్కడైనా కొన్ని కంపెనీలను బ్లాక్ లిస్టులో పెడ్తే (ఆ కంపెనీల సరుకు కొనకుండా) వెంటనే, అదే వ్యక్తులు కొత్తబోర్డులతో ప్రత్యక్షమై యధేచ్ఛగా తమ వ్యాపారం సాగిస్తున్నారు. నకిలీ విత్తనాలు అమ్మేవాళ్ళపైన 'చట్టం' ఎంత గొప్పగా పనిచేస్తోందో చూడండి. ఒకవేళ వాళ్ళు నకిలీ విత్తనాలు అమ్మినట్లు రుజువైతే, రైతాంగాన్ని నాశనం చేసిన దానికి ప్రతిగా, ఎక్కువలో ఎక్కువగా 500 రూ॥లు జరిమానాను కోర్టు విధించవచ్చు.

### నీరు-విద్యుత్ పై నిర్లక్ష్య వైఖరి

నీటితోపాటు వ్యవసాయానికి ఎంతో ముఖ్యమైన నీరు, విద్యుత్ విషయంలో చంద్రబాబు ప్రభుత్వం చూపుతున్న వైఖరి రైతాంగాన్ని చావుదెబ్బ కొడ్తోంది. మెట్ట ప్రాంతాలకు సాగునీరందించి, ప్రజల్ని

కరువు బారినుండి బయటపడేసే చర్యలే లేవు. వాటర్‌షెడ్‌ల పేరుతో, కాంటూర్ కందకాల పేరుతో హడావిడి చేయటం తప్పితే, అటు గోదావరి, ఇటు కృష్ణానదుల నుండి, లక్షలాది ఎకరాలను సస్య శ్యామలం చేయగల మిగులు జలాలు సముద్రం పాలు చేస్తున్నాడు తప్ప, రైతుల పొలాల్లోకి మళ్లించే చర్యలే లేవు. రాయలసీమకు నీరందించే గాలేరు-నగిరి, హంద్రీ-నీవా; ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలలో నాలుగన్నర లక్షల ఎకరాలకు నీరందించే వెలుగొండ ప్రాజెక్టులకు '96 పార్లమెంట్ ఎన్నికలపుడు ఆర్భాటంగా వేసిన పునాదిరాళ్ళు సమాధిరాళ్ళుగా దర్శనమిస్తున్నాయి. వాటికి నిధుల కేటాయింపే లేదు. ఎప్పుడో మొదలుపెట్టిన జూరాల, యస్.యల్.బి.సి., తెలుగుగంగ మొ॥న ప్రాజెక్టులకు నామమాత్రపు నిధులు కేటాయిస్తూ, వాటిచేత నత్తకు నడకలు నేర్పిస్తున్నాడు. తెలుగుగంగకు ఈ ఏడాది కేటాయించింది 80 కోట్లు అయితే, అందులో పాత బకాయిల కింద కంట్రాక్టర్లకు పోను, మిగిలింది ఉద్యోగుల జీతభత్యాలకు సరిపోతుంది.

ఇక విద్యుత్ విషయం చెప్పనే అక్కరలేదు. ఇష్టమొచ్చిన రీతిలో ఛార్జీలు పెంచికూడా రోజుకు కనీసం 9 గంటలు అయినా రైతులకు విద్యుత్ ఇవ్వటం లేదు. దీంతో ఖరీఫ్ పంటలు ఎండిపోతూ రైతులు నష్టపోతుంటే, కరెంట్ కోతే లేదని బుకాయిస్తూ, పొలాల్లో సారంలేక ఎండిపోతున్నాయి అని మంత్రులు అతితెలివి ప్రదర్శిస్తున్నారు.

**అధిక పెట్టుబడుల 'వలయం'లోకి నెట్టిన పాపం పాలకవర్గాలదే!**

రైతాంగం అధిక పెట్టుబడులు పెట్టటం వల్ల ఉత్పత్తి ఖర్చు పెరిగిపోయి, గిట్టుబాటు ధర రావటం లేదు అని, రైతాంగం మీదే నిందవేస్తుంది చంద్రబాబు ప్రభుత్వం. ఉత్పత్తి ఖర్చు పెరగటానికి కారణం ఎవరు? రైతాంగానికి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించకుండా, నీటి తీరువా రేటు, విద్యుత్ రేటు, ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల రేట్లు పెంచుతూ, ఇస్తున్న కొద్దిపాటి సబ్సిడీలు కూడా తగ్గిస్తూ, రైతులు వ్యవసాయానికి వాడే పనిముట్లు మొదలైన వాటి ధరలను ఎటువంటి అదుపు చేయకుండా, ఏటికేడాది ఆ ధరలన్నీ పెరగటానికి కారణమవుతూ, రైతుల ఉత్పత్తి ఖర్చులు పెరగటానికి కారణమవుతుంది పాలకులే! ఇవాళ, చంద్రబాబు వాజ్‌పేయిలే!

హరిత విప్లవం, అధిక దిగుబడి వంగడాల పేరుతో రైతాంగానికి హైబ్రీడ్ విత్తనాలు, వాటికోసం ఎరువులు, పురుగుమందుల వాడకాన్ని అలవాటు చేసిందీ ప్రభుత్వమే. అంతేకాదు, వాటితోపాటు వెన్నంటి వస్తున్న చీడపీడలు, వాటికోసం మరిన్ని పురుగుమందులు ఇలా అధికంగా మందులు వాడాల్సిన 'వలయం'లోకి తీసుకెళ్ళింది ప్రభుత్వమే! వీటి వలన బాగుపడుతున్నది బహుళజాతి సంస్థలు కాగా, నష్టపోతోంది మన రైతాంగమే.

**ప్రపంచ వాణిజ్య సంస్థ పల్లకీ బోయీలే మన పాలకులు! దీంట్లో చంద్రబాబు ముందే వున్నాడు!!**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న దిగుమతి విధానం వలన, సుంకాలు తగ్గించడం వల్ల, విదేశాల నుండి వ్యవసాయ ఉత్పత్తులు విపరీతంగా, చౌకగా మనదేశంలోకి దిగుమతి అవుతున్నాయని, అందువల్ల మన రైతాంగం పండించిన పంటలు అమ్ముడు పోవటం లేదనీ, కేంద్ర ప్రభుత్వం మీదనే నెపం మోపుతూ, దిగుమతి సుంకాలు పెంచమని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నామని చంద్రబాబు చెప్తున్నాడు. ఈ 'పాపం'లో తనకేమీ బాధ్యత లేనట్లుగా డంకెల్ డ్రాఫ్ట్, దాని తుదిరూపంగా వచ్చిన ప్రపంచ వాణిజ్య సంస్థల లక్ష్యం సామ్రాజ్యవాదుల ఉత్పత్తులకు మార్కెట్‌ను సమకూర్చిపెట్టడమే. ప్రపంచబ్యాంక్, ఐ.యం.యఫ్.లు మన దేశానికి, ఇంకా ఇలాంటి దేశాలకి అప్పులు, సహాయం పేరుతో అమలు చేయిస్తున్న ఆర్థిక సంస్కరణలు, సరళీకృత విధానాలు అన్నీ అందుకోసమే. డబ్ల్యు.టి.ఓ. ఒప్పందం, రాష్ట్రంలో చంద్రబాబు, కేంద్రంలో వాజ్‌పేయి అమలు చేస్తున్న సంస్కరణలు వేరువేరు కావు. కాబట్టే మన దేశంలోకి వ్యవసాయ ఉత్పత్తులు ఇబ్బడిముబ్బడిగా దిగుమతి కావటం ప్రారంభించాయి.

1980-81లో 689 కోట్ల విలువైన ఎనిమిది లక్షల ఇరవై నాలుగువేల టన్నుల వంటనూనెలు దిగుమతి కాగా, 1999-2000 సం॥రానికి 9,724 కోట్ల విలువైన నలభై ఐదులక్షల, ఇరవై వేల టన్నులకు చేరుకుంది. 5 ఏళ్ళతో పోలిస్తే, దిగుమతుల విలువ 15 రెట్లు పెరిగింది. 65 శాతంగా వున్న దిగుమతి సుంకాన్ని 30కి, ఆ తర్వాత 20కి, 15 శాతానికి తగ్గించింది వాజ్‌పేయి సర్కార్. (మరలా ఇపుడు 25 శాతానికి పెంచినా, ఇది కంటితుడుపు చర్యే!) దీంతో పప్పుధాన్యాలు, చక్కెర, ఆహార ధాన్యాల దిగుమతులు దాదాపు పదిరెట్లు పెరిగాయి. అంతేకాదు వాజ్‌పేయి ప్రభుత్వం దేశంలో మలివిడత సంస్కరణలు వేగవంతంగా అమలు చేయటానికి కంకణం కట్టుకున్నామని సామ్రాజ్యవాదులకు, ముఖ్యంగా అమెరికాకు రుజువు చేసుకునేందుకుగాను, క్లింటన్ భారత పర్యటనకు ముందుగానే, 2001 ఏప్రిల్ నుండి వ్యవసాయ ఉత్పత్తులతో సహా మొత్తం 1418 వస్తువులను ఎంత పరిణామంలోనైనా దిగుమతి చేయటానికి అనుమతిస్తూ విధానం ప్రకటించింది. అప్పుడే, తక్షణం 714 వస్తువులకు గేట్లు బార్లా తెరిచింది. డబ్ల్యు.టి.ఓ. ఒప్పందం ప్రకారం చూసినా దిగుమతులపై 300 శాతం వరకూ సుంకం విధించవచ్చు. అమెరికా తన దేశంలోకి వచ్చే దిగుమతులపై 245 శాతం సుంకం విధిస్తోంది. కానీ మన ప్రభుత్వాలేమో వున్న సుంకాల్ని తగ్గిస్తున్నాయి. డబ్ల్యు.టి.ఒ. ఒప్పందం ప్రకారం దిగుమతుల పరిమాణంపై ఆంక్షలు ఎత్తివేసే విధానం 2003 ఏప్రిల్ నుండి మొదలవుతుంది. కానీ, ఘనత వహించిన మన వాజ్‌పేయి 'జాతీయవాద', 'దేశభక్త' సర్కార్ ఆ పని 2 ఏళ్ళ ముందే చేసింది. దీంతో వెల్లువలా దిగుమతులు రావటం మొదలయింది. మన రైతుకు మార్కెట్ లేకుండా పోయింది.

ఈ పరిణామాలన్నీ చంద్రబాబుకు తెలియకుండా జరిగినవి కావు. చంద్రబాబు సంపూర్ణ మద్దతుతోనే జరిగాయి. ప్రపంచబ్యాంక్, ఇంకా అటువంటి సంస్థలు చంద్రబాబును సంస్కరణల అమలులో 'మొనగాడు'గా పొగుడుతున్నాయంటేను, క్లింటన్ హైదరాబాద్ సందర్శించటమే కాకుండా, ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఏకాంతంగా మాట్లాడాడంటే కారణం, రాష్ట్రంలో సంస్కరణలు అమలు జరపటమే కాకుండా వాజ్‌పేయి సర్కార్‌కి మద్దతిచ్చి దాన్ని నిలబెట్టడమే కాకుండా, అది అమలు చేస్తున్న అన్ని సంస్కరణలకు వెన్నుదన్నుగా నిలవడమే. వాజ్‌పేయి సర్కార్‌లో భాగస్వాములుగా వుంటూనే మమతనో, ఫరూక్ అబ్దుల్లానో ఏదో ఒక 'జగడం'

పెట్టుకుని, అవసరమైతే మద్దతు ఉపసంహరిస్తామంటూ తమ రాష్ట్రాలకో, తమకో కొన్ని రాయితీలు పొందుతున్నారు గానీ, చంద్రబాబు మాత్రం కరువొచ్చినా, వరదొచ్చినా, ఇంకేమొచ్చినా అటువంటి 'జగడం' పెట్టుకోవడం మనం చూడం. వాస్తవానికి ఈ దిగుమతులలో వాజ్‌పేయి సర్కార్‌కు ఎంత పాత్ర వుందో, చంద్రబాబుకు అంతకు తక్కువేం లేదు. కానీ, కేంద్ర ప్రభుత్వంలో 'తను' లేడు అన్న దాన్ని వెసులుబాటుగా తీసుకుని, అంతా 'కేంద్రానిదే పాపం' అని నమ్మింపజూస్తూ, రైతుల కోసం తను అవిరళంగా కృషి చేస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నాడు.

**ఈనగాచి నక్కల పాలవుతున్న రైతాంగ శ్రమ: దళారులు, వ్యాపారులకు వదిలేసిన ప్రభుత్వం!**

మార్కెట్ లేక అల్లాడుతున్న రైతుల కోసం చంద్రబాబు చేస్తున్న కృషి ఏమిటి? దిగుమతి సుంకం పెంచమని కేంద్రానికి విజ్ఞప్తులు చేస్తున్నాడు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (యఫ్.సి.ఐ.) ద్వారా 55 లక్షల టన్నుల ధాన్యం కొనే ఏర్పాటు చేసామని, తొందరపడి రైతాంగం తక్కువ ధరకు అమ్ముకోవద్దని, గిట్టుబాటు ధర వస్తుందని పదే పదే చెప్తున్నాడు. ఈ సంక్షోభం తీవ్రంగా బయటపడ్డ జూలై నుండీ ఇదే చెప్తున్నాడు. కానీ, రైతుకు గిట్టుబాటు ధరలు కాదు, ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర ఇప్పించేందుకు కూడా చర్యలు చేపట్టలేదు. రైతాంగాన్ని మార్కెట్ రాబందులకు (దళారులకు, వ్యాపారులకు) అప్పజెప్పి కూర్చున్నాడు.

బియ్యం, ధాన్యం కొనడానికి అక్టోబర్ మొదటి వారంలోగానీ యఫ్.సి.ఐ. రాష్ట్రంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదు. ప్రారంభించిన 124 కేంద్రాలు కూడా రైతాంగానికి అందుబాటులో లేవు. కొన్ని జిల్లాలలో యఫ్.సి.ఐ. గోడౌన్‌ల ముందు, మరికొన్ని చోట్ల వేరే హౌసింగ్ గోడౌన్ల వద్ద, కొన్ని చోట్ల మార్కెట్ యార్డ్‌లలో ఏర్పాటు చేశారు. ఇవన్నీ పట్టణ కేంద్రాల (కనీసం 2, 3 మండలాలకి ఒకటి కూడా కాదు) లో వుండటంతో, గ్రామాలకు దూరం కావటంతో రైతులకు అందుబాటులోకి లేకుండా పోయాయి. ఇంకోటి యఫ్.సి.ఐ. కొన్న ధాన్యానికి బ్యాంక్ చెక్కులిస్తుంది. ఆ చెక్ మార్చుకోవాలంటే, అక్కడ తప్పనిసరిగా బ్యాంక్‌లో ఖాతా వుండాలి. అదీ ఒక ఇబ్బందైంది. ఈ ఇబ్బందులను అధిగమించి వస్తే, తెచ్చిన ధాన్యం యఫ్.సి.ఐ. నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా లేవని తిప్పి పంపుతున్నారు. రాళ్ళు 1.5 శాతం, కల్తీ గింజలు 2 శాతం, ఎదగని గింజలు 3 శాతం, నల్లనివి 1.5 శాతం, రంగుమారినవి 4.5 శాతం, పురుగుపట్టినవి 1శాతం, తేమ 14 శాతంకు మించి వుండరాదని పరిమితులు విధించారు. ఒక ప్రక్క పంజాబ్, హర్యానాల్లో ఈ పరిమితులన్నీ సడలించి ధాన్యం కొంటూనే, ఇక్కడ మాత్రం గట్టిగా అమలుచేస్తున్నారు. పంజాబ్‌లో సడలించినట్లు ఇక్కడా సడలించమని అడగటమే తప్ప, అంతకుమించి చంద్రబాబు చేసిందేమీ లేదు. ఈ పరిస్థితిని ఆసరాగా తీసుకుని ధాన్యం వ్యాపారస్తులు ప్రకటించిన కనీస మద్దతు ధరలు కూడా రైతులకు ఇవ్వటం లేదు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు కూడా రైతులకంటే, మిల్లర్లకే లాభదాయకంగా వున్నాయి. కనీస మద్దతు ధర ప్రకారం గ్రేడ్ 'ఎ' రకం ధాన్యం క్వింటాలు ఒక్కింటికి 540 రూ॥లు చొప్పున 3 క్వింటాళ్ళ ధర 1620 రూ॥లు. సాధారణంగా మూడు క్వింటాళ్ళ ధాన్యం మరవేస్తే, రెండు క్వింటాళ్ళ బియ్యం వస్తుంది. క్వింటాల్ ధర 810 రూ॥లు అవుతుంది. అయితే, ప్రభుత్వం నిర్ణయించిన ధర క్వింటాల్‌కి 950 రూ॥లు. యఫ్.సి.ఐ. మిల్లర్లకు చెల్లిస్తుంది. అంటే, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొన్నా, మిల్లర్లకు రైతుల వద్ద ధాన్యం కొని, దాన్ని బియ్యంగా మార్చి యఫ్.సి.ఐ.కి అమ్మినందుకు క్వింటాల్‌కు 140 రూ॥లు లాభం వస్తుంది. ఇవాళ కనీస మద్దతు ధరకు ఎక్కడా కొనటం లేదు. అంటే, రైతాంగాన్ని దోచి మిల్లర్లకు ఎలా పెడుతుందో చూడవచ్చు. సాధారణ రకమైన ధాన్యందీ ఇదే పరిస్థితి.

ఇంకోప్రక్క మొక్కజొన్న పరిస్థితీ అంతే! నిజామాబాద్, వరంగల్, కామారెడ్డి, ఖమ్మం, సిద్దిపేట, కరీంనగర్, జమ్మికుంట, జగిత్యాల మొక్కజొన్న కేంద్రాలకు అక్టోబర్ చివరినాటికి పదిలక్షల నలభై నాలుగువేల రెండువందల యాభై రెండు క్వింటాళ్ళ సరుకు వచ్చింది. కానీ, యఫ్.సి.ఐ. కేవలం యాభై తొమ్మిదివేల పది క్వింటాళ్ళ సరుకును మాత్రమే కొన్నది. ఆసరాగా తీసుకుని మద్దతు ధర 445 రూ॥లు కాగా, వ్యాపారులు 300 రూ॥లకు మించి ఇవ్వటం లేదు.

**దళారుల కొమ్ముకాస్తున్న మార్కెట్ కమిటీలు :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించే కనీస మద్దతు ధర (ఎం.ఎస్.పి.) రైతులకు లభ్యమయ్యేలా చూడటం మార్కెట్ కమిటీల బాధ్యత. కానీ, మార్కెట్ యార్డ్‌లకు వస్తున్న ధాన్యం (వడ్లు), వేరుశెనగ, పెసర, మినుము, జొన్న, మొక్కజొన్న, ఆముదం తదితర ఏ పంటకూ మార్కెట్ యార్డ్‌లలో కూడా కనీస మద్దతు ధర రావటం లేదంటే అతిశయోక్తి కాదు. వ్యాపారులు 'సిండికేట్' లుగా ఏర్పడి మద్దతు ధరకంటే తక్కువకు కొనుగోలు చేస్తున్నారు. సిండికేట్‌లుగా ఏర్పడిన వ్యాపారులతో లాలూచీ పడిన మార్కెట్ కమిటీలు, మార్కెట్ యార్డ్‌లలోకి 'సిండికేట్'లో భాగమైన వ్యాపారులను మాత్రమే అనుమతిస్తున్నాయి. వాళ్ళు మద్దతు ధరకంటే తక్కువచేసి కొంటున్నారు. అత్యధిక డిమాండ్ వుండే సాంబమసూరి (పాతవి) క్వింటాల్‌కు కేవలం 510 రూ॥ మాత్రమే ఇస్తున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అధికార పార్టీ నాయకుల అండదండలతోనే యధేచ్ఛగా ఈ దోపిడీ జరిగిపోతుంది. (మార్కెట్ కమిటీలు అంటే, ఎం.ఎల్.ఏ. మొదలైన పదవులు రాని అధికార పార్టీ నాయకుల పునరావాస కేంద్రాలే). అందుకనే, వ్యాపారులను అదుపుచేసి, కనీసం మద్దతు ధర అయినా ఇప్పించే ప్రయత్నం చేయకుండా, రాష్ట్ర ప్రభుత్వం 'లేస్తే మనిషిని కాను' అన్నట్లుగా, మద్దతు ధర చెల్లించని వ్యాపారులను శిక్షిస్తాం అని హుంకరింపులతోనే సరిపుచ్చుకుంటుంది.

కానీ, రాష్ట్ర ప్రభుత్వం తను చేయవలసింది చేస్తానని చెప్పింది కూడా చేయటం లేదు. పంటలకు మద్దతు ధరలు నిర్ణయించేది కేంద్ర ప్రభుత్వమే అయినా, ఆ మద్దతు ధరకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం తను కొంత జోడించి ఇవ్వవచ్చు. ఆ వైపుగానే ఆలోచించటం లేదు. అంతేగాక, మార్కెట్ దోపిడీని అరికట్టడానికి ధరల స్థిరీకరణకు కృషి చేయటం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ధరల స్థిరీకరణకు 100 రూ॥లు కేటాయిస్తున్నట్లు ప్రకటించిది కానీ ఇంతవరకూ ఒక్క రూపాయి

కూడా విడుదల చేయలేదు. దాంతో మార్క్‌ఫెడ్, ఆయిల్‌ఫెడ్ మొదలైన సంస్థలన్నీ గోళ్లు గిల్లుకుంటూ కూర్చున్నాయి. వాస్తవానికి వేల కోట్ల రూ॥ల పంటలు మార్కెట్‌లోకి వస్తుంటే, 100 కోట్ల రూపాయలతో 'ధరల స్థిరీకరణ'కు పాటుపడతానని చెప్పటం హాస్యాస్పదమే. అయినా, ప్రకటించిన మేరకైనా చెయ్యటం లేదంటే, రైతాంగాన్ని నిలువునా ప్రకటనలతో మోసం చేయటమే చంద్రబాబు పారదర్శక పాలన అని కాక ఇంకోటి అనుకోలేము.

ఇవాళ మొక్కజొన్న కొనుగోళ్ళకు మార్క్‌ఫెడ్ రంగంలోకి దిగింది అని చెప్తున్నారు గానీ, అందుకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది ఒక్క పైసా కూడా లేదు. యఫ్.సి.ఐ. తరపున, యఫ్.సి.ఐ. ఇస్తున్న 5 కోట్లతో, యఫ్.సి.ఐ.కి రైతుల వద్ద నుంచి మొక్కజొన్న కొనిపెట్టే కమీషన్ ఏజెంట్‌గా మాత్రమే రంగంలోకి దిగుతుంది.

### పేరు గొప్ప ఊరు దిబ్బ: అదే 'రైతు బంధు' పథకం

చంద్రబాబు, అతని మంత్రులు తొందరపడి పంటలు అమ్ముకోవద్దని, గిట్టుబాటు ధరలు కోసం కృషి చేస్తున్నామని చెప్తున్నారు. పాత అప్పులు మెడమీద కత్తిలా సవారీ చేస్తుంటే, ఇంకోప్రక్క రబీ పంటకు పెట్టుబడుల అవసరంతో రైతులు పంటలు అమ్ముకుంటున్నారు. 'త్వరపడ'కుండా వుండాలంటే రైతుకు ప్రత్యామ్నాయం ఏం చూపిస్తుందీ ప్రభుత్వం? మార్కెట్ ధరలు తక్కువగా వున్నప్పుడు, లేక గిట్టుబాటు కానపుడు రైతాంగం తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్‌యార్డ్‌లలో 3 నెలలపాటు నిల్వచేసుకోవచ్చుని, నిల్వ చేసుకున్న పంటమీద 75 శాతం వరకూ రుణం పొందవచ్చని, దాని కోసం 'రైతుబంధు' పథకం ప్రవేశపెట్టామనీ, రైతులందరూ వినియోగించుకోవాలనీ చెప్తున్నారు. కానీ, చంద్రబాబు ప్రభుత్వం ఈ సంవత్సరానికిగానూ రైతుబంధు పథకానికి కేటాయించిన నిధులు కేవలం ముప్పైనాలుగు కోట్ల, నలభై లక్షలు మాత్రమే. పేరుగొప్ప పథకం తప్ప మరోటి కాదు ఇది. ఈ కొద్ది మొత్తాన్ని కూడా బినామీ రైతుల పేరుతో వ్యాపారులు, మార్కెట్ కమిటీల పెత్తందార్లు చేజిక్కించుకుంటున్నారు తప్ప రైతులకు ఉపయోగపడుతున్నది లేదు.

### రైతుల ఆత్మహత్యలన్నీ ప్రభుత్వం చేస్తున్న హత్యలే! సంస్కరణలే రైతుల పాలిట ఉరితాళ్ళు!!

రాష్ట్రంలో ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతాంగంపట్ల చంద్రబాబు ప్రభుత్వ వైఖరి మరింత దారుణంగా వుంది. హైద్రాబాద్ 'జూ'లో 'సాకీ' అనే పులిని హత్యచేసి ఎవరో తోలువలుచుకు పోతే, ఎక్కడలేని హడావిడి చేసింది ప్రభుత్వం. కానీ, రాష్ట్రంలో రైతాంగం చనిపోతున్నా కనీస స్పందన లేదు. పులులు పులుల గురించి కాక 'మనుషుల' గురించి ఏడుస్తాయా అన్నట్లుగా వుంది. రాష్ట్రమంత్రులు కనీస మానవత్వం మరచి రైతుల ఆత్మహత్యలపై క్రూరమైన వ్యాఖ్యానాలు చేసారు. ఒక మంత్రి, రైతులు మానసిక వ్యాధులతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, వీళ్ళకి మానసిక చికిత్స అవసరం అంటాడు. ఏకంగా రాష్ట్ర ప్రభుత్వం, దాని అధినేత సైతం డబ్బుల కోసం రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అని వ్యాఖ్యానించాడు. ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు ఎక్స్‌గ్రేషియా ఇస్తే, అది రైతాంగాన్ని మరింతగా ఆత్మహత్యలకు పురికొల్పుతుంది అనే సూత్రీకరణ చేసి, ఎక్స్‌గ్రేషియాలు నిలుపు చేసింది ప్రభుత్వం. డబ్బుల కోసమే అయితే ఈ ఆత్మహత్యలు ఆగిపోయి వుండాలి. ఈ సెప్టెంబర్-అక్టోబర్ నెలల్లోనే ప్రభుత్వ లెక్కల ప్రకారమే 45 మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఆత్మహత్యలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వటం ఆపిన తర్వాతనే ఇవన్నీ జరిగాయి అన్న విషయం దృష్టిలో పెట్టుకుంటే, ప్రభుత్వం తన బాధ్యత నుండి ఏ విధంగా తప్పించుకుంటుందో అర్థం చేసుకోవచ్చు.

మనదేశంలో 50 లక్షల ఎకరాలలో వేరుశెనగ సాగుచేస్తూ గుజరాత్ మొదటి స్థానంలో వుండగా, 48 లక్షల ఎకరాలు సాగుచేస్తూ, మన రాష్ట్రం 2వ స్థానంలో వుంది. ఇందులో 3వ వంతు రాయలసీమలోనే సాగవుతుండగా, అందులో అనంతపురంలోనే ఎక్కువ సాగు చేస్తారు. నిరుడు వర్షాభావంతో తీవ్ర కరువు పరిస్థితిని ఎదుర్కొన్న అనంతపూర్ రైతాంగం ఈసారి అదునులో వర్షాలు పడటంతో 20 లక్షల ఎకరాలలో పంట వేశారు. గత పదేళ్ళలో 6 సం॥లు కరువువాత పడిన అనంతపురం రైతులు ఈ ఏడాదన్నా ఇంత పంట వస్తుందని ఆశిస్తే మొవ్వకుళ్లు వాళ్ళ ఆశలమీద నీళ్ళు చల్లింది. మొవ్వకుళ్లు సోకి పంట నాశనం కావటంతో, రైతులు గుండెపగిలి పంటకు కొట్టడానికి తెచ్చిన పురుగుమందును తామే తాగి ఇప్పటికి దాదాపు 150 మంది రైతులు ప్రాణాలు విడిచారు.

తన దగ్గరున్న అత్యంత ఆధునిక కంప్యూటర్‌తో రాష్ట్రంలో జరిగే ప్రతి విషయాన్నీ గమనించి ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలిస్తానని చెప్పుకుంటున్న చంద్రబాబు 'కంప్యూటర్' ఈ సంగతి పట్టించుకోలేదు. దీనికంటే ముఖ్యంగా, వేరుశెనగకు మొవ్వకుళ్లు తెగులు సోకే ప్రమాదముందని, అనంతపురం జిల్లాలోని రేకులకుంట వ్యవసాయ పరిశోధనా సంస్థ వాళ్లు జూలైలోనే హెచ్చరించారు. ఆ తర్వాత చెప్తూ వచ్చారు. కానీ, రాష్ట్ర ప్రభుత్వం, దాని అధినేత చంద్రబాబు 'కంప్యూటరూ' పట్టించుకోలేదు. ఫలితంగా సెప్టెంబర్‌కల్లా మొవ్వకుళ్లు వ్యాపించింది. ఒక్క అనంతపురం జిల్లాలోనే 3 లక్షల ఎకరాల్లో పంట సర్వనాశనమైంది. అప్పటికీ రైతులు తమ శాయశక్తులా చెప్పిన మందల్లా వాడారు. పంట నాశనమై రైతుల హాహాకారాలు, ఆత్మహత్యలు మొదలైన తర్వాతగానీ చంద్రబాబు కళ్ళు తెరవలేదు. రైతులకు మోనోక్రోటో ఫాస్ పురుగుల మందు వుచితంగా ఇస్తామని, హెలికాప్టర్ ద్వారా చల్లిస్తామని చెప్తూ అప్పటికప్పుడు రైతుల్ని ఆదుకుంటున్నట్లుగా హడావిడి చేయడం మొదలుపెట్టాడు. కానీ అప్పటికే పుణ్యకాలం కాస్తా గడిచిపోయింది. పంట వేసిన 45 రోజుల లోపు మోనోక్రోటోఫాస్ చల్లితే ఏమైనా ఫలితం వుంటుంది. ఆ తర్వాత అయితే, పంటపీకి తగులబెట్టడం తప్ప మరో మందు లేదు అని శాస్త్రవేత్తలు తేల్చిచెప్పారు. 'జె.యల్-24' విత్తనాల వలన మొవ్వకుళ్లు వ్యాపించి వుంటుందని, నిషేధించిన ఈ విత్తనాలను ప్రభుత్వమే ఎలా సప్లయి చేసిందని ఆశ్చర్యం వెలిబుచ్చారు. అప్పటికి పంటవేసి 55 రోజులు అయింది. అది అవకాశంగా తీసుకుని మోనోక్రోటోఫాస్ పంపిణీ ఆపాలనుకున్నాడు. కానీ, నష్టపోయిన దానికి తన ప్రభుత్వ బాధ్యతను గురించిగానీ, పంటకు నష్ట పరిహారంగానీ, ఇతరత్రా సహాయం గూర్చిగానీ ఒక్కమాట మాట్లాడలేదు. ('చచ్చినోడి పెళ్ళికి వచ్చిందే కట్నం' అన్నట్లుగా ప్రభుత్వం ప్రకటించిన మోనోక్రోటోఫాస్


అయినా ఇమ్మని రైతాంగం డిమాండ్ చేసి తీసుకున్నారు). ఇంత స్పష్టంగా, చంద్రబాబు ప్రభుత్వ వైఖరివల్లే పంట నాశనమై, పెరిగిపోయిన అప్పులు చూచి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే, ఆ ఆత్మహత్యలకు బాధ్యత పడాల్సింది పోయి, రైతు కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, కనీసం ఊరట కల్గించే చర్యలైనా చేపట్టకుండా, బాధ్యత నుండి తప్పించుకుంటున్నాడు. ఒకప్రక్క ఆత్మహత్యలు చేసుకోవద్దని రైతులకు వుచిత సలహాలు పారేస్తూ, మరోప్రక్క (సంస్కరణల అమలు కొరకై) మరిన్ని కఠిన నిర్ణయాలకు సిద్ధంగా వుండాలని ప్రజలని హెచ్చరిస్తున్నాడు. సంస్కరణల అమలులో భాగంగా రైతాంగం వెన్నువిరచే విధానాలు అమలు చేయటమే ఈ ఆత్మహత్యలకు కారణం అన్న విషయాన్ని పూర్తిగా మరుగు పరుస్తున్నాడు.

అప్పుల భారం, అప్పులు ఇచ్చేవాళ్ళ నుండి అవమాన భారం భరించలేక, తీర్చే మార్గం కన్పించక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతుంటే, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మరో గొప్ప సలహా ఒకటి అతి ఉచితంగా ఇస్తుంది. ఏమిటంటే, ప్రైవేట్ వడ్డీ వ్యాపారస్తులు అప్పుకట్టమని వత్తిడి చేస్తే, ఈ ఏడాది కట్టలేం అని చెప్పమని, లేకపోతే అసలు కట్టలేం అని చెప్పమని వడ్డీ వ్యాపారిమీద పోలీసు స్టేషన్లో రిపోర్టు కూడా ఇవ్వమని, 'ముడ్డి తనది కాకపోతే ఢిల్లీ దాకా దేకమన్నాడ'ట ఒక పెద్దమనిషి, అటువంటిదే ఇది.

రైతాంగం ప్రభుత్వానికి పడ్డ రుణాలన్నీ (బ్యాంకులు, సహకార బ్యాంకులు, పన్నులు, కరెంట్ బిల్లులు వగైరా) రద్దుచేసి ఆ సలహా ఇస్తే, రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధిమీద ఎవరికైనా నమ్మకం కలుగుతుంది. ఆ సలహాకి విలువ వుంటుంది. ఒక ప్రక్క డిసెంబర్ లోపు కరెంట్ బిల్లులు కట్టకపోతే, కరెంట్ కనెక్షన్ పీకేస్తాం అని హెచ్చరికలు జారీ చేస్తున్న ప్రభుత్వం, ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల అప్పులు కట్టకండి అని చెప్తే, ఎంతటి అమాయక రైతు అయినా ప్రభుత్వం తమమీద వేస్తున్న జోక్‌గా భావిస్తాడే గానీ, దాన్ని అంతకు మించి పట్టించుకోడు. జరుగుతున్నదదే!

### ఆకలి, అర్ధాకలిలో ప్రజలు - గిడ్డంగులలో వ్యర్థం 'మిగులు'!

ధాన్యం (వరి) సంక్షోభం మొదలైన తర్వాత, 'మిగులు' ధాన్యం ఎగుమతులు లేకపోవటం వలన అలాగే వుండిపోయిందని ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం, అక్కడ కేంద్ర ప్రభుత్వం ఒకటే పాట పాడుతున్నాయి. ప్రభుత్వ గోదాముల్లో, ప్రైవేట్ మిల్లర్ల వద్ద, రైతుల వద్ద ధాన్యం,




బియ్యం వున్నమాట వాస్తవమే. కానీ, ఇదంతా ప్రభుత్వం చెపుతున్నట్లు 'నిజమైన' మిగులేనా?

ప్రభుత్వం చెపుతున్న లెక్కల ప్రకారమే దేశంలో నూటికి 40 మందే అంటే 40 కోట్ల మంది ప్రజలు దారిద్ర్య రేఖకి దిగువన వున్నారు. (దేశంలో ఈ సంస్కరణలు మొదలైన తర్వాత ఈ సంఖ్య పెరిగిందని మరీ చెపుతున్నాయి వారి లెక్కలు). అంటే, 40 కోట్ల మంది ప్రజలు ఆకలి, అర్ధాకలితో పస్తులుంటున్నారు. కానీ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలేమో 'మిగులు' అని చెపుతున్నాయి. వాస్తవానికి ఇది బూటకపు మిగులు. నిజంగా మిగులు అంటే ఏమిటి? దేశంలోని ప్రజలందరికీ సరిపడా ఆహార ధాన్యాలు పోగా, ఆపై వుండేదంతా మిగులు. కానీ, మన దేశంలో 40 కోట్ల మంది పస్తులుంటుంటే 'మిగులు' అని చెపుతున్నారు. ఈ మిగులుకు పరిష్కారంగా, చౌకగా, నాణ్యతగా ఉత్పత్తులు చేయండి, ఎగుమతి అవుతాయి అని రైతులకిప్పుడు పాఠాలు చెపుతున్నారు. విదేశీ మార్కెట్ 'మాయలేడి'ని చూపిస్తున్నారు. ప్రస్తుత మన 'మిగులు'కు పరిష్కారం విదేశాల్లో, ఎగుమతుల్లో లేదు. ఆహార ధాన్యాల కొరతను ఎదుర్కొంటున్న 40 కోట్ల మంది ప్రజలున్న అతిపెద్ద మార్కెట్ మన దేశంలోనే వుంది. ఇక్కడి ప్రజలకు కొనుగోలు శక్తి పెంచితే, ఈ 'మిగులు' సంక్షోభమే వుండదు. కానీ 'గోడౌన్‌లలో 'మిగులు'-పస్తులతో ప్రజలు' గా వున్న ఈ వైరుధ్యాన్ని పరిష్కరించటం ముఖ్యం అన్న విషయాన్ని గురించి, నారావారుగానీ, వాజ్‌పేయిగారుగానీ ఈ రెండు మూడు నెలలుగా చెపుతున్న మాటల్లో కనీస ప్రస్తావన కూడా లేదు.

ఇంకొక విషయం ఏమిటంటే, మహారాష్ట్ర ఆహార పౌర సరఫరాల విభాగం ఈ మధ్యన రూపొందించిన నివేదిక ప్రకారం, ప్రజాపంపిణీ వ్యవస్థ నుంచి ఆహార ధాన్యాలను రేషన్‌కార్డుమీద పేదలు కొనుగోలు చేయటం తగ్గిపోయిందట; ఆహార ధాన్యాలపై సబ్సిడీలు కుదించి ధరలు పెంచటంవల్ల ఇలా జరిగింది. గోడౌన్‌లలో 'మిగులు'కు ఇదీ కారణమే.

ఇవాళ, 4 కోట్ల 25 లక్షల టన్నుల ఆహారధాన్యాలు అలా ఒక్క ఎఫ్.సి.ఐ. గోడౌన్లలోనే 'మిగులు'గా వున్నాయి. గోడౌన్లన్నీ నిండిపోగా, యఫ్.సి.ఐ. ఆరు బయలు గోడౌన్లలో టన్నుల ధాన్యం నిల్వచేసింది. అవన్నీ ఎండకూ, వానకూ, ఎలుకలకు, పురుగులకు నెలవుగా మారి, కోట్లాది రూపాయల బియ్యం (ప్రజల డబ్బుతో కొన్నవే అవి) ఎందుకూ పనికిరాకుండా పోతున్నాయి. ప్రభుత్వం అలా పురుగులపాలు చేస్తుంది తప్ప, చౌకగా, సబ్సిడీకి (వుచితంగా కాదు) ఇచ్చి, ఆ 'మిగులు'ను తగ్గించి, ఆ మేరకు రైతులకు వెసులుబాటు కల్పించే ప్రయత్నం, పేదలకు ఇంత తిండి పెట్టే ప్రయత్నం చేయటం లేదు. పురుగులు పట్టి పనికిరాకుండా పోయినా ప్రపంచబ్యాంక్ నిబంధన ఒప్పుకుంటుందికానీ, ప్రజలకు 'సబ్సిడీ'లివ్వటం ఒప్పుకోదన్న విషయం గమనంలో వుంచుకోవాలి.

ఈ విధంగా, రైతాంగ సంక్షోభానికి కారణభూతులైన తమ విధానాలను వదిలేసి, పాలకులు ఎగుమతుల పాట పాడుతున్నారు.

### చౌకగా, నాణ్యంగా, అధిక ఉత్పత్తి చేయండి! నూతన వ్యవసాయ విధానపు బాటే - ఈ పాట!!

కనీస పెట్టుబడులు లేక దేశ రైతాంగం వుంటే, వ్యవసాయానికి

అవసరమైన మౌలిక సదుపాయాలపట్ల నిర్లక్ష్యం వహిస్తూ, ఇస్తున్న సబ్సిడీలు కూడా ఎత్తివేస్తూ, మరోప్రక్క విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, విద్యుత్ మొ॥న వాటి ధరలకు రెక్కలు మొలిపిస్తూ, తక్కువ ఖర్చుతో, నాణ్యతగా, అధిక ఉత్పత్తులు చేయమని ఆ విధంగా విదేశాలకు మన వ్యవసాయ ఉత్పత్తులు చౌకగా, లాభసాటిగా ఎగుమతి చేయవచ్చని, అదే మీ సమస్యకు పరిష్కారం అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జమిలిగా ఇస్తున్న ఈ సలహా రైతులమీద అతిపెద్ద పరిహాసం. ప్రపంచబ్యాంక్ ఆదేశాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రానున్న ఐదేళ్ళలో రైతాంగానికి ఇస్తున్న సబ్సిడీలు పూర్తిగా ఎత్తివేయబూనుకున్నాయి. ఇంకోప్రక్క ప్రపంచబ్యాంక్ మీద పెత్తనం చేస్తున్న అమెరికా మొ॥న సామ్రాజ్యవాద దేశాలు తమ వ్యవసాయ రంగానికి సబ్సిడీలు తగ్గించకపోగా, మరింత పెంచుతున్నాయి. ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఓ.ఇ.సి.డి.) పేరిట గల ఈ దేశాలలో వ్యవసాయ రంగానికి సబ్సిడీ 1986-88లో 52 శాతం, ‘97లో 42 శాతం కాగా, ‘99లో 55 శాతానికి పెంచారు. ఈ ఒకటి రెండేళ్ళుగా ఆదేశాల వ్యవసాయోత్పత్తులు మనదేశంతోపాటు, మనలాంటి దేశాల మార్కెట్‌లోకి అతిచౌకగా వచ్చిపడి, మన రైతుల ఉత్పత్తులను దెబ్బతీయటం ఇందువల్లనే.

ఇక్కడ సబ్సిడీలు ఎత్తివేయించటం-అక్కడ సబ్సిడీలు పెంచటం అంతా సామ్రాజ్యవాద దేశాలలోని బహుళజాతి ఆహార పంటల వ్యాపారుల మార్కెట్ కోసమే. ప్రభుత్వం చెప్తున్నట్లుగా అధికోత్పత్తి చేయటం మన రైతులకు అసాధ్యమే. అధికోత్పత్తి కొరకు బయోటెక్నాలజీని విస్తృతంగా ఉపయోగించుకోవాల్సిన అవసరం వుంది. అది ఎంతో ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. ఇప్పుడింతంత మాత్రంగా వున్న శాస్త్ర పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవటానికే పెట్టుబడుల కొరత ఎదుర్కొంటున్న మన రైతాంగం ఆ బయోటెక్నాలజీని ఉపయోగించుకోవటం, సామ్రాజ్యవాద దేశాలతో పోటీపడి అధిక ఉత్పత్తులు సాధించటం అసాధ్యం. పోనీ, ఏదో ఒకరకంగా కష్టాలుపడి, ప్రభుత్వం చెప్తున్నట్లుగా ఉత్పత్తిచేసినా, మన రైతాంగం పండించిన పంటల ‘నాణ్యత’ విషయంలో ఏ గ్యారంటీ వుండదు. ఎందుకంటే, ప్రపంచ ఆహారపంటల మార్కెట్ అంతా 7, 8 బహుళజాతి సంస్థల గుత్తాధిపత్యంలో వుందన్నది గమనంలో వుంచుకుంటే, ఇవాళ మనదేశంలో రైతులు మార్కెట్‌కి పంటల్ని తీసుకొచ్చి, ‘నాణ్యత’ విషయంలో, ధర విషయంలో వ్యాపారుల దయాదాక్షిణ్యాల మీద ఎలా ఆధారపడవలసి వస్తోందో, అలాగే, ప్రపంచమార్కెట్‌లో ఆ బహుళజాతి సంస్థల దయాదాక్షిణ్యాలమీద మరింత దారుణంగా ఆధారపడాల్సి వస్తుంది. మన ఉత్పత్తిలో నాణ్యతా ప్రమాణం అన్నది వాళ్ళ చిత్తంమీద ఆధారపడి వుంటుంది. ఈ మధ్యన మన రాష్ట్రం నుండి మిరపకాయలు ఎగుమతి చేయటానికి ప్రయత్నిస్తే, మీ మిరపకాయల్లో కారం ఎక్కువ వుందని మిరప శాంపిల్‌నే తిప్పికొట్టారు.

అందువలన, ‘మన’ చంద్రబాబు, వాజ్‌పేయిలు చెప్తున్నట్లు చౌకగా, నాణ్యతగా, అధిక ఉత్పత్తి చేయటం, ఎగుమతి చేయటం అన్నది మన రైతాంగానికి ఒక ఎండమావే! లేదు, ఏదైనా ప్రయత్నిద్దామంటే అది ఒక ‘మాయలేడే’!

అసలు రైతాంగ సమస్యలకు ఈ ‘ఎండమావే’, ఈ ‘మాయలేడే’ పరిష్కారం అన్నట్లుగా పాలకవర్గాలు చెప్తున్నదే అసలైన దుర్మార్గం. ఒక బలహీనుడిని, ఒక బలవంతుడితో పోటీకి బరిలోకి దింపటం లాంటిది. అచ్చంగా మన పాలకులు చేస్తున్నదిదే! ‘91లో కాంగ్రెస్ హయాంలో మొదలై, ఆనక జనతాదళ్‌తో కొనసాగి, ఇప్పుడు వాజ్‌పేయి, చంద్రబాబులతో పరిపూర్తవుతున్న డంకెల్ డ్రాఫ్ట్ మొదలు గాట్ అటుపైన ప్రపంచ వాణిజ్య సంస్థ ఒప్పందాలు, దేశంలో సంస్కరణలు అన్నీ దేశ అభివృద్ధి కోసమే, ప్రజల కోసమే అని చెప్తూ, దేశంలోని పాలకులు సామ్రాజ్యవాదులకు దాసోహమై మన రైతాంగాన్ని ప్రపంచ వాణిజ్య సంస్థ రాటకు కట్టివేసి, ఎక్కువ మూలధనంతో, సబ్సిడీల ఆసరాతో, ఉన్నత సాంకేతిక పరిజ్ఞానంతో ఉత్పత్తి చేస్తున్న దేశాల రైతాంగంతో పోటీపడమని, బుద్ధిపూర్వకంగా అసమాన పోటీలోకి నెట్టారు. ఈ అసమాన పోటీలో మన రైతు గెలవటం కాదు. నిలవటం కూడా సాధ్యం కాదు. ఇంకా రేపు 2001 ఏప్రిల్ నుండి 1415 ఉత్పత్తులమీద దిగుమతుల పరిమాణం (క్వాంటిటీ) మీద ఆంక్షలు పూర్తిగా ఎత్తివేస్తూ, ఎంతైనా దిగుమతి చేయటానికి అవకాశం కల్పించిన నేపథ్యంలో, మరింతగా దిగుమతులు దేశ మార్కెట్‌ను ముంచెత్తనున్నాయి. పరిస్థితి మరింతగా విషమించనున్నది. ఇప్పటికే చక్కెర మార్కెట్‌లో 15 రూ॥లు వుంటే, బ్రిటన్ కేజీ 9 రూ॥లకే సరఫరా చేస్తానంటుంది. ప్రస్తుతం మార్కెట్‌లో పామాయిల్ కేజీ 23 రూ॥లు వుంటే, మలేషియా 18 రూ॥లకే సరఫరా చేస్తామంటున్నది. ఒక దానివెనక అన్ని వస్తువులు ఇలా చౌకగా సరఫరా చేసి, మన రైతాంగం చావుదెబ్బతినగా, మన మార్కెట్‌ని, మొత్తం మన వ్యవసాయ రంగాన్ని తమ గుప్పెట్లో పెట్టుకుని, బహుళజాతి సంస్థలు రేపు తమ ఇష్టం వచ్చినట్లు రేట్లు పెంచుకొంటాయి. ఇప్పుడు రాష్ట్రంలో, దేశంలో ఏర్పడిన రైతాంగ సంక్షోభం దాని తాలూకు పరిణామంలో భాగమే.

ఏ పంటకూ మార్కెట్ లేక, వ్యవసాయం కనీసం గిట్టుబాటుకాక, ఇప్పుడున్న సంక్షోభం మరింత ముదిరి రైతాంగం దివాళా తీయక తప్పదు. అయిన కాడికి పొలాలు అమ్ముకోవటమో, కారుచౌకగా ‘లీజ్’కు ఇవ్వటమో చేయక తప్పదు. అన్నిరకాల హంగులూ వుండి, పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టగలిగిన వాడే, ‘కార్పొరేట్ వ్యవసాయం’ చేయగలిగిన వాడే వ్యవసాయం చేయగలడు. రైతులు తమ పొలాల్లోనే కూలీలుగానో, మేస్త్రీలుగానో లేక వలస జీవులుగానో మారిపోక తప్పదు.

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ‘నూతన వ్యవసాయ విధానం’ పేరుతో ప్రకటిస్తున్న దాని అమలుకు రంగం సిద్ధం చేయటంలో భాగంగానే ఇప్పుడివన్నీ జరుగుతున్నాయి.

రాష్ట్రంలో ఆ క్రమాన్ని మరింత వేగవంతం చేస్తున్నాడు చంద్రబాబు. **వరిపంట వేయవద్దు-కరెంట్ లేదని, పత్తివేయవద్దు-నష్టాలు వస్తున్నాయని, వేరుశెనగవద్దు-తెగుళ్ళు సోకుతున్నాయని, మొక్కజొన్న వద్దు-మార్కెట్ లేదని చెప్తున్నాడు. పొగాకు అసలు వేయనే వేయవద్దు అని తీర్మానమే చేశాడు.**

కనీసం రబీలో ఇంత వరి వేసుకుని తిండిగింజలు పండించుకోవటానికి కూడా చంద్రబాబు ఒప్పుకోవటం లేదు. వరిపంటకు సరిపడా భూగర్భ జలాలున్నా కరెంట్ లేదు, అని తేగేసి చెబుతున్నాడు. ఏ పంట వేయాలి మరి? ఒక పాత్రికేయుడు రాసినట్లు

పొలాల్లో 'కంప్యూటర్ చిప్స్' పండే మార్గమేదైనా వుందా?

రాష్ట్ర రైతాంగానికి సహాయపడకపోగా, దిక్కుతోచని స్థితిలోకి నెట్టేస్తున్నాడు. తను రాష్ట్రంలో అమలు చేయబూనుకున్న వ్యవసాయ విధానానికి అనుగుణంగానే ఈ చర్యలు చేస్తున్నాడు.

## ఆత్మహత్యలు కాదు పరిష్కారం! ఆయుధాలు చేపట్టడమే మార్గం!!

ఆంధ్ర రాష్ట్ర రైతాంగం ఎదుర్కొంటున్న పరిస్థితే నేడు దేశమంతా అలుముకుంటుంది. ప్రతిగా, తమకు తోచిన పద్ధతిలో రైతాంగం తమ ప్రయోజనాల రక్షణ కొరకు, మనుగడ కొరకు ప్రతిఘటనా పోరాటం మొదలుపెట్టారు. కొబ్బరి పంటకు కేంద్రమైన కేరళ రాష్ట్రంలోని కోజికోడ్ జిల్లాలోని కొన్ని గ్రామాల ప్రజలు తమ కొబ్బరి పంటను, పరిశ్రమను రక్షించుకోవటానికి పామోలిన్ ఆయిల్‌ను బహిష్కరించాలని నిర్ణయించారు. ఇవాళ ఇది కొద్ది గ్రామాల నిర్ణయమే కావచ్చు. కానీ, తమ ప్రయోజనాలు కాపాడుకోవటానికి రైతాంగం మొదలుపెట్టిన ఈ ప్రతిఘటన నిస్సంశయంగా ఒక ఆశారేఖ.

ఇవాళ పంజాబ్‌లో రైతాంగం వద్ద ధాన్యం నాణ్యత సడలించి, వెంటనే కొనుగోలు చేస్తున్నారంటే, దానికి కారణం పంజాబ్‌లో రైతులు, ముఖ్యంగా హరిత విప్లవ కేంద్రాలుగా చెప్పబడే జిల్లాల్లోని రైతులు రైల్‌రోకో, రోడ్‌రోకోలకు దిగటం వల్లనే. పాలక వర్గాలు ఏంచెప్పినా, '80లలో పంజాబ్‌లో చెలరేగిన మిలిటెంట్ పోరాటానికి రైతాంగ సంక్షోభం చాలా కీలకమైంది అన్నది దృష్టిలో పెట్టుకున్నపుడు, ఇపుడు ఏర్పడుతున్న పరిస్థితులలో పంజాబ్‌లో మరోమారు ప్రజలు మిలిటెంట్‌గా కదలటం అనివార్యం.

కర్నాటకు చెందిన ప్రొఫెసర్ నంజుండస్వామి, ఉత్తరప్రదేశ్‌కి చెందిన తికాయత్ మొదలైనవాళ్ళు జాతీయ రైతు సమన్వయ కమిటీగా ఏర్పడి డబ్ల్యు.టి.ఒ. ఒప్పందానికి, ఇబ్బడిముబ్బడి దిగుమతులకు వ్యతిరేకంగా కార్యక్రమాలు చేపట్టారు. 2001, ఫిబ్రవరి 19న ముంబై రేవులోకి దిగుమతి అయ్యే వ్యవసాయ ఉత్పత్తులను అడ్డుకుని, సముద్రంలో కలిపేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక చేసి, అందుకు ప్రయత్నాల్లో వున్నారు. ఇవి రైతుల్ని ఇంకొంత ఆలోచింపజేసి పోరాటంలోకి నడిపిస్తాయి. ఆంధ్ర రాష్ట్ర రైతాంగం ముందు వున్నది కూడా పోరాట మార్గమే.

ఆత్మహత్యలు పరిష్కారాన్ని చూపవు. రైతాంగం నిరాశా, నిస్పృహలకు లోనయి ఆత్మహత్యలకు పాల్పడటం కాకుండా, తమని ఈ స్థితికి తీసుకొస్తున్న ప్రభుత్వంమీద, దాని విధానాలమీద కన్నెర్ర చేయాలి. 1857లో బద్దలైన ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామానికి మూల సమస్య, దేశ రైతాంగాన్ని బ్రిటీష్ సామ్రాజ్యవాదులు దోపిడీచేసి, దివాళా తీయించటమే. ఆ పోరాటంలో పాల్గొన్న వాళ్ళు ప్రధానంగా సిపాయి దుస్తుల్లో వున్న రైతులే! అటువంటి మహత్తర పోరాట వారసత్వం మనకుంది. దేశంలోని పాలకవర్గాలు, సామ్రాజ్యవాదులకు దాసోహం అని, సామ్రాజ్యవాద డేగలకు రైతాంగాన్ని ఆహారంగా వేస్తున్న నేటి పరిస్థితిలో, ఆనాటి పోరాట వారసత్వాన్ని కొనసాగించటమే చరిత్ర రైతాంగం ముందుంచుతున్న కర్తవ్యం.

అంతేకాదు రాష్ట్ర రైతాంగానికి అది మరింత కొట్టొచ్చినట్లుగా కనిపిస్తున్న వాస్తవం. సంస్కరణల అమలులో నూలుమందం వాసి కూడా వెసులుబాటు చూపకుండా, ఎన్ని అడ్డంకులు వచ్చినా సంస్కరణలు అమలుచేస్తానని చెప్పటమే కాకుండా, మొన్న రాష్ట్ర వ్యాప్తంగా పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించమని రాష్ట్ర ప్రజానీకం పెద్ద ఎత్తున ఆందోళనచేస్తే, కనీసం స్పందించకుండా తీవ్ర నిర్బంధం అమలు చేయటమే కాక, కాల్పులు జరిపించి ముగ్గురిని పొట్టన పెట్టుకున్నాడు చంద్రబాబు. తీవ్రవాద ఉద్యమమని ముద్ర వేశాడు. ప్రజలు ఏ సమస్యమీద నిరసన వ్యక్తం చేసినా అణచటానికి సిద్ధంగా వున్నాడు. అందువలన రైతాంగం ఇవాళ తమ మనుగడ కొరకై పోరాడటం ఎంత అవసరమో, ఆ పోరాటాన్ని మిలిటెంట్ రూపాల్లో కొనసాగించటం, ఆయుధాలు చేపట్టడం కూడా అంతే అవసరం. ❑

(30 వ పేజీ తరువాయి.....)

పిల్లలు ఈ బాంచ బ్రతుకులు తోటి బ్రతకటం ఎన్నాళ్ళు అని గ్రహించాడు. అందుకే విప్లవాన్ని కోరుకున్నాడు. విప్లవ అక్కున చేరాడు. ఒక్కడుగా గాక సంఘాన్ని ఏర్పరిచాడు. ఆ సంఘంలో చురుకైన పాత్ర వహించాడు. అక్షరం ముక్క రాకున్నా ప్రజల్ని కూడగట్టడానికి పాట యొక్క శక్తిని గుర్తించి పాటలు నేర్చుకున్నాడు. తన గొంతు ద్వారా ప్రజలకు పాటలు విన్పించాడు. చూసిన ప్రతిదాన్నీ నేర్చుకునే లక్షణం కల్గిన వాడు. సంఘం పద్ధతులు నేర్చుకోవడానికి దళం వెంట రోజుల తరబడి తిరిగి పద్ధతులు తెలుసుకున్నాడు. విప్లవకారుడు అనేవాడు అన్ని పనులు రావాలని, అన్నీ నేర్చుకోవాలని కోరుకునేవాడు. చూడటానికి వెనకబడ్డ అమాయకపు వ్యక్తిగా కన్పించినా ఆచరణలో మంచి పరిశీలనా శీలి నిత్యం కష్టాల మధ్యన సైతం పక్కనవున్న పదిమందిని నవ్వించే వాడు పార్టీ రాజకీయాలకు ఆకర్షితులైన ఈ కామ్రేడ్ ఒక్క సం॥ కాలంలోనే పూర్తికాలం రావడానికి పట్టుబట్టాడు. గ్రామాల్లోనే వుండాలని పార్టీ చెప్పితే కట్టుబడి వున్నాడు. తన కుటుంబం, పిల్లలు అనే స్వార్థం ఎరుగని త్యాగశీలి కామ్రేడ్ లక్ష్మీనారాయణ. తాను మిలటరీ యాక్షన్‌లో వెనుకాడని దీక్ష కల్గిన వాడు. ప్రజా వ్యతిరేకుల పనిపట్టడం అంటే తాను ముందువరసలో వుంటాననేవాడు. నిర్బంధం పెరిగి తన కోసం పోలీసుల వేట ప్రారంభమైంది. నిర్బంధాన్ని ధిక్కరించటానికి బత్తిబాంబులు పట్టుకొని తిరిగాడు. మే 30న, 2000 సం॥ మహబూబ్‌నగర్ జిల్లాలో తీవ్ర కరువు దుర్భిక్ష పరిస్థితి నెలకొని వందలాదిమంది పీడిత ప్రజలు ఆకలిచావులు చస్తుంటే కరవులో పాలకుల మొండి వైఖరికి నిరసనగా జిల్లాకమిటీ ఇచ్చిన బంద్ పిలుపును విజయవంతం చేయడానికి గ్రామాలలో కరపత్రాలు పంచి వస్తుండగా దొగల పోతెపల్లి గ్రామం ప్రక్కల పోలీసు స్పెషల్ బ్యాచీ ఎదురుపడి పట్టుకొని కాల్చిచంపి ఇర్వేన్ గ్రామంవద్ద పడవేశారు.

బొందిలో చివర ఊపిరి వున్నంత వరకు పార్టీ రహస్యాలు కాపాడిన కామ్రేడ్ లక్ష్మీనారాయణ సాదాసీదా వ్యక్తి అమరత్వానికి వెరవని సాహసవీరుడి మరణాన్ని అమరుడు కోరుకున్న ఆశయాలను మనం ముందుకు తీసుకపోవుటకు మనమందరం పునరంకితమవుదాం. తాను కోరుకున్న నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని మనం ముందుకు తీసుకుపోవడానికి భుజం భుజం కలిపి అమరుని బాటలో పయనిద్దాం. ❑

# కేంద్రకమిటీ నేతలు కా॥ శ్యాం, మహేష్, మురళీల పాశవిక హత్యలతో మొదలై జూలై 28-ఆగస్టు 3 అమరవీరుల సంస్మరణ వారం వరకు ఈస్ట్ డివిజన్ వ్యాప్తంగా విజయవంతమైన సంస్మరణ సభల క్యాంపెయిన్

ప్రజాయుద్ధనేతలు, కేంద్ర నాయకులు ఆంధ్ర విప్లవ ప్రజానీకం హృదయాల్లో చెరగని ముద్రలు వేసిన కామ్రేడ్స్ శ్యాం, మహేష్, మురళీల పాశవిక హత్యలకు వ్యతిరేకంగా గెరిల్లా దళాలు, ప్రజాసంఘాలు, ప్రజామిలీషియా, విప్లవ ప్రజానీకం రాష్ట్ర వ్యాప్తంగా చంద్రబాబు ప్రభుత్వ దమనకాండను నిరసిస్తూనే తమ ప్రియతమ నాయకులకు జోహార్లు అర్పించారు. నిత్య నిర్బంధకాండ మధ్యనే రాష్ట్ర ప్రజానీకం సాగిస్తున్న నిర్బంధ వ్యతిరేక పోరాటానికి దన్నుగా ఈస్ట్ డివిజన్ ప్రజలు నిలవడమేకాక డిసెంబర్, జనవరి నెలల్లో డివిజన్ వ్యాప్తంగా అమరుల సంస్మరణ సభలు నిర్వహించారు.

చంద్రబాబు ప్రభుత్వ దమననీతిని ప్రజాయుద్ధాన్ని పురోగమింప జేయడం ద్వారానే తిప్పికొట్టాలనే లక్ష్యంతో డివిజన్‌లో గెరిల్లా దళాలు జరిపిన ధారకొండ స్మార్ట్ సర్‌ప్రైజ్ ఎటాక్ శత్రు బలగాల మనోధైర్యాన్ని కకావికలు చేసింది. తమ ప్రియతమ నాయకుల హత్యలకు ప్రతీకారంగా బరిలోకి దూకి పోరులో నేలకొరిగిన వీర కిశోరాలు కామ్రేడ్స్ బాలక్రిష్ణ, సత్యనారాయణలకు డివిజన్ ప్రజలు తమ కన్నీటి నివాళులర్పించారు.

డిసెంబర్ నుండి మొదలుకొని అమరవీరుల సంస్మరణ సభలు జూలై 28 ఆగస్టు 3 వరకు (అమర వీరుల సంస్మరణవారం) నాటికి ఉన్నతస్థాయికి చేరుకుని గ్రామగ్రామాన విప్లవోత్తేజంతో విజయవంతంగా ముగిసాయి. శత్రుమూకలను సవాల్ చేస్తూ జరిగిన ఈ సభలు డివిజన్‌లో నానాటికి పెరుగుతున్న ప్రజల పోరాట పటిమకు నిదర్శనం.

**కొయ్యూరు అమరుల సంస్మరణ సభలు :**

విశాఖ జిల్లా, కోరుకొండ ఏరియాల్లో కేంద్ర నాయకుల అమరత్వాన్ని ఎత్తిపడుతూ సంస్మరణ సభలు జరిగాయి. గూడెం మండలం చెక్కరాయి గ్రామ పరిసరాల నుండి వచ్చిన 70 మందితో సభ జరిగింది. ఈ సభకు ఎ.ఆర్.సి.యస్. అధ్యక్షుడు అధ్యక్షత వహించాడు. రెండు నిముషాలు మౌనం పాటించి జోహార్లర్పిస్తూ సభ ప్రారంభమయింది. భారత పీడిత ప్రజల అత్యుత్తమ నాయకుల ఆశయం ముందుకు తీసుకుపోతామని శపథం చేస్తూ ఈ దారుణ మారణకాండను అందరూ మూకుమ్మడిగా ఎదుర్కోవాలని ప్రజలు ప్రతిజ్ఞ చేసారు.

చింతపల్లి మండలం గిల్లెలబంద పరిసర గ్రామాల నుంచి 80 మంది ప్రజలు కొయ్యూరు అమరుల సంస్మరణ సభను జరుపుకున్నారు.

ఒరిస్సా రాష్ట్రానికి చెందిన మల్కన్‌గిరి జిల్లా గుమ్మ బ్లాక్ పరిధిలోని దాగుడుపల్లిలో 150 మందితో, ధూళిపుటోలో 300 మందితో సంస్మరణ సభలు జరిగాయి.

ఎల్లవరం ఏరియాలో (తూర్పు గోదావరి, విశాఖ జిల్లాల పరిధి) ఎన్‌కౌంటర్‌ను నిరసిస్తూ, ప్రియతమ నాయకులకు జోహార్లు చెబుతూ పోస్టర్స్, బ్యానర్స్ ద్వారా విస్తృతంగా ప్రచారం చేసారు.

టీటిపిట్ట గంగవరంలో జరిగిన సంస్మరణసభకు 150 మంది స్త్రీ, పురుషులు హాజరయ్యారు. కాగడాలతో వూరేగింపు జరిపిన సంస్మరణ సభ 3 గంటల పాటు శత్రు నిర్బంధాన్ని గేలిచేస్తూ సాగింది. ఎర్రగొండ గ్రామంలో కాగడాల వూరేగింపుతో 60 మందితో సభ జరిగింది. ఇందులో ఎల్లవరం రెగ్యులర్ గెరిల్లా దళం కూడా పాల్గొంది. ఈ సభల్లో ప్రజలు బరువెక్కిన హృదయాలతో ప్రియతమ నాయకులకు పేరుపేరునా జోహార్లు చెప్పారు.

ఎండకోట గ్రామంలో 30 మంది, మర్రిపాకలలో 100 మంది ప్రజలు తమకుతాముగా సంస్మరణ సభలను జరుపుకున్నారు. ఒక క్యాంపులో వున్న గెరిల్లాలు తమ ప్రియతమ నాయకుల మృతికి స్మృత్యంజలి ఘటించారు. అశ్రుధారలతో మిళితం చేస్తూ స్మృతి గీతాలు పాడుతూ జోహార్లర్పించారు.

**ధారకొండ దాడిలో (ఫిబ్రవరి 18న) శత్రు తూటాలకు బలైన కా॥ బాలక్రిష్ణ (నవీన్), శ్రీధర్ (సత్యనారాయణ)ల సంస్మరణ సభలు**

విశాఖజిల్లా కొయ్యూరు మండలం, నాగులకొండ ఏరియాలో ఏ.పి.ఆర్. హైస్కూల్, కాలేజీ విద్యార్థులు 70 మంది కా॥ కొండబాబు అధ్యక్షతన మార్చి 23న జరుపుకున్నారు. కా॥ శ్రీను జెండాను ఆవిష్కరించిన అనంతరం సుత్తీకొడవలి పాట, రెండు నిముషాల మౌనం తదనంతరం 'జోహార్లు జోహార్లు' పాట పాడి దిక్కులు పిక్కటిల్లే నినాదాలతో అమరులకు జోహార్లు అర్పించారు. నేటి పరిస్థితుల్లో సామ్రాజ్యవాద విధానాలకు బలైపోతున్న విద్యా వ్యవస్థ దుస్థితిని మాట్లాడుతూ ఈ పరిస్థితి మార్పుకై పోరాడిన ఏ.ఐ.ఆర్.ఎస్.ఎఫ్. నాయకుడు నవీన్, స్థానిక విద్యార్థి ఉద్యమ బాధ్యుడు శ్రీధర్‌లను సంస్మరించారు.

ఇదే మండలంలో 6 గ్రామాల ప్రజలు తమ ప్రియతమ నేతల స్మృత్యర్థం రాళ్ళతో స్థూపాన్ని నిర్మించి అమరులకు పేరుపేరునా నివాళులర్పించారు. ఇదే జిల్లా నాతవరం మండలంలోని పాత సిరిపురం, కొత్త సిరిపురం, బవుడికలొద్ది ప్రజానీకం కా॥ చిన్నబ్బాయి అధ్యక్షతన సభను నిర్వహించుకున్నారు. అమరుల స్మృత్యర్థం అప్పటికప్పుడు ఎర్రగడ్డలతో స్థూపాన్ని నిర్మించి అమరులకు జోహార్లు అర్పించారు. ఇదే విధంగా తూర్పు గోదావరి జిల్లా కోటనందూరు మండలాల్లోని సార్లంక, దబ్బాది, రాజవొమ్మంగి మండలంలోని లోదొడ్డి పాకలి-గ్రామాల్లో తాత్కాలిక స్థూపాలను నిర్మించి అమరులకు జోహార్లు చెప్పారు. సభలో వక్తలు ప్రభుత్వ నిర్బంధాన్ని, మోసపూరిత ఎత్తుగడలైన సంస్కరణలను తిప్పి కొట్టాలని రోజురోజుకు పోరాట పటిమను పెంచుకోమని మాట్లాడారు. తమకు చిరపరిచితుడైన కా॥ శ్రీధర్ జ్ఞాపకాలను బాధాతప్త హృదయాలతో గుర్తు చేసుకున్నారు.

విశాఖ జిల్లాలోని కోరుకొండ ఎల్.జి.ఎస్. ఏరియాలో ప్రజలు మార్చి, ఏప్రిల్ నెలల్లో ధారకొండ అమరుల సంస్మరణ సభలు జరుపుకున్నారు.

గూడెం మండలం, చెక్కరాయి, తడకపల్లిలో జరిగిన సభలకు 60 మంది చొప్పున హాజరయి 2 నిముషాలు మౌనం పాటించి ప్రియతమ నాయకులను స్మరించుకున్నారు. ధారకొండలో కామ్రేడ్స్ చూపిన చొరవ, పట్టుదల, అమరత్వం అక్కడి విజయానికి కారణమని, అమరుల ఆశయసాధనకై ప్రజాయుద్ధాన్ని తీవ్రతరం చేయాలని ప్రతినబూనారు.

చింతపల్లి మండలం బురదమామిడిలో 100 మందితో సభ జరిగింది. శత్రువును దెబ్బతీయటంలో చొరవను ప్రదర్శించిన వీరులను వక్తలు ఎత్తిపట్టారు.

ఒరిస్సా రాష్ట్రంలోని మల్కన్‌గిరి జిల్లా గుమ్మ బ్లాక్‌కు చెందిన దాగుడుపల్లి గ్రామంలో స్థూపం నిర్మించి సుమారు పది గ్రామాల నుండి వచ్చిన 350 మందితో గ్రామం నుండి స్థూపం వున్నచోటికి ఊరేగింపు నిర్వహించారు. అనంతరం స్థూపాన్ని ఏ.ఆర్.సి.యస్. సభ్యుడు ఆవిష్కరించగా దిక్కులు పిక్కటిల్లే నినాదాలతో సభ విప్లవోత్తేజంతో జరిగింది. ప్రభుత్వ ఫాసిస్టు దమనకాండను వీరోచితంగా ఎదుర్కోవాలని ఆ బాటలో ముందుకు పోయిన వీర కిశోరాలే మనకు ఆదర్శమని సభ ఎలుగెత్తి చాటింది. బూటకపు ఎన్‌కౌంటర్లను ప్రజలు ప్రతిఘటించాలని వక్తలు మాట్లాడారు. అమరుల స్మృత్యర్థం స్థూపాలు నిర్మించుకోవాలని, వాటిని సాయుధంగా కాపాడుకోవాలని సభ ప్రతినబూనింది.

విశాఖ జిల్లా కొయ్యూరు మండలం ఎల్లవరం ఏరియాలో గ్రామ గ్రామాన ధారకొండ అమరుల సంస్మరణ సభలు జరుపుకున్నారు. రేవులకోట గ్రామంలో 200 మంది, గంగవరం, గొల్లబందలలో 170 మంది, నీలవరంలో 100 మంది, మర్రిపాకల గ్రామంలో 200 మంది, తీగలమెట్ట గ్రామంలో 100 మంది, దళం కలిసి ఈ సభలు నిర్వహించారు.

ఇదే ప్రాంతంలో ఎండకోట, గొందికోట, నక్కలమెట్ట, ఈదులబంద, సంగం వలస మొత్తం 5 గ్రామాల ప్రజలు, స్త్రీలు, పురుషులు, పిల్లలు కలిసి 200 మందితో పగలు ఎర్రజెండాలు, బ్యానర్లతో వూరేగింపు చేసుకుంటూ అడవులు, కొండలు పిక్కటిల్లే ధ్వనులతో, విప్లవ నినాదాలతో, పాటలతో జెండా ఎగరేసి అమరులను స్మరించుకుంటూ 2 నిముషాల మౌనం పాటించారు. తమకు సుపరిచితుడయిన కా॥ శ్రీధర్ కష్టించేతత్వాన్ని, అనారోగ్య సమయంలో ఆప్తుడుగా ఆదుకోవడాన్ని, అరటిపండు వలిచినట్లుగా రాజకీయాలు బోధించే తీరును, శత్రుదాడిలో పులిపిల్లలా గర్జించిన వైనాన్ని తలచుకుని కంటనీరు పెట్టారు. దాడికి ప్రతీకారం తీర్చుకుంటామని గ్రామ గ్రామాన యువతీయువకులు ప్రతిజ్ఞలు చేసారు.

### అమరవీరుల సంస్మరణ వారం (జూలై 28-ఆగస్టు 3)

డివిజన్ వ్యాప్తంగా అమరవీరుల సంస్మరణ వారం 2000 జూలై 28 నుండి ఆగస్టు 3 వరకు అత్యంత విప్లవకర వాతావరణంలో ఒక రాజకీయ కార్యక్రమంగా కొనసాగింది. సభలను జరుగనివ్వమని మేకపోతు గాంభీర్యాలు పలికిన పోలీసు అధికారులను గేలిచేస్తూ నిత్య నిర్బంధాన్ని సాయుధంగా తిప్పికొట్టడానికి సంసిద్ధమవుతూనే రహస్యంగా, బహిరంగంగా కూడా సంస్మరణ సభలు జరిగాయి. గత కొద్ది సం॥లుగా తమ బిడ్డల స్మృతి చిహ్నాలు తమ కడుపుల్లో దాచుకుంటూ అడవుల్లో రహస్యంగా నిర్మించుకున్న ప్రజానీకం ఈసారి రోడ్లపై, కూడళ్ళలో స్థూప నిర్మాణాలకు సంసిద్ధమయ్యారు.

అన్నలు అడవుల్లో కాదు, మా గుండెల్లో వున్నారు. మా గూడాల్లో చనిపోయారు. మా కళ్ళముందే నిరంతరం సంచరించిన మా బిడ్డల స్మృతిచిహ్నం మా కళ్ళముందే వుండాలని పట్టుబట్టి పెద్దలనెదిరించి, ప్రభుత్వపు నిషేధాలను మడతపెట్టి ప్రక్కనబెట్టి గ్రామాల్లో స్థూపాలు కట్టారు. డివిజన్ వ్యాప్తంగా 8 ప్రాంతాల్లో పరిసర గ్రామాల ప్రజలు సుమారు 10 నుండి 15 మంది కల్సి (ఒక్కొక్క దగ్గర) స్థూప నిర్మాణ కమిటీలుగా ఏర్పడి చందాలు వసూలుచేసి 40,000/- ఖర్చుతో నిర్మించుకున్నారు. సుమారు 1000 మంది ప్రజల శ్రమదానంతో వందలాది మంది యువకుల పహారాల మధ్య ఇవి నిర్మించబడ్డాయి. డివిజన్ వ్యాప్తంగా కేంద్రకమిటీ నాయకుల పేరున తీసిన పోస్టర్స్ 2000, ధారకొండ పోస్టర్స్ 2000 పంచారు. సుమారు 8,000 స్టిక్కర్లు గ్రామగ్రామాన అతికించారు. వందలాది బ్యానర్స్ 5,000 కరపత్రాలు ప,చారు. కానీ ఈ ప్రాంతాలో జూలై ఒకటి నుండి మొదలైన ఈ ప్రచార కార్యక్రమాలు శత్రుగుండెల్లో రైళ్ళు పరుగెత్తించాయి. వాల్ రైటింగ్స్, తాత్కాలిక స్థూప నిర్మాణాలు విరివిగా జరిగాయి.

విశాఖ ఏరియా కమిటీ పరిధిలోని కోరుకొండ ఎల్.జి.యస్. ఏరియా గూడెం మండలం కాకరపాడులో స్థూప నిర్మాణం జరిగింది. గ్రామం నుండి ప్రజలు రెండు వరుసల్లో నిలబడి కవాతు చేస్తూ నినాదాలతో, పాటలతో స్థూపం దగ్గరకు చేరుకున్నారు. ఈ సభకు ఆదివాసీ రైతుకూలీ సంఘం నాయకుడు అధ్యక్షత వహించగా ఏ.వి.యం.యస్. సభ్యురాలు జెండా ఆవిష్కరించింది. 200 మందితో జరిగిన ఈ సభ విప్లవకర వాతావరణంలో సృజనాత్మకంగా జరిగింది. ఇదే సందర్భంగా ఏరియాలోని గొందిపల్లి, గొడ్డుచింత, డేరాలబంద, సింబాల, మునగరాపల్లి, కొడిసెంగి గ్రామాల్లో అలాగే ఒరిస్సా రాష్ట్రంలోని గుమ్మ బ్లాక్ ఏరియాలో బంగురుపాడు, టేక్‌పాదర్, బడియగూడ పలగరేవు, తివ్వారం, మాలిగూడ, దిగుడుపల్లి తదితర గ్రామాల్లో ప్రజలు అమరుల స్థూపాలు నిర్మించామని మౌనం పాటించి సంస్మరణ సభలు జరిగాయి. మొత్తంగా ఇందులో 1500 మందికి పైగా ప్రజలు పాల్గొన్నారు.

విశాఖ జిల్లా తాండవ ఎల్.జి.ఎస్. పరిధిలో జూలై 28 కార్యక్రమంకు ముందే యువతీయువకుల క్యాంపెయిన్ టీములుగా ఏర్పడి విస్తృత ప్రచారం చేసారు. ఒక్కొక్క టీంలో ముగ్గురు చొప్పున పురుషుల టీంలు 4 తిరిగాయి. 5 గురితో కూడిన మహిళా టీం ఒకరోజు తిరిగింది. మొత్తం 15 గ్రామాలు యువతీయువకుల క్యాంపెయిన్ ఉధృతంగా నడిచింది.

ఏరియాలో సిమెంట్‌తో, ప్రజల శ్రమదానంతో 4 స్థూపాలు కట్టుకున్నారు. కొయ్యూరు మండలం కునుకూరు గ్రామంలో 400 మంది పురుషులు, 200 మంది మహిళలు మొత్తం 600 మందితో స్థూపావిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా జె.ఎస్.ఎం. సాయుధ

(తరువాయి 29వ పేజీలో......)

# వస్తుగత భౌతిక సూత్రాలకు

## చియోనన్ కౌంటీ పార్టీకమిటీన పరిశీలన

పచ్చ సముద్రం తీరప్రాంతం షేన్‌టంగ్ రాష్ట్రంలోని చియోనన్ కౌంటీ (జిల్లా) ఒకప్పుడు అల్ప వ్యవసాయోత్పత్తిని అందిస్తూ వుండేది, అలాంటిది అదిప్పుడు పెనుమార్పులకి గురైంది. ఇప్పుడక్కడ వ్యవసాయోత్పత్తి చాలా చురుగ్గా మెరుగ్గా పెరుగుతోంది. దీనికితోడు గత సంవత్సరం అక్కడ బాగా పంటలు పండాయి. ఇందుకు గల ఒక ముఖ్య కారణం అల్లా ఏమంటే-చైనా కమ్యూనిస్టు పార్టీ చియోనిన్ కమిటీ కౌంటీలోని వ్యవసాయోత్పత్తికంతటికీ బాధ్యత వహిస్తూ, మార్క్సిజం-లెనినిజం-మావో ఆలోచనా విధానం అధ్యయనం అన్వయింపులకు మరింతగా కృషిచేస్తూ వస్తుగత సూత్రాలను ఆకళింపు చేసుకోడానికి అలానే అధ్యయనం పరిశోధన అనే వాటికి అధిక ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తూ రావడమేనని చెప్పాలి!

### 'ఇది ఆమోదనీయమే, అనుసరణీయమే' అనే తీరులో పోతే ఫలితాలు రావు

కౌంటీ పార్టీ కమిటీ కార్యదర్శి కామ్రేడ్ చింగ్ చింగ్ టేహ్ పదేపదే ఏం చెబుతూ వచ్చాడంటే-మనం ఏ పని చేసినా అందులో విషయగ్రహణకి సంబంధించిన రెండు భిన్న దృక్పథాలు వుంటుంటాయనేది విస్మరించరాదు. ఒకటి ఏమిటంటే 'ఫరవాలేదు ఇది ఆమోదమే, అనుసరణీయమే' అనుకుంటూ ఆత్మాశ్రయ ధోరణితో వస్తుగతాంశాలని పరిశీలించే తీరు, ఇక రెండోది ఏమంటే-వస్తుగత వాస్తవ స్థితి నుంచి ప్రారంభించి వస్తుగత సూత్రాల ప్రకారంగా పనులు నిర్వహించడం అనేది. ఈ రెండు దృక్పథాల మధ్య నుండే తేడాని గమనించడంలో విఫలమైతే-మనం మన కార్యాలను చక్కగా నిర్వహించజాలం.

చియోనన్ కౌంటీ చిలగడదుంపలని హెచ్చుగా పండిస్తూ వుంటుంది, గడచిన ఏప్రిల్ ప్రారంభంలో ఈ కౌంటీలో చిలగడదుంపలు నాటిన వెంటనే ఆ ప్రాంతాన్ని ఒక మంచుతుఫాన్ తాకింది, ఉష్ణోగ్రత బాగా పడిపోయింది, అప్పుడు ఉత్పత్తి క్షేత్రంలోని ఒకానొక పొలాన్ని పరిశీలించిన చిహ్‌చింగ్-టేహ్ నాటిన చాలా చిలగడ దుంపల పైభాగాలు మంచుతో కప్పబడడాన్ని గమనించాడు. ఆ రకంగా అవి బాగా మంచుతాకిడికి గురై దెబ్బతిన్న కారణంగా అవింకా వేళ్లూనుకోజాలవని మొలకెత్తజాలవని భావించాడు. కనుక ఆ రకంగా పాడైన దుంపలనన్నింటినీ తవ్వి బయటకి తీసేసి వాటి స్థానే కొత్త దుంపలని నాటాలని సలహా ఇస్తూ కౌంటీ పార్టీ కమిటీ ఒక ఉత్తర్వు జారీ చేయాలని భావించాడు.

అయితే తన ప్రతిపాదనపై తనకే తగినంత స్పష్టత లేని కారణంగా తీరా అలాంటి ప్రతిపాదన చేసిన తరువాత కొంత అంతర్మథనంలో పడ్డాడు చిహ్ చింగ్ టేహ్. మంచుకి దెబ్బతిన్న దుంపల్ని అలాగే వదిలేస్తే అవి సైతం మొలకెత్తక పోతాయా? వాటిని తవ్వి తీసేసి వాటి స్థానంలో కొత్తవి నాటితే మాత్రం అకాలంలో నాటినందున అవి మాత్రం మొలకెత్తుతాయా? మంచు తాకిడికి గురైన పదివేల ఎకరాలలోని దుంపల్ని తొలగించి కొత్తవి నాటాలంటే అంత భారీ మొత్తంలో దుంపలు సమకూర్చడం సాధ్యమా? ఈ ప్రశ్నలు సందేహాలతో అతడు సతమతమై ఎటూ తేల్చుకోలేక పోయాడు.

**''నీవు ఎదురైన సమస్యని పరిష్కరించ లేవు కదూ? సరే. కాస్త కుదురుగా కూర్చొని ప్రస్తుత వాస్తవ స్థితిని దాని చరిత్రని నిదానంగా అవలోకించు, పరిశోధించు. బుర్రలేని వాడు మాత్రమే వాడికి వాడుగాను, ఇంకొందరితో కలిసి కూడా ఎలాంటి పరిశోధనకీ పూనుకోకుండానే 'పరిష్కారాన్ని కనుగొనడానికి' లేక ఒక 'ఉపాయాన్ని కనుగొనడానికి' ఊరకే బుర్ర చించుకు కూర్చుంటాడు. కానీ ఈ తీరు ఎలాంటి పరిష్కారాన్ని అందివ్వజాలదని, ఎలాంటి ఉపాయాన్ని అందించ జాలదని నొక్కి చెప్పాల్సి వుంటుంది''**
పరిశీలన, అధ్యయనాలకి సంబంధించి ఛైర్మన్ మావో చేసిన ఇలాంటి బోధనలు చిహ్ చింగ్ టేహ్‌కి స్ఫూర్తి నివ్వగా అతడు తీవ్రమైన చలిని ఖాతరు చేయకుండా తగిన సలహా కోసం బంగాళాదుంపలని సాగుచేసే రైతుల మధ్యకి పోయాడు.

దశాబ్దాల నుంచి చిలగడదుంపల్ని పండించడంలో తగిన అనుభవాన్ని కలిగుండే టుంగెహియావా బ్రిగేడ్ శాఖ పార్టీ కార్యదర్శి అయిన లీఫెంగ్‌స్షెన్ నుంచి అతడు మంచి సమాచారాన్ని గ్రహించాడు. గతంలో ఒక ఏప్రిల్ ప్రారంభంలో దుంపలు నాటడం అయిన వెంటనే పెద్ద మంచుతుఫాన్ తాకింది, పర్యవసానంగా మూడవవంతు దుంపలు మంచుతాకిడికి గురయ్యాయి. కానీ, రైతులు వాటిని తొలగించి కొత్త దుంపలు నాటలేదు. కొంతకాలం ఎండలు కాచిన తరువాత, మంచు తాకిడికి గురైన దుంపల అడుగు భాగాలు మంచుతాకిడికి గురికాకుండా మిగిలున్న కారణంగా అవి చురుగ్గా వేళ్లూనుకొని మొలకెత్తడం ప్రారంభించాయి. ఆ రకంగా వారు ఆ సంవత్సరపు వర్షాకాలంలో అకాలంగానే పుష్కలంగా మరో పంటను పొందారు.

పునాది రంగంలోని కార్యకర్తల ఈ వాస్తవానుభవం అనేది చిహ్ చింగ్ టేహ్‌కి కళ్లు తెరిపించింది. ఒక రకమైన యధాలాప ధోరణిలో కొట్టుకుపోయి స్వీయాత్మక వైఖరితో కూడిన తప్పిదానికి పాల్పడినట్టుగా అతడు గ్రహించాడు. కనుక తక్షణంగా అతడు తన ప్రతిపాదనను ఉపసంహరించుకున్నాడు. మంచుతాకిడికి గురైన దుంపలు ఆ తరువాత మొలకెత్తి మంచి పంటనే ఇచ్చాయి.

### మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పని జరగాలి

అధ్యయనం, పరిశీలనల నుంచే సమస్యా పరిష్కారాలనేవి ఆవిర్భవిస్తాయి. పరిస్థితులు భిన్నంగా వుంటే వాటి పరిష్కారాలు సైతం భిన్నంగానే వుంటాయి. పరిస్థితులు మారినా మనం కేవలం మన గత అనుభవానికే అంటి పెట్టుకొని వుంటూ పాత మూసలోనే పనిచేసుకుపోతే, మనం చిక్కుల్లో పడక తప్పదు.

చియోనాన్ కౌంటీలో తీరం పొడవునా చిన్న చిన్న కాల్వలు చాలానే వున్నాయి, కనుక తుఫాన్ సమయాల్లో కురిసే నీటిని పట్టి వుంచుతూ సముద్రపు ఒడ్డున భూకమతాలను ఏర్పరచి సాగుచేయ

# అనుగుణంగా వ్యవహరించండి!

## అధ్యయనాలను పట్టువిడవక కొనసాగించిన తీరు

సంకల్పించారు. ఇందుకుగాను నిర్మించ తలపెట్టిన హాంగ్‌టావో ఆనకట్ట నిర్మాణపు బాధ్యుడు (ఇన్‌ఛార్జ్) అయిన కౌంటీ పార్టీ స్థాయీ సంఘం సభ్యుడైన లీషెంగ్ యెహ్ ఆనకట్ట నిర్మాణం కానున్న ప్రాంతంలో నివసించే తలపండిన రైతులతోనూ అక్కడి మత్స్యకారులతోనూ కలిసి వారి మధ్యనుంటూ పరిశీలన జరిపాడు. వాన రాకడ పోకడలు సముద్రపు ఆటుపోట్లకి సంబంధించిన సూత్రాల్ని తెలుసున్న వ్యక్తిగా ఆనకట్ట నిర్మాణానికి సంబంధించిన ఒక ప్రణాళికని రూపొందించి దాన్ని చర్చించి మార్చడానికి ప్రజల్ని కదిలించాడు. ఆ రకంగా చివరిగా ఖరారైన ప్రణాళిక పరిస్థితులకనుగుణంగా సరిపోయి వుండటంతో దాని పని సక్రమంగా పూర్తయింది. సముద్ర ప్రాంతంలోని అవసర ప్రాంతాన్ని ఇసుక కట్టలతో నింపి లక్ష్యంగా పెట్టుకున్న ఆనకట్టని 15 దినాలలోనే పూర్తి చేయడమైంది.

ఇదే లీషెంగ్ యెహ 1971లో ఇంకో ప్రాజెక్టుకి కూడా ఇన్‌ఛార్జ్‌గా పనిచేసాడు. హువాంగ్ టావోలో గడించిన అనుభవంతో ఈసారి పెద్ద పరిశీలనతో పనిలేకుండానే హువాంగ్‌టావ్ తరహాలోనే ఇక్కడ సైతం ఆనకట్ట నిర్మాణం జరిపేయవచ్చని తేలికగా భావించాడు. పర్యవసానంగా, ఆనకట్ట నిర్మాణ క్రమంలో అనేక సమస్యలు తలెత్తడం ప్రారంభమైంది. ఆనకట్టని అనుసంధానించే కీలక దశలో బలమైన ఒత్తిడితో కూడిన సముద్ర కెరటాల నీరు ఆనకట్ట మధ్య భాగాన్ని తాకడంతో ఆనకట్టకి ప్రమాదం ఏర్పడింది. ఈ సముద్రపు నీటిని నిలువరించడానికి ఉపయోగించిన వేలాది ఇసుక గడ్డి బస్తాలు ఎందుకూ కొరగాకుండా నీట కొట్టుకు పోయాయి, 200 మీటర్ల దూరంకి అవి నెట్టివేయబడ్డాయి, పర్యవసానంగా ఆనకట్ట మధ్యస్థ భాగం మూడు మీటర్ల లోతుకి దిగబడిపోయింది. ఆ రకంగా ఆనకట్ట అనుసంధాన ప్రక్రియ విఫలమైంది.

హువాంగ్ టావోలో ఆచరణలో సరైనదిగా రుజువైన ప్రణాళిక ఇక్కడికొచ్చేటప్పటికి ఎందుకు అమలు కాలేదు? ఎందుకు అయోగ్యం అయిపోయింది? ఈ ప్రశ్నలకు సరైన సమాధానాలు తెలుసుకోడానికి ఆనకట్ట నిర్మాణ బాధ్యతను చేపట్టిన లీషెంగ్‌యెహ్ తదితరులు ఆ ప్రాంతపు ప్రజల మధ్యకి పోయి పరిశీలన జరిపారు. ఫలితంగా వారు తెలుసుకొన్న సమాచారం ఏమంటే; చియావో చౌ అఖాతానికి నైరుతీ దిశగా వుంటూ చుట్టూ పర్వతాలతో ఆవరించబడిన ప్రాంతంలో హువాంగ్‌టావో వుంది, కనుక అక్కడ సముద్రపు పోటు తక్కువ, సముద్రం కూడా ప్రశాంతంగా వుంటుంది. కానీ ప్రస్తుతం నిర్మాణం తలపెట్టిన ఆనకట్ట పచ్చ సముద్రంకి అభిముఖంగా వుంటూన్న కారణంగా అక్కడ నీరు చాలా లోతుగాను వడిగానూ వుంటుంది. కనుక అక్కడ బలమైన గాలి వీస్తే, సముద్ర కెరటాలు సుమారు మూడు మీటర్లు పైగా ఎగసిపడుతుంటాయి. కనుక హువాంగ్ టావో ఆనకట్టకి విజయవంతంగా వర్తింపు అయిన ప్రణాళిక ఇక్కడ పరిస్థితుల భిన్నత్వం రీత్యా వర్తింపు కాలేదు. కనుక భిన్న పరిస్థితుల్లో భిన్నత్వాన్ని పరిగణనలోకి తీసుకోకుండా పాత ప్రణాళికనే అన్వయించ ప్రయత్నిస్తే అలాంటి ప్రయత్నం సహజంగానే విఫలం కాక తప్పదు. ఏమంటే వాస్తవ పరిస్థితులకనుగుణంగా అంటే మారిన పరిస్థితుల కనుగుణంగా చేపట్టిన ప్రణాళిక కాదు గనుకే ఇలా జరిగింది.

ఇక అప్పుడు కౌంటీ పార్టీ కమిటీ, పెద్ద ఎత్తున సేకరించిన వాస్తవ సమాచారం ప్రాతిపదికగా మూల ప్రణాళికను మార్చడానికి ఒక సమావేశాన్ని ఏర్పరచింది. ఇకా తరువాత 7000 మంది రైతులు ఆనకట్ట నిర్మాణపు పనిలో పాలుపంచుకుని చేస్తూ కష్టభూయిష్ట పరిస్థితులనెదిరిస్తూ చేసిన కృషితో అద్భుతమైన ఈ ఆనకట్ట పూర్తయింది. అది ఇప్పుడు సముద్రపు అలల తాకిడికి తట్టుకోగలుగుతూ కొత్తగా సాగులోకి తెచ్చిన 10వేల ఎకరాల వ్యవసాయ భూమిని పరిరక్షించ గలుగుతోంది.

### విషయాల్ని, అంశాల మధ్యనుండే అంతఃసంబంధాలని గ్రహించాల్సి వుంటుంది

వస్తుగతాంశాలు అనేవి పరస్పరంగా అంతఃసంబంధాలతో కూడుకుని వుంటాయి. కనుక వస్తుగత భౌతిక నియమాలకనుగణంగా నడుచుకోవాలంటే మనం ఆయా అంశాల మధ్యనుండే అంతఃసంబంధాలను గ్రహించాల్సి వుంటుంది, ఆ తీరులో ఏకపక్ష దృష్టిదోషం నుంచి మనల్ని మనం కాపాడుకోవాల్సి వుంటుంది.

మూడు సంవత్సరాల క్రితం, కౌంటీ పార్టీ కమిటీ వ్యవసాయ పెట్టుబడి సమీకరణ కోసం ఒక సమగ్ర ప్రణాళికను రూపొందించింది. అది చర్చకు వచ్చినప్పుడు, దానిపై కమిటీ సభ్యుల మధ్య భిన్నాభిప్రాయాలు తలెత్తాయి. కొంతమంది సభ్యులు ప్రాజెక్టుకి సంబంధించిన నీటి సంరక్షణ నీటి యాజమాన్య వ్యవస్థల రూపకల్పనలపై తొలిగా దృష్టి పెట్టాలని భావించారు, మిగతా సభ్యులు నేలని బాగుపరచటం, చదును చేయడాలపై పని ప్రారంభించాలని అభిప్రాయ పడ్డారు, కాగా మరికొందరు సభ్యులైతే మట్టికోతని అరికట్టేందుకుగాను అడవి పెంపకంకి ప్రథమ ప్రాధాన్యతనివ్వాలని అభిప్రాయపడ్డారు. ఈ అన్ని వాదనలు కొన్ని కొన్ని వాస్తవాలపై ఆధారపడి వున్నవే అయినందువలన తీవ్రమైన చర్చలు రెండు రోజులపాటు సాగిన తరువాత సైతం ఒక ఉమ్మడి అంగీకారం అవగాహన అనేవి కుదరలేదు. ఇక చివరిగా పార్టీ కార్యదర్శి చిహ్ చింగ్ టెహ్ ఏమన్నాడంటే ''సరే! మనమిప్పుడు పరిశీలన నిమిత్తం మన పార్టీ పునాది యూనిట్లలోకి వెళదాం''.

నీటి నిల్వకి, నీటి యాజమాన్యానికి సంబంధించి అనేక కార్యక్రమాలు చేపట్టబడిన వాంగ్‌తాయ్ కమ్యూన్ వద్దకి పార్టీ డిప్యూటీ కార్యదర్శి షెంగ్ యంగ్ వెళ్లాడు. ఈ కమ్యూన్‌లో ఈ పనులు దశాబ్దాల నుంచే కొనసాగుతూ వచ్చాయి, కనుక అక్కడ పంట దిగుబడి మిగతా కమ్యూన్లకంటే హెచ్చుగా వుండేది. కానీ, 1969ల నాటి నుంచి మాత్రం అక్కడి పంట దిగుబడి చాలా నెమ్మది

నెమ్మదిగా తగ్గనారంభించింది. ఇందుకు ఒక కారణం ఏమంటే వారక్కడ నీటి నిల్వకే ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ భూమి చదును చేసే కార్యక్రమాల్ని అశ్రద్ధ చేయడం, నిర్లక్ష్యం చేయడం. కొన్నిచోట్ల భూమార్గం నుంచే నీరు పారుతుండినా కూడా దాన్ని పొలాలకి మళ్లించకుండా వుంచేసారు.

హైచింగ్ కమ్యూన్ ఒక దుర్భిక్ష ప్రాంతం, అక్కడ ఉన్న మేరకి నీరు నిరుపయోగంగా వుండటం, ఉధృతమైన గాలులు, ఇసుక తుఫానులు నిత్యకృత్యం, పైగా అదంతా చౌడు భూమి. ఈ అననుకూల అంశాలన్నింటితో తలపడి పోరాడ్డానికి, గాలి, ఇసుక తుఫాన్‌ల హాని నుంచి రక్షించడానికి, అడవుల పెంపకం కార్యక్రమాన్ని ముందుగా చేపట్టారు. కానీ చౌడు భూమి, దుర్భిక్షాల సమస్య అలానే అపరిష్కృతంగా మిగిలుండి పోయాయి. ఇక ఆ తరువాత నీటిని ఆదాచేసి నిల్వచేసే కార్యక్రమాలు చేపట్టబడ్డాయి, కానీ అవి పెద్దగా ఫలితాలనివ్వలేదు, కారణం అక్కడ నేల చదునుచేసి లేకపోవడమే! ఈ పాఠాలు తెలుసుకున్న తరువాత, తమ అనుభవాలను మదింపు చేసుకున్న తరువాత, ఆ ప్రాంతంలోని కొండల్ని, నీటి మార్గాల్ని, భూమిని అవసరమైన మార్పులకి గురి చేయాలని, చెట్లని నాటాలని నిర్ణయిస్తూ ఈ పనులు మరింత సమగ్రంగా అమలుచేయ నారంభించారు. ఇలా కొన్ని సంవత్సరాల కష్టతరమైన కృషి తరువాత, అప్పటికి సాపేక్షంగా దీనికంటే పురోగామి కమ్యూన్‌గా వుంటుండిన వాంగ్‌టాయ్ కమ్యూన్ అందించిన దానికంటే అధికంగా ఇక్కడ పంట దిగుబడి ఎక్కువ అయింది.

ఈ తీరులో 17 రోజులపాటు కష్టపడి చేసిన పరిశీలన అనేది కౌంటీ పార్టీ కమిటీ నాయకత్వ సభ్యులు ఒక స్పష్టమైన అవగాహనకు రావడానికి తోడ్పడింది. వారు ఆ రకంగా సేకరించిన, సంపాదించిన సమాచారంపై ఆధారపడి వారు నీటి నిల్వ, నేలపై చెట్లు నాటడం ఇంకా తదితర అంశాల మధ్యనుండే అంతఃస్సంబంధాలను మరింత లోతుగా అధ్యయనం చేసారు, అలాంటి అధ్యయనంతో మరింత సమగ్రమైన ప్రణాళికను ఒకదాన్ని రూపొందించగలిగారు. గడచిన మూడు సంవత్సరాల పైబడి చియోనన్ కౌంటీ ప్రజలు 200 పైగా చిన్న జలాశయాల్ని, చెరువుల్ని 50 పైగా పంపింగ్ స్టేషన్లని నిర్మించుకోగలిగారు. ఆ రకంగా అక్కడ 2,10,000 ఎకరాలను అదనంగా సాగుయోగ్యత గల భూమిగా మార్చారు, అలానే కొండ ప్రాంతాలలోని 1,20,000 ఎకరాల భూమిని సాగులోకి తేగలిగారు. మొదట్లో చేపట్టిన నీటిమళ్లింపు ప్రయత్నాలు హానికరంగానే పరిణమించాయి, కానైతే అదే నీటిని అటుతిప్పి ఇటుతిప్పి పొలాలకి మళ్లించే ప్రక్రియ చేపట్టడంతో సాగునీటి మార్గాలన్నీ జలసమృద్ధిని సంతరించుకొని పొలాలన్నీ నిరపాయంగా సాగులోకి వచ్చాయి. దేవదారు, సైప్రస్ (తమాల) లాంటి నిత్య పచ్చదనంతో కూడిన చెట్లను నాటి పెంచడంతో ఒకప్పటి మొండికొండలు పచ్చదనాన్ని సంతరించుకున్నాయి.

ఈ తీరులో కౌంటీ పార్టీ కమిటీ కామ్రేడ్స్ తమ స్వంత ఆచరణ ద్వారా పొందిన స్వానుభవం **''పరిశీలన చేయని వారికి మాట్లాడే హక్కు లేదు''** అలానే **''ఒక సమస్యని పరిష్కరించాలి అంటే దానిపై పరిశీలన అనేది అవసరం''** అనే ఛైర్మన్ మావో బోధనల్ని మరింత లోతుగా అర్థం చేసుకోడానికి దోహదపడింది.

**- పికింగ్ రెవ్యూ నెం:1, జనవరి 5, 1973 నుంచి.**

( జింబాబ్వే : 37వ పేజీ తరువాయి.....)

బ్రిటన్ మరియు పాశ్చాత్య దేశాల మద్దతు కల్గిన శక్తివంతమైన మీడియాకు వ్యతిరేకంగా ముగాబే పోటీపడలేక పోవటం, ట్రేడ్ యూనియన్లు అతడికి వ్యతిరేకంగా నిలవటంవల్ల యుద్ధ సైనికుల వైపు, నిరంకుశోద్యోగ వర్గంలోని కొందరివైపు చూడటం మినహా అతడికి వేరే మార్గం లేదు. అందుచేత శ్వేత రైతులకు వ్యతిరేకంగా వాగాడంబరంతో కూడిన, పరిమిత చర్యలకు పూనుకుని, పీడిత నల్లజాతి కార్మిక ప్రజానీకపు సామ్రాజ్యవాద వ్యతిరేక మనోభావాలు, చరిత్రమీద నిలబడి జూదమాడటానికి అతడు పూనుకోవలసి వస్తోంది. చివరకు పొరుగు దేశాలైన నమీబియా, దక్షిణాఫ్రికా, మొజాంబిక్ దేశాల నేతలు సైతం, బ్రిటీష్ సామ్రాజ్యవాదుల నుండి డబ్బు సంచులు రాబట్టేందుకు ముగాబే చేస్తున్న ప్రయత్నాలను బలపర్చారు. ఎందుకంటే ఈ దేశాలలో సైతం భూమి సమస్య కీలకంగానే వుంటోంది. దాంతోపాటు ఈ దేశాలు కూడా ఆర్థిక పతనం బారిన పడి సహాయం కోసం సామ్రాజ్యవాదుల వైపుకు చూస్తున్నాయి. అయితే శ్వేతజాతి రైతుల ఆధీనంలోని వ్యవసాయ క్షేత్రాలను స్వాధీనపర్చుకోవటంలో ముగాబే పద్ధతులను ఈ దేశాల పాలకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఎందుకంటే జింబాబ్వేలో నల్లజాతి రైతులు చేస్తున్న భూ స్వాధీన కార్యక్రమాలలో ఉత్తేజితులైన దక్షిణాఫ్రికా తూర్పు ప్రాంతంలోని ప్రజలు భూమిపై తమ హక్కును ధృవపర్చుకునేందుకుగాను శ్వేతజాతికి చెందిన వ్యవసాయ క్షేత్రాలను కొన్నింటిని స్వచ్ఛందంగా స్వాధీనం చేసుకుంటున్నారు.

బలమైన ప్రజామద్దతు లేని స్థితిలో ముగాబే తన సామ్రాజ్యవాద వ్యతిరేక, మరియు భూస్వాధీన కార్యక్రమాలను ఎలా ముందుకు తీసుకు పోతాడన్నది భవిష్యత్తులో తేలవలసి వుంది. కానీ అతడి విప్లవకర ప్రతిష్ట, విశ్వసనీయత అనేవి ఇకేమాత్రం మెరుగుపర్చలేని విధంగా దెబ్బతిని పోయాయి. ఇది చేతులారా అతడు అవలంభించిన చర్యల ఫలితమే. ఏదేమైనా జింబాబ్వే జాతి విముక్తి పోరాటమూ, దాని తదనంతర పరిణామాలూ మూడో ప్రపంచ దేశాలకు గతంలోనూ, భవిష్యత్తులో కూడా గుణపాఠాలందిస్తాయి. వలసవాదులతో లోపాయికారీ ఒప్పందాల ద్వారా అధికార మార్పిడీ సాధించిన జాతులు, దేశాలు కీలకమైన భూమి సమస్య పరిష్కారానికి 'రెండో విప్లవం' కొనసాగించక తప్పదన్నదే ఆ గుణపాఠం. అయితే జింబాబ్వే అధ్యక్షుడి శైలి వాగాడంబరాలూ, సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజల మనోభావాలతో ఆడే రాజకీయ జూదాలు ఏ దేశంలోనైనా భూమి సమస్యను మౌలికంగా పరిష్కరించలేవు. అధికార మార్పిడి మాత్రమే జరిగిన జాతులు, జాతీయ రాజ్యాలలో మరో విప్లవం ఎలా జరగాలన్నది పాలకవర్గాలూ, బ్యూరోక్రాట్లూ కాక ఆ జాతుల, దేశాల ప్రజలే తేల్చుకోవలసిన విషయం. తేల్చుకుంటారు కూడా.... ❑

### *రాష్ట్ర రైతాంగాన్ని, వ్యవసాయ రంగాన్ని సర్వనాశనంవేపు నడిపించేదే చంద్రబాబు ప్రభుత్వ వ్యవసాయ విధానం!*

# వీల్లేదు! మన రాష్ట్రం మరో మెరాకో, ఇంకో ఇథియోపియా కాడానికి వీల్లేదు!!

## విప్లవ పోరాట చరిత్రని వెనకేసుకున్న రాష్ట్ర ప్రజలు ప్రత్యేకించి రాష్ట్ర రైతాంగం ఈ పెను వినాశనాన్ని అడ్డుకోడానికి మరో యుద్ధభేరి మోగించాలి!!!

'రైతే దేశానికి వెన్నెముక', 'రైతు సంక్షేమమే దేశ సంక్షేమం' అంటూ కోట్లాది రైతాంగ ప్రజల ఓట్లు కొల్లగొట్టుకుని అధికార పీఠాలెక్కి ఆస్తులు పోగేసుకోవడమే తప్ప ఏ పార్టీ, ఏ ప్రభుత్వమూ కూడా ఏనాడూ రైతాంగ ప్రజల సమస్యలని, దేశ వ్యవసాయ రంగ స్థితిగతుల్ని పట్టించుకున్న దాఖలా లేదు. గడచిన 50 సం॥ల కాలమంతటిలో దేశం మొత్తంపై సాగిపోతున్న తంతంతా ఇదే! మన ఆంధ్రరాష్ట్రం ఇందుకు ఎలాంటి మినహాయింపూ కాదు. ఒక హెక్టారు ఇంకా అంతకంటే తక్కువగా వుండే చిన్న భూకమతాలపై ఆధారపడి బతుకులు వెళ్లదీస్తున్న రైతాంగ బడుగు జీవులు దేశంలో 32 కోట్లమంది పైబడి వున్నారు. వీరికి తోడు 7 కోట్ల మంది పై బడిన వ్యవసాయ కార్మికులు అంటే దేశంలో సుమారు 50 కోట్ల మంది పైగా రైతాంగ ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి వుంటున్నారు. మొదటి పంచవర్ష ప్రణాళికా కాలం నుంచే (1950-56) భూ సంస్కరణల గురించి పాలకులు పడిగట్టు వాగ్దానాలు చేస్తుండటమే తప్ప ఆచరణలో అమలు చేసింది శూన్యం. పారిశ్రామికాభివృద్ధే దేశ ప్రగతికి మార్గం అంటూ నెహ్రూ ప్రభుత్వం ప్రభుత్వ ప్రైవేట్ రంగాలలోని పరిశ్రమల అభివృద్ధికి పెద్ద పీట వేసిన నేపథ్యంలో పరిశ్రమలకి అవసరమయ్యే పనివారిని (వర్క్-ఫోర్స్) సమకూర్చి పెట్టడానికి పనిగట్టుకుని మరీ వ్యవసాయ రంగంపై నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తూ వచ్చారు నాటి పాలకులు. 2వ, 3వ పంచవర్ష ప్రణాళికా కాలాల్లో ప్రారంభమైన ఈ క్రమం 9వ పంచవర్ష ప్రణాళికా కాలం వరకూ సాగుతూనే వచ్చింది. అయితే వ్యవసాయాధార రైతాంగ పేద ప్రజలు కేవలం పాలకుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి వుండిపోలేదు. భూమికోసం, భుక్తి కోసం, తమ బ్రతుకుల బాగు కోసం రక్తాన్ని చిందిస్తూ అనేక పోరాటాలకి దిగారు. ప్రభుత్వ భూసంస్కరణలనేవి ఎంత బూటకం అయినా, ఎన్నెన్ని పరిమితులతో కూడినవే అయినా వాటికి 1972వ సం॥లో చట్టబద్ధత కల్పించబడిందీ అంటే అది నాటి ఇందిరాగాంధీ ప్రభుత్వ రైతాంగ అనుకూల వైఖరికి నిదర్శనంగా భ్రమపడరాదు, అది యాధృచ్ఛిక ఘటన అంతకంటే కాదు. దేశ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలని బూర్జువా పార్లమెంటరీ రాజకీయాల రొంపినుంచి, రివిజనిజం వుచ్చునుంచి బయటపడవేసి వాటిని మార్క్సిజం-లెనినిజం-మావో ఆలోచనా విధానం సిద్ధాంత పునాదిపై నిలబెట్టి వర్గ విప్లవోద్యమ పట్టాలెక్కిస్తూ రంగంమీదికొచ్చిన సి.పి.ఐ. (యం-యల్) నాయకత్వంలో సాగిన, దేశం మొత్తాన్నే ఒక కుదుపు కుదిపేసిన మహత్తర నక్సల్బరీ, శ్రీకాకుళ సాయుధ రైతాంగ పోరాటాల ప్రత్యక్ష ఫలితమిది.

ఇక ఈ భూ సంస్కరణల అమలులో పశ్చిమబెంగాల్ ప్రథమ స్థానంలోనూ, ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానంలోనూ నిలవడం కూడా యాదృచ్ఛికం కాదు. ఈ పోరాటాల వెలుగులోనే దీన్ని అర్థం చేసుకోవాలి. మరో ప్రత్యేకాంశం ఏమంటే-దేశంలో ఇంకే ఇతర రాష్ట్రంలోనూ అమలులోలేని '1/70' అనే చట్టం (షెడ్యూల్ ప్రాంతాలలోని ఆదివాసీల భూముల బదలాయింపుపై నిషేధాన్ని విధించిన చట్టం) ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోని షెడ్యూల్ ప్రాంతాలలోనే అమలు కావడం అనేది కేవలం వీరోచిత శ్రీకాకుళ గిరిజన రైతాంగ సాయుధ పోరాట ప్రత్యక్ష ఫలితం. ఈ చట్టం పీక నులిమేయడానికి కర్షక పరిషత్ ఛైర్మన్‌గా వుంటుండిన కాలం నుంచీ కూడా చంద్రబాబు అనేక కుట్రలు, కుతంత్రాలు పన్నుతూనే వస్తున్నాడు. కానీ, ఈ చట్టం విషయంలో ఇప్పటిదాకా వేలుపెడుతూ కాల్చుకుంటూ వెనక్కు తగ్గుతూనే వస్తున్నాడు చంద్రబాబు అంటే ఈ చట్టం వెనకేసుకున్న గొప్ప పోరాట చరిత్రే అందుకు కారణం.

ఇది చరిత్ర! కొంత గతాన్ని వెనకేసుకుని వర్తమానంలో సైతం నడుస్తున్న చరిత్ర ఇది. ఈ చరిత్రని ఇప్పుడు మనం మరోసారి మననం చేసుకోవడం సందర్భోచితమే! ఏమంటే దేశ రైతాంగాన్ని, దేశ వ్యవసాయ రంగాన్ని దారుణాతిదారుణమైన వినాశనం వేపు దారి మళ్లించేస్తూ నేటి పాలకవర్గాలు పాలకవర్గ ప్రభుత్వాలు అనుసరిస్తున్న పచ్చి రైతాంగ వ్యతిరేక, బడాభూస్వామ్య దళారీ బూర్జువా అనుకూల, సామ్రాజ్యవాద అనుకూల వ్యవసాయ విధానాలని, కార్యక్రమాలని నిరోధించడానికి; మరీ ప్రత్యేకించి ప్రపంచబ్యాంకు అడుగులకు మడుగులొత్తుతూ, దాని ఆదేశాలని తూ.చ. తప్పకుండా పాటిస్తూ రాష్ట్రంలోని సన్నకారు, చిన్నకారు, మధ్యతరగతి రైతులందరినీ అలానే ఆదివాసీ బడుగురైతులందరినీ వారివారి భూముల నుంచి తరిమేసి వాటిని దేశ విదేశాల కార్పొరేట్ సంస్థలకి; వ్యవసాయ, వాణిజ్య వేత్తల ముసుగేసుకు ముందుకొచ్చే బడా కాంట్రాక్టర్లకి; బడా భూస్వాములకి ధారాదత్తం చేయడమే లక్ష్యంగా తన నూతన వ్యవసాయ విధానంతో చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్ర రైతాంగంపై ఎక్కుపెట్టిన పెనుదాడిని తిప్పికొట్టడానికి-ఈ వీరోచిత పోరాట చరిత్ర వారసత్వాన్ని అత్యంత దృఢంగా నిలబెట్టుకుంటూ వస్తున్న సి.పి.ఐ. (యం-యల్) (పీపుల్స్‌వార్) నాయకత్వంలో రాష్ట్ర రైతాంగం మరో యుద్ధభేరి మోగించాల్సి వుంటుంది. ఈ నేపథ్యంలోనే ఈ చరిత్ర మననం మరోసారి అవసరమవుతోంది.

బి.జె.పి. నాయకత్వంలోని కేంద్ర ఎన్.డి.ఏ. ప్రభుత్వం అనుసరించ తలపెడుతున్న 'నూతన జాతీయ వ్యవసాయ విధానం', రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం అనుసరిస్తున్న 'నూతన వ్యవసాయ విధానం' ఈ రెండూ ప్రపంచబ్యాంకు ఆదేశాలు, ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యు.టి.ఓ.) ఆంక్షలకి అనుగుణంగానూ; సామ్రాజ్యవాద శక్తుల, దేశంలోని బడా భూస్వామ్య దళారీ బూర్జువా వర్గాల ప్రయోజనాలకనుగుణంగాను రూపుదిద్దుకున్నవే గనుక జాతీయ వ్యవసాయ విధానంలోని అంశాలను రేఖామాత్రంగా తడుముతూ రాష్ట్ర వ్యవసాయ విధానంపై కేంద్రీకరించి చర్చిద్దాం!

**వ్యవసాయాన్ని కార్పొరేటీకరించడం, కాంట్రాక్టీకరించడమే ధ్యేయంగా రూపుదిద్దుకున్న జాతీయ వ్యవసాయ విధానం**

ఈ విధాన రూపకల్పనకు వాజ్‌పేయి ప్రభుత్వం పాటించాల్సిన విధి విధానాలేమిటో తెలియజేస్తూ 'సలహాలు' అనే నాజూకు పేరుతో ప్రపంచబ్యాంకు ఇచ్చిన తాఖీదులేమంటే-

1. గిట్టుబాటుకాని ఆహార పంటలను తగ్గించాలి, ఎగుమతుల్ని ఆకర్షించే వాణిజ్య పంటల్ని పెంచాలి, అవసరమైతే ఆహార పదార్థాల్ని దిగుమతి చేసుకోవాలి.
2. భారత వ్యవసాయ రంగం విదేశాలతో పోటీకి సిద్ధపడాలి.
3. ఎరువులు, నీరు, విత్తనాలు, రుణ పరపతి లాంటి వ్యవసాయ ఉత్పాదకాలకి ప్రభుత్వ సబ్సిడీలు బాగా తగ్గించాలి, క్రమేపీ రద్దు చేయాలి.
4. దేశీయ వ్యవసాయోత్పత్తుల ఎగుమతులపై ఎలాంటి ఆంక్షలు వుండరాదు.
5. విదేశీ వ్యవసాయోత్పత్తుల దిగుమతులపై ఎలాంటి ఆంక్షలు వుండరాదు.
6. ధాన్యం, బియ్యం, గోధుమల కొనుగోలు; రవాణా, నిల్వ బాధ్యతల నుంచి భారత ఆహార సంస్థ (ఎఫ్.సి.ఐ.)ని తప్పించి వాటిని ప్రైవేట్ సంస్థలకి అప్పజెప్పాలి.

జాతీయ వ్యవసాయ విధానంలోని కీలకాంశాలను పరిశీలిస్తే వాజ్‌పేయి ప్రభుత్వం ఈ హితోక్తుల్ని ఎంతటి భక్తిశ్రద్ధలతో స్వీకరించిందో అర్థమవుతుంది. ఆ కీలకాంశాలేమంటే....

1. ఏడాదికి 4 శాతం పెరుగుదల రేటు సాధన లక్ష్యంగా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడం-ఇది ఇంకా వాగాడంబర నినాదం గనుక దీనిపై పెద్ద చర్చ అవసరం లేదు.
2. కాంట్రాక్టు ఫార్మింగ్, లాండ్ లీజింగ్ ద్వారా వ్యవసాయ రంగంలో ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని పెంచడం-ఇది అక్షరాలా ప్రపంచబ్యాంకు, ప్రపంచ వాణిజ్య సంస్థల నిబంధన.
3. క్షేత్ర, వాతావరణ, పరిసరాల స్థితిగతుల కనుగుణంగా వనరులు, సాంకేతిక పరిజ్ఞానాల సమర్థ వినియోగంతో అభివృద్ధి సాధించడం-దీని పైపూతల్ని, నగిషీలని తొలగిస్తే అసలు రూపు అర్థమవుతుంది. ఇలాంటి హైటెక్ వ్యవసాయం సామాన్య రైతులకి సాధ్యం కాదు. ఇది కార్పొరేట్ సంస్థలకే సాధ్యం. అంటే, ఖరీదైన వనరులన్నింటినీ కట్టబెడుతూ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకి అప్పజెప్పడమే దీని అర్థం, పరమార్థం అల్లా!
4. ప్రపంచ మార్కెట్ ధరల హెచ్చుతగ్గుల ప్రభావం నుంచి రైతులకు రక్షణ కల్పించేందుకు ఉత్పత్తుల వారీగా వ్యూహాల రూపకల్పన-ఇందులో ఉత్పత్తుల వారీగా వ్యూహాలు రూపకల్పన అనేది పరమ సత్యం, ఏమంటే ఇది ప్రపంచబ్యాంకు కోరుకునేది. ఇకిందులో రైతు రక్షణ అనేది పరమ బూటకం!
5. ఉత్పత్తుల ధరల్లో హెచ్చుతగ్గులను, సంకట పరిస్థితులను ఎదుర్కొనేందుకు మార్కెట్‌ను విస్తరింపజేయడం (ఎక్స్‌టెన్షన్)-దళారుల ద్వారా తప్ప నేరుగా తమ ఉత్పత్తులతో మార్కెట్లో ప్రవేశించలేని సామాన్య రైతులకి ఈ విస్తరణవల్ల ఒరిగేదేమీ వుండదు. వ్యవసాయోత్పత్తుల వ్యాపారంలో చేయి తిరిగిన దళారులకి, టోకు వ్యాపార బడాబాబులకి వరం లాంటిదిది.

రానున్న మూడేళ్ళలో అన్ని రకాల ఆహార సబ్సిడీలను ఎత్తివేయాలని, కనీస మద్దతు ధరను మాత్రం స్థిరంగా వుంచుతూ భవిష్యత్‌లో ఏర్పడే ఆహార కొరతను దిగుమతుల ద్వారానే పూర్తి చేసుకోవాలని 'కేంద్ర వ్యయ సంస్కరణల సంఘం' కేంద్ర ప్రభుత్వానికి సిఫారస్ చేసింది. అంతేకాదు, ప్రభుత్వ విధానాల్లో ఆకస్మిక మార్పులుండరాదని మార్కెట్‌లో ప్రభుత్వ జోక్యం వుండరాదని కూడా ఈ సంఘం హితవు చెప్పింది. నేటి జాతీయ వ్యవసాయ విధానం ప్రపంచబ్యాంకు, ప్రపంచ వాణిజ్య సంస్థల కనుసన్నల్లోనే రూపుదిద్దుకొందనడానికి ఇంతకు మించిన నిదర్శనం అవసరం లేదు.

రైతులకి కనీస మద్దతు ధర అందాలంటే భారత ఆహార సంస్థ ధాన్యం సేకరణ కొనసాగించాల్సిందే-అంటాడు కేంద్ర వ్యవసాయ మంత్రి నితీష్‌కుమార్. ఎన్.డి.ఏ. ప్రభుత్వంలో భాగస్వామి అయిన పంజాబ్ అకాళీదల్ ముఖ్యమంత్రి ఒత్తిడితోను, అలానే వాజ్‌పేయి ప్రభుత్వానికి బయట వుంటూనే కీలక మద్దతుని అందిస్తున్న ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఒత్తిడి మేరకు నితీష్‌కుమార్ అన్యమనస్కంగా ఇలా అంటున్నాడే గాని, ఎఫ్.సి.ఐ. ద్వారా ఇంకా ధాన్య సేకరణకి ఎన్.డి.ఏ. ప్రభుత్వం సుముఖం కాదు, ఎందుకంటే ప్రపంచబ్యాంకు దాన్ని అంగీకరించదు గనుక. కనుకనే సాటి కేబినెట్ మంత్రి నితీష్ కుమార్ సలహాని కొట్టిపారేస్తూ 'ఉన్నదానికే నిలవ నీడ లేదు, ఇంకా సేకరణ అంటే ఎలా' అని కేంద్ర ఆహార ప్రజా పంపిణీశాఖ మంత్రి శాంతాకుమార్ ప్రశ్నిస్తున్నాడు. రవాణా ఛార్జీలన్నింటిని కలుపుకున్నా కూడా విదేశాల నుంచి దిగుమతి చేసుకునే గోధుమలని మన ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా అందిస్తున్న దానికంటే తక్కువ ధరకే ప్రజలకు అందివ్వ వచ్చునని కూడా శాంతాకుమార్ శెలవిస్తున్నాడు. ప్రస్తుతానికిది నిజమే.

దిగుమతులపై వుండే అన్ని ఆంక్షలనీ ఎత్తి వేయించడం ప్రపంచీకరణ ప్రాథమిక సూత్రం. ఇందుకు అనుగుణంగానే, ఎవరూ అడగకుండానే, 700 రకాల విదేశీ వస్తువుల దిగుమతులపైని ఆంక్షల్ని ఎత్తివేసింది వాజ్‌పేయి ప్రభుత్వం. విదేశీ దిగుమతులతో ముందు ధరలు బాగా తగ్గి ప్రలోభ పెడతాయి, విదేశీ వ్యవసాయోత్పత్తులు కుప్పతెప్పలుగా దేశీయ మార్కెట్‌ని ముంచెత్తుతాయి, పర్యవసానంగా దేశ రైతాంగం దివాళా తీయడం, దేశ వ్యవసాయ రంగం సంక్షోభపు సుడిగుండంలో చిక్కుబడి పోవడం ఒకదాని తరువాత ఒకటిగా జరిగే విపరిణామాలు. మన దేశీయ మార్కెట్‌లో కేజీ 23 రూ॥లుగా అమ్ముడవుతున్న పామాలిన్‌ని 18 రూ॥లకే అందిస్తానని మలేషియా

ఆశపెట్టడం; మన మార్కెట్‌లో కేజీ 13 రూ॥లుగా అమ్ముడవుతున్న చక్కెరని 9 రూ॥లకే ఇవ్వగలమని ప్రపంచ చక్కెర ఉత్పత్తిదారుల సంఘ అధ్యక్షుడు ప్రకటించడం-వీటిని మనం ఈ నేపథ్యంలోనే అర్థం చేసుకోవాలి. ఇలాంటి ప్రలోభాలకి గురై మన రైతులు, వ్యవసాయ రంగం ముందు కుదేలెత్తిపోవాలి. ఇక ఆ తరువాత మనం మన అవసరాలకి విదేశీ దిగుమతులపైనే ఆధారపడతాం. అప్పుడు ఇక ధరలు భగ్గుమంటాయి. ఇదీ ప్రపంచబ్యాంకు, ప్రపంచ వాణిజ్య సంస్థల వ్యూహం!

ఇందుకు అనుగుణంగానే-ఆహార ధాన్యాల నిలవకోసం కేంద్రం ఏటా 1800 కోట్ల రూ॥లు ఖర్చు చేయాల్సి వస్తోందని, వాటి రవాణా కోసం భారత ఆహార సంస్థ (ఎఫ్.సి.ఐ.) ఏటా 1400 కోట్ల రూ॥లు ఖర్చు పెట్టాల్సి వస్తోందని, ఇంత చేసినా లక్షల టన్నుల బియ్యం నిల్వ వుండిపోయి కుళ్ళిపోతున్నాయని, ప్రపంచం ఒక గ్రామీణ మార్కెట్‌గా మారిపోతున్న ఈ ప్రపంచీకరణ యుగంలో ఇదంతా అనవసరం, అర్థరహితమని, ఆహార ధాన్యాల దిగుమతే సౌఖ్యం, లాభదాయకమని పాలక ప్రభుత్వాలు సన్నాయి నొక్కులు నొక్కుతున్నాయి. కానీ, ప్రపంచ వాణిజ్య సంస్థతో మనం కుదుర్చుకున్న ఒప్పందం కారణంగానే తప్పనిసరై 9వేల కోట్ల రూ॥ల పామాలిన్‌ని దిగుమతి చేసుకోవాల్సి రావడంతో అంతదాకా 100 కేజీల పామాలిన్ గింజలకి 3000 రూ॥లు చెల్లిస్తూ వచ్చిన మిల్లర్లు 2000 రూ॥లకి మించి ఇవ్వజాలమని భీష్మించడంతో పామాలిన్ రైతుల వెన్ను విరిగిపోయిందన్న సంగతిని వీరు ఏ మాత్రం పట్టించుకోరు. ఇంకోపక్క-భారతదేశం ప్రపంచం మొత్తానికే ఆహారం అందివ్వగలదనే ఉబ్బరింపు ప్రచారంతో చాపకింద నీరులా విదేశీ కార్పొరేట్లు తమ పబ్బం గడుపుకోడానికి పథకాలు అల్లుకున్నాయి. ఇప్పటికే పొగాకు, తేయాకు, కాఫీ వంటి ప్లాంటేషన్లపై పట్టు బిగించేసిన బహుళజాతి కంపెనీలు ఆహార ధాన్యాల ఉత్పత్తి, ఉద్యానవనాల పెంపకం లాంటి రంగాలకు సైతం విస్తరిస్తున్నాయి. అంటే మన ఎగుమతి దిగుమతి రంగాలు రెండింటిలోనూ మన చెయ్యికిందే వుండాలి, మనం నష్టపోవాలి, విదేశీ కంపెనీలు లబ్ధి పొందాలి. ఇదీ ప్రపంచ వాణిజ్య సంస్థ ద్విముఖ వ్యూహం. రెండుపక్కలా పదునున్న కత్తిలాంటిది ఈ వ్యూహం.

రైతులకిచ్చే వ్యవసాయ సంబంధ సబ్సిడీలపై అటు ప్రపంచబ్యాంకు దానికి వంతపాడుతూ ఇటు మన ప్రభుత్వాలు, ప్రసార సాధనాలు పెద్ద దాడే చేస్తున్నాయి. కానీ-జపాన్‌లో 72.5 శాతం, అమెరికాలో 30 నుంచి 80 శాతం, యూరోప్ దేశాలలో 38 శాతం, పక్కనున్న పాకిస్తాన్‌లో 26 శాతం సబ్సిడీలని ఆయా ప్రభుత్వాలు అక్కడి రైతులకు ఎందుకు ఇస్తున్నాయో ప్రపంచబ్యాంకు చెప్పదు, మన పాలకులు అడగరు, చెప్పరు. భారత ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సబ్సిడీ ముష్టి 3 శాతం మాత్రమే! ఇక ఇందులో సైతం ఒక ఘరానా వంచన వుంది. అదేమంటే-ఆహార ధాన్యాల నిల్వకయ్యే ఖర్చుని, ఆహార ధాన్యాల సేకరణ పెట్టుబడులపైని వడ్డీని కూడా ప్రభుత్వం రైతులకిచ్చే సబ్సిడీ పద్దులో చేర్చడం. ఇలాంటి ఈ స్వల్ప అల్ప సబ్సిడీని సైతం ఎత్తేయాలని ప్రపంచబ్యాంకు అంటే, ఔను ఎత్తేయాల్సిందేనని వ్యయ సంస్కరణల సంఘం డూడూ బసవన్నలా తలూపేసింది. ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనల మేరకి కేవలం 3 శాతం వ్యవసాయోత్పత్తుల్ని దిగుమతి చేసుకుంటేనే దేశీయ వ్యవసాయ రంగంలో సంక్షోభం తలెత్తింది. ఇది రేపు 6 శాతానికి పెరగాల్సి వుంటుంది. ఇకప్పుడు దేశ వ్యవసాయ రంగం పరిస్థితి, దేశ రైతాంగ పరిస్థితి వర్ణించనలవికానంత దుర్భరం అవుతాయి. కేంద్ర ప్రభుత్వం అనుసరించ తలపెట్టిన ఇలాంటి జాతీయ వ్యవసాయ విధానం పచ్చి జాతీయ వ్యతిరేక, దేశద్రోహకర, రైతాంగ వ్యతిరేక, సామ్రాజ్యవాద అనుకూల విధానం అనడానికి ఇంతకు మించిన వివరణ అవసరం లేదేమో!

వాజ్‌పేయి ప్రభుత్వానికి మించిపోయి, ప్రపంచబ్యాంకుకి మరింత నిర్లజ్జగా రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలని తాకట్టుపెట్టేస్తూ చంద్రబాబు ప్రభుత్వం అనుసరిస్తున్న, జాతీయ వ్యవసాయ విధానం మూసలోనే రూపుదిద్దుకున్న, రాష్ట్ర నూతన వ్యవసాయ విధానం వివరాల్లోకి వెళదాం.

### విజన్: 2020 కి పుట్టిన విక్డ్ శిశువే గ్రీన్: 2020

అసలు ఈ విజన్ 2020 అనేది నిజానికి కొత్తదీ కాదు, చంద్రబాబు బుర్రలో పుట్టింది అంతకంటే కాదు. చాలా కాలం కిందటే 'అభివృద్ధి' పేరుతో ఆసియా పసిఫిక్ దేశాల ప్రజలని వంచించడానికి ప్రపంచబ్యాంకు రూపొందించి ప్రయోగించిన దుష్ట పథకం ఇది. ''రేపు ఎప్పుడో సుదూర భవిష్యత్‌లో ఏదో చేసేస్తామని పాలక రాజకీయవేత్తలు వాగ్దానం చేస్తారేగానీ ఆచరణలో ప్రస్తుతం చేసేపని శూన్యం. ఇది ప్రజలపై తలపెట్టిన పచ్చి మోసం'' అని 1995లోనే ఈ 'విజన్'ని దుయ్యబట్టాడు ప్రముఖ ఆర్థికవేత్త మైఖేల్ రిచర్డ్సన్. ఈ విజన్ 2020 ముసుగులో ప్రపంచబ్యాంకు ఏజెంట్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆడుతున్న దొంగ నాటకానికి అద్దంపడుతుంది ఈ వ్యాఖ్య! 'స్వర్ణాంధ్రప్రదేశ్' లక్ష్యసాధన అంటూ లక్షల కోట్ల రూ॥ల వ్యయంతో రూపొందించబడిన ఈ విజన్ 2020 'మలేషియా విజన్'కి కార్బన్ కాపీ మాత్రమే! ఇలాంటి ఈ విజన్ 2020లో ''గ్రీన్ 2020''గా చెప్పబడే రాష్ట్ర నూతన వ్యవసాయ విధానం అనేది ఒక కీలక అంతర్భాగం. ఈ వ్యవసాయ విధానాన్ని చంద్రబాబు ప్రభుత్వం మూడు దశలలో మూడు విధాలుగా ప్రకటించింది.

మొదటిసారిగా 1998 జూన్ 16న 16 అంశాలతో కూడిన ఒక వ్యవసాయ ప్రణాళికను ప్రకటించింది రాష్ట్ర ప్రభుత్వం. అది రాష్ట్ర కర్షక పరిషత్ పేరుమీద ప్రకటించబడింది. అప్పటికే చంద్రబాబు ప్రపంచబ్యాంకు చేతుల్లోకి పోయినా కూడా ఈ వ్యవసాయ ప్రణాళిక అంతగా ప్రపంచబ్యాంకు వాసనలు లేని సాంప్రదాయక పడిగట్టు అంశాలు, అంచనాలు, వాగ్దానాలతో కూడినదిగానే వుండింది. రెండవ దశలో 1999 నవంబర్‌లో 21 పేజీలతో కూడిన 'వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక' (వర్కింగ్ పేపర్ ఆన్ అగ్రికల్చర్) అనేదాన్ని ప్రకటించింది చంద్రబాబు ప్రభుత్వం. ప్రపంచబ్యాంకు ఏజెంటుగా చంద్రబాబు వికృతరూపం అనేది ఈ కార్యాచరణ ప్రణాళికలో కనబడుతుంది. రాష్ట్రంలో సాగుయోగ్యం కానిదిగా నమోదై వున్న ఒక కోటీ 60 లక్షల ఎకరాల భూమిని కార్పొరేట్ సంస్థలకి ధారదత్తం చేయాలని చెప్పింది ఈ ప్రణాళికా పత్రంలోనే. అంతేకాదు, ఆహార పంటలకి బదులు వాణిజ్య పంటలని ప్రోత్సహించాలని, వ్యవసాయ రంగంలో భారీ యంత్రాలని ప్రవేశపెట్టాలని చెప్పింది కూడా ఇందులోనే! ఇక మూడవ దశగా ఇటీవలనే అంటే 2000 జూన్ 12న

'వ్యవసాయ విధానం' (అగ్రికల్చరల్ పాలసీ) అనే 20 పేజీల కంప్యూటర్ టైపింగ్ పత్రాన్ని విడుదల చేసింది రాష్ట్ర ప్రభుత్వం. 'వ్యవసాయ ప్రోత్సాహక మండలి' అనేదాన్ని ఏర్పరచాలనడం, భూసార పరీక్షలు ప్రైవేట్ రంగంలో జరిపించాలనడం, వ్యవసాయ రంగానికి ప్రత్యేకంగా ఒక కమీషన్‌ను ఏర్పరచాలనడం మినహా '99 నవంబర్ నాటి కార్యాచరణ ప్రణాళికకు భిన్నంగా ఇందులో చెప్పిందేమీ లేదు. కార్యాచరణ ప్రణాళికలో నిర్ధారించుకున్న లక్ష్యాల్ని త్వర త్వరగా చేపడుతూ 2005 నాటికి వాటిని పరిపూర్తి చేయాలని మాత్రమే ఇందులో చెప్పింది.

రాష్ట్ర ప్రభుత్వ నూతన వ్యవసాయ విధానంలో ఈ 'వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక' నేపథ్యం ఏమంటే-ప్రపంచబ్యాంకు తన 'నూతన ఆర్థిక విధానం'లో భాగంగా ''భారతదేశ గ్రామీణ ఆర్థిక పత్రం (ఎకనమిక్ మెమోరాండం), వాల్యూమ్ 2, వ్యవసాయం: సవాళ్లు మరియు అవకాశాలు, 1991 ఏప్రిల్ 29'' అనే పత్రాన్ని విడుదల చేసింది. చంద్రబాబు ప్రభుత్వ 'వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక' ఈ ప్రపంచబ్యాంకు ప్రతానికి కేవలం కార్బన్ కాపీయే! రాష్ట్ర వ్యవసాయ విధానంలోని ప్రాధాన్యతాంశాలను పరిశీలిస్తే ఈ విషయం తేటతెల్లంగానే అర్థమవుతుంది.

1. వ్యవసాయ రంగంలో ప్రైవేట్ రంగానికి, వ్యవసాయ కాలేజీలకి, స్వచ్ఛంధ సంస్థలకి భాగస్వామ్యం.
2. బంజరు భూముల్ని వాణిజ్యపరమైన అడవులుగాను, ఉద్యాన వనాలుగాను మార్చడం.
3. కాంట్రాక్టు వ్యవసాయాన్ని ప్రోత్సహించడం.
4. వ్యవసాయ రంగాన్ని కార్పొరేటీకరించాల్సిన అవసరాన్ని, దాని అనివార్యతని గుర్తించడం.

అనేవి దీంట్లోని కీలకాంశాలు. వీటిలోని మర్మాన్ని, వంచనని కప్పిపెడుతూ వీటికి పైపూతగా, తోకగా వీటికి జతచేసిన మరికొన్ని పడిగట్టు అంశాలు, నినాదాలు ఏమంటే

ఎ. ధరల స్థిరీకరణకి 100 కోట్ల రూ॥ల కేటాయింపు. బి. పధాన పంటలపై పరిశోధక కేంద్రాల ఏర్పాటు. సి. విత్తన కంపెనీలు, క్రిమిసంహారక మందుల కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకోవడం. డి. వచ్చే ఐదేళ్ళలో ప్రతి రైతుకు సంస్థాగత రుణ సౌకర్యం కల్పించడం. ఎఫ్. రెవెన్యూ డివిజన్ పరిధిలో వ్యవసాయ సంబంధ ప్రదర్శనలు నిర్వహించడం. జి. గ్రామగ్రామాన రైతు క్లబ్బులను ఏర్పరచడం. హెచ్. దుర్భిక్ష ప్రాంతాల్లో వాటర్‌షెడ్ పథకాలకి ప్రాధాన్యత నివ్వడం. ఐ. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని పంటల భీమా పథకాన్ని అమలు చేయడం. జె.'రైతుబంధు' పథకాన్ని అమలు చేయడం అనేవి.

నూతన సాంకేతి విజ్ఞానం ప్రాతిపదికగా, ఇజ్రాయిల్ తరహా ఆధునిక వ్యవసాయ పద్ధతుల్లో రూపుదిద్దుకున్న తమ వ్యవసాయ విధానానికి ఆదర్శప్రాయమైన నమూనాగా 'కుప్పం పైలెట్ ప్రాజెక్టు'ని చూపెడుతూ దీనిపై పెద్ద ప్రచార ఆర్భాటం చేస్తోంది చంద్రబాబు ప్రభుత్వం. నిజానికి ఈ ప్రాజెక్టు ఇప్పటికే కుప్పకూలిపోయిందని దీనిపై లోతుగా అధ్యయనం చేసిన కొన్ని స్వచ్ఛంధ సంస్థలు దీని బండారాన్ని బయటపెట్టాయి. ఈ ప్రాజెక్టుపై చేసిన మొత్తం వ్యయం 963.67 లక్షల రూ॥లు (9,63,67,000 రూ॥లు) కాగా ఎకరానికి సగటున అయిన వ్యయం 56.68 లక్షల రూ॥లు (56,68,000 రూ॥లు). ఇంత చేస్తే ఒక ఎకరంపై మూడు సంవత్సరాల కాలంలో వచ్చిన దిగుబడుల నికర విలువ కేవలం 85 లక్షల రూ॥లు మాత్రమే. ఈ ప్రాజెక్టు పర్యావరణ సూత్రాలకి పరమ విరుద్ధంగాను; భూసారాన్ని భారీగా దెబ్బతీసేదిగాను; పంటల వైవిధ్యానికి గొడ్డలిపెట్టుగాను; రైతుల స్వయం పోషకత్వాన్ని నాశనం చేసేదిగాను; ఆహార భద్రతకి, సేంద్రీయ వ్యవసాయానికి, సగటు కూలీరేట్లకి హాని కలిగించేదిగాను వుందని స్వచ్ఛంధ సంస్థల నివేదిక పేర్కొంది. అంటే, ఈ ప్రాజెక్టు ఫలితాలు రాష్ట్ర ప్రభుత్వ నూతన వ్యవసాయ విధానం వలన వ్యవసాయ రంగంలో జరగనున్న తీవ్ర వినాశనానికి సూచికలుగా వుంటాయని చెప్పవచ్చు. ఈ పేరు గొప్ప ఊరు దిబ్బ ప్రాజెక్టుని శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో సైతం ప్రారంభించబోతున్నట్లు చంద్రబాబు ప్రకటిస్తున్నాడు.

అధిక ఉత్పత్తులే లక్ష్యంగా తమ ప్రభుత్వ వ్యవసాయ విధానం రూపుదిద్దుకుందని; విజన్ 2020 లక్ష్యసాధన దిశలో వ్యవసాయ రంగంలో 6 శాతం పెరుగుదల రేటును లక్ష్యంగా తమ ప్రభుత్వం పెట్టుకుందని; స్వంత అవసరాలు తీరాకనే ఎగుమతులు చేయాలనే విధానాన్ని ఇంతవరకూ పాటిస్తూ వచ్చామని; దీని వలన ఎగుమతుల మార్కెట్ స్థిరపడలేక పోయిందని; ఇది రైతులకి నష్టదాయకమని; ఖచ్చితంగా ఎగుమతులు జరుగుతాయనే హామీ వుంటేనే ఎగుమతుల మార్కెట్‌ని దక్కించుకోగలమని; కావాలంటే స్వంత అవసరాలకి కొన్ని దిగుమతులపై ఆధారపడైనా సరే వ్యవసాయోత్పత్తుల ఎగుమతులపై దృష్టి పెట్టాలని; ఎగుమతుల మార్కెట్‌ని నిలబెట్టుకోవాలంటే వ్యవసాయోత్పత్తులు నాణ్యంగా వుండటం తప్పనిసరి అని-రాష్ట్ర వ్యవసాయమంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు పదే పదే ప్రకటిస్తున్నాడు. 'కూడు లేదురా కొడుకా అంటే పులుసు వేసుకు తినేస్తానులే' అన్నట్లుంది మన వ్యవసాయ మంత్రి తీరు. కల్తీ ఎరువులు, కల్తీ విత్తనాలు, కల్తీ పురుగుమందులు, కరెంటు కోతలు, లో ఓల్టేజీలు, నీటి ఇంజన్లు కాలిపోయి, వరదలు, వర్షాభావాలు, పండిన మేరకైన తగిన నిల్వ సౌకర్యాలు లేక ఎండకు ఎండి వానకు తడిసి చేతికొచ్చిన పంటలు చెడిపోవడాలు-ఇన్నిన్ని సమస్యలతో, ఆర్తనాదాలతో, అప్పులతో, ఆకలిచావులతో సన్న చిన్నకారు రైతులే గాక మధ్యతరగతి రైతులు సైతం మలమలా మాడిపోతుంటే పంటల నాణ్యత గురించి పాఠాలు చెబుతున్నాడు వ్యవసాయమంత్రి!

'భలే చౌక బేరం' అంటూ రేపు మన మార్కెట్‌ని ముంచెత్తనున్న మలేషియా పామాలిన్, మరోదేశపు చక్కెర, యూరోప్ దేశాల పాలు, మజ్జిగలు (మన మార్కెట్‌లోకి యూరోప్ నుంచి పాలు, మజ్జిగలు పారనున్నాయని స్వయానా ఈ మంత్రే ప్రకటించాడు.) తాకిడిని ఎదుర్కోవడమెలా అనేదాన్ని గూర్చి ఆలోచించకుండా మన ఎగుమతుల గురించి ఇతడు ఉపన్యాసాలు దంచుతున్నాడు. ఈ విదేశీ దిగుమతుల ప్రవాహాన్ని అడ్డుకోవడం తను ప్రభుత్వానికి వల్లకాని పని అన్న వాస్తవం ఈ మంత్రికి తెలీంది కాదు. ఎందుకంటే-ప్రపంచ వాణిజ్య సంస్థతోను, ప్రపంచబ్యాంకుతోను,

అటు కేంద్ర ప్రభుత్వం అంతకు మించిన ఉత్సాహంతో ఇటు రాష్ట్ర ప్రభుత్వం వేసుకున్న బంధాల, చేసుకున్న ఒప్పందాల పర్యవసానం ఇదంతా! ఈ విదేశీ దిగుమతుల ముప్పునుంచి ప్రజల దృష్టిని రాష్ట్ర రైతాంగం దృష్టిని మళ్లించే ప్రయత్నంగానే మన వ్యవసాయమంత్రి మన ఎగుమతుల గురించి ఇంత గట్టిగా మాట్లాడేస్తున్నాడు. సామాన్య ప్రజల తలసరి ఆదాయాన్ని, కొనుగోలు శక్తిని పెంచడం ద్వారానే వ్యవసాయోత్పత్తులకి తగిన గిరాకీ ఏర్పడుతుంది. ఇందుకు బదులు ఎగుమతులపై ఆశలు, నమ్మకాలు పెట్టుకుని వ్యవసాయ వ్యూహాన్ని రూపొందించడమనేది నేలవిడచిన సామే అవుతుంది. ఉపాధి వనరుల్ని కల్పించకుండానే, ఆ ఊసెత్తకుండానే సంపదల్ని సృష్టించేయవచ్చనే ప్రపంచబ్యాంకు వ్యూహంలో భాగమే మన వ్యవసాయమంత్రి ఎగుమతుల ఎండమావి వ్యూహం.

గ్రామీణ రైతాంగ జనసామాన్యం నోటికింత ముద్ద అందించే, పశువులకి కాస్త మేతనందించే సజ్జ, జొన్న, రాగి లాంటి మెట్టపంటలు పశుగ్రాస పంటలు క్రమేపీ కనుమరుగై పోతున్నాయి. దీనివల్ల పేదరైతుల నోటికందే కూడు పోవడమే కాదు, ఇందువల్ల జరిగే ఇంకో హాని ఏమంటే పంటల వైవిధ్యం దెబ్బతిని పోవడం. 'ఆహార పంటలొద్దు-వాణిజ్య పంటలే ముద్దు' 'మార్కెట్ కోసం పంట' అంటూ తమ లాభార్జనే ధ్యేయంగా దుష్టమార్కెట్ శక్తులు ఊదరగొట్టిన నినాదాల దుష్పరిణామమే ఇది. ఆ విపరిణామం ఆహార పంటల్ని హరించేయడంతోనే ఆగిపోలేదు. అమాయకంగా, నమ్మకంగా పత్తి, పొగాకు లాంటి వాణిజ్య పంటల వెనుక పరువులెత్తిన రైతుల పరిస్థితి మరీ విషాదకరంగా మారిపోయింది. పత్తిరైతులు ఒకరి తరువాత ఒకరుగా ఆత్మహత్యలకి పాల్పడిపోతుంటే తమ పంటకి శెలవు (క్రాప్ హాలిడే) ప్రకటింపజేసుకోవడమే మహద్భాగ్యం అన్నట్టుగా పొగాకు రైతులు సంతృప్తి పడిపోయి సరిపెట్టుకోవాల్సి వచ్చింది. పత్తిరైతుల ఆత్మహత్యల పరంపరపై ఒక పక్క లౌక్యంగా మొసలి కన్నీరు కారుస్తూనే వేరొకప్రక్క ఎక్కువగా చీడపీడల తాకిడికి గురయ్యే అధిగ దిగుబడి వంగడాల (XL-35) వెనుక రైతులు పరుగులెత్తడమే ఈ విషాదానికి కారణం అంటూ, పత్తిరైతుల ఆశబోతుదనాన్ని సుతిమెత్తగా ఆక్షేపిస్తూ, ఆ రైతుల్నే తప్పుపడుతూ పాలకనేతలు ప్రకటనలిచ్చేసారు. వారితో గొంతుకలుపుతూ ప్రముఖ జాతీయ ప్రాంతీయ పత్రికలన్నీ అదే తరహా సంపాదకీయాల్ని రాసేసాయి. ఇక పొగాకు రైతులు ఎదుర్కొనే సమస్యకి (మార్కెట్ మాంధ్యం) పంట శెలవే (క్రాప్ హాలిడే) పరిష్కారం అంటూ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి తీర్పు చెప్పేసాడు. కాగా, పొగాకు రైతుల దుస్థితికి ఆ రైతులే బాధ్యులు అని, కనుక వారు తమనితాము నిందించుకోవాలే తప్ప పొగాకు బోర్డునిగాని, ప్రభుత్వ వాణిజ్య సంస్థను (ఎస్.టి.సి.) గానీ, కేంద్ర ప్రభుత్వాన్ని గానీ నిందించాల్సిన పనిలేదని తేగేసి చెప్పేస్తూ, ఇక ఇప్పటికైనా రైతులు పొగాకు పంట నుంచి ఇతర పంటలకు మళ్లడం శ్రేయస్కరమని 'హిందూ' పత్రిక సంపాదకీయం హితవు చెప్పేసింది.

తమ పంటని అనుభవించడానికిగాని, అమ్ముకోడానికిగానీ వారికి హక్కు అవకాశాలు లేని ఉచ్చులో రైతుల్ని బిగించేసి, లాభార్జనే ధ్యేయంగా రైతుల జీవితాలతో చెలగాటమాడే అదృశ్య మార్కెట్ శక్తుల గురించి వీరెవ్వరూ పల్లెత్తు మాట మాట్లాడరు. అసలు సిసలు నేరస్థులు ఈ మార్కెట్ శక్తులేనని పాలకులు చెప్పరు, వారికి వంతపాడే పత్రికలు చెప్పవు. ట్రేడర్ల గుత్తాధిపత్యంతో వేలాది కోళ్ల రైతులు కూలీలుగా మారిపోతున్నారు. దేశంలో అగ్ర స్థానంలో వుంటున్న రాష్ట్రంలోని బ్రాయిలర్ కోళ్ల పరిశ్రమ ఈ రంగంలోని మార్కెట్ శక్తుల మాయపాచికలాట కారణంగా తీవ్ర సంక్షోభంలో పడిపోయింది. ట్రేడర్ల మోసాలు, దౌర్జన్యాలకి బలైపోతున్న అనేకమంది కోళ్ల రైతులు ఆత్మహత్యలే శరణ్యం అంటున్నారు. వంటనూనెను సీల్ చేసిన ప్యాకెట్ల ద్వారానే అమ్మాలనే ప్రభుత్వ ఆంక్ష కారణంగా, అందుకయ్యే లక్షలాది రూపాయిల అదనపు ఖర్చుని భరాయింపజాలమంటూ చిన్నతరహా నూనెమిల్లుల యజమానులు అందరూ మిల్లుల మూతకి సిద్ధపడి పోతున్నారు. పర్యవసానంగా నూనెగింజలు పండించే రైతులు వీధినపడక తప్పదు. ఇప్పటికే వేరుశెనగ రైతులు పత్తిరైతుల ప్రక్కన చేరిపోయారు. ఈ ప్యాకెట్ ఆంక్ష ఎందుకంటే, తాటిచెట్టు ఎందుకు ఎక్కావంటే దూడ గడ్డికి అన్నట్లుగా, కల్తీని నిరోధించడానికని ప్రభుత్వం బొంకుతోంది. కానీ అసలు సంగతి ఏమంటే ప్రపంచ వాణిజ్య సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందపు షరతు ఇది.

ఇలాంటి నరహంతక రక్తపిపాస మార్కెట్ శక్తులకి పెద్దపీట వేస్తున్న రాష్ట్ర వ్యవసాయ విధానం, రాష్ట్ర రైతాంగాన్ని అతి బాధాకర దుస్థితికి నెట్టడం ఖాయం, రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని సర్వవినాశనం దిశగా తరిమి కొట్టడం తథ్యం. వ్యవసాయ మార్కెట్ యార్డులు ఏనాడో దళారుల, టోకు వ్యాపారుల అడ్డాలై పోయాయి. అంతులేని ప్రచార ఆర్భాటంతో ప్రారంభమైన నిన్నటి రైతుబజార్లు, నీటి సంఘాలు, దళారుల వశమైపోయాయి. ఇక రేపటి రైతు క్లబ్బులు, రైతు బంధు పథకాల గతి ఇందుకు భిన్నంగా వుండగల అవకాశం ఏమాత్రం లేదు. రైతుల పేరుమీద సాగే ఈ ప్రచార ఆర్భాటపు పథకాలన్నింటిలోనూ రైతుల భాగస్వామ్యం అనేది శూన్యం, అన్నింటా దళారీ మూకలదే రాజ్యం! వ్యవసాయ రంగంలో ప్రైవేట్, కార్పొరేట్, విదేశీ బహుళజాతి సంస్థల పెత్తనం పెరగడం; వ్యవసాయోత్పత్తుల ధరలు నిర్ణయంలో మరింతగా మార్కెట్‌శక్తుల విషపట్టు పెరగటం; నీటి వనరులను సమకూర్చుకోడానికయ్యే ఖర్చును రైతులే భరాయించుకోవాల్సి వుండటం; భూమి కొద్దిమంది ఆస్తిగా మారిపోవడం; పేద కౌలుదారు రైతులంతా వీధిన పడాల్సి రావడం; సస్యరక్షణకు రైతులు రుసుములు చెల్లించాల్సి రావడం; ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు ప్రైవేట్ కంపెనీల ద్వారా అత్యధిక ధరలకి అమ్ముడుకావడం-అనేవి రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ విధానంలో తప్పనిసరిగా జరగబోయే విపరీత పరిణామాలు. ఇప్పటికే వీటి సూచనలు కనబడుతున్నాయి కూడా.

చంద్రబాబు ప్రభుత్వ నూతన వ్యవసాయ విధానం నేపథ్యం ఏమిటో, ఆ విధాన పత్రంలో ప్రభుత్వం వాచ్యంగా చెప్పిందేమిటో చూసాం. ప్రపంచ కాబూలీవాలా అయిన ప్రపంచబ్యాంకు కనుసన్నల్లో రూపొందించబడినదే ఈ వ్యవసాయ విధానం అన్న కారణంగానే గాక, రాష్ట్ర రైతాంగ ప్రజల వాస్తవ అనుభవాల వెలుగులో ఈ విధాన పత్రంలోని అంశాలను ఎలా అర్థం చేసుకోవాలో చెప్పుకున్నాం. కానీ, ఈ పత్రంలో అసలు ప్రస్తావనే లేని మరికొన్ని కీలకాంశాలున్నాయి. వాటిని గూర్చి తెలుసుకుంటేనే తప్ప విధానపత్రం అంతఃసారం, అసలు సారం అర్థం కాదు.

## బడాబాబుల, బహుళజాతి సంస్థల ప్రయోజనం కోసం బాబు చేస్తున్న 'అభివృద్ధి కొంగజపం'

''భారీ ఎత్తున ప్రైవేటీకరణ ద్వారా ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టడం అభివృద్ధికి రాచమార్గం'' అని చంద్రబాబు 1999 ఏప్రిల్ 13న ప్రకటించాడు. రాచమార్గాలే తప్ప జనమార్గాలు అతడికి అవసరం లేదు. నిద్రలో సైతం 'ఆర్థిక సంస్కరణలు' గూర్చి పలవరించే చంద్రబాబు పొరపాటున కూడా 'భూ సంస్కరణలు' అన్న మాటని మాట్లాడడు. బహుశా అతగాడి దృష్టిలో ఇది బూతుపదమేమో! ఇతడి ప్రభుత్వ వ్యవసాయ విధాన పత్రంలో ఈ మాటకి చోటే లేదు. మౌలిక సదుపాయాల రూపకల్పన (అదీ బిజినెస్ స్కూళ్లు, ఎక్స్‌ప్రెస్ రోడ్లు, ఫిల్మ్ సిటీలు, ఫ్లైఓవర్ బ్రిడ్జిలు లాంటివే తప్ప రైతాంగానికి అవసరమయ్యే విద్యుత్ సరఫరా, నీటి పారుదల, రవాణా సౌకర్యం, గోదాముల నిర్మాణం లాంటివి కానేకాదని గ్రహించాలి) పర్యాటక రంగం (అంతర్జాతీయ పర్యాటక పటంలో హైదరాబాద్‌కి స్థానం కల్పించడానికి దోహదపడే 19 పథకాలకు 2,300 కోట్ల రూ॥లు కేటాయింపు) సేవారంగం, సమాచార సాంకేతిక రంగాలలోని అభివృద్ధి ద్వారానే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిని సాధించేయవచ్చని చంద్రబాబు నమ్మబలుకుతున్నాడు. వీటితోనే పేదరికాన్ని రూపుమాపేయవచ్చని ఢంకా భజాయించేస్తున్నాడు. కాదు పోదంటే ప్రపంచబ్యాంకు నుంచి తెచ్చే అప్పులతో పేదరికాన్ని తొలగిస్తానని అంటున్నాడు. అంతే తప్ప భారతదేశం లాంటి వ్యవసాయ దేశంలో వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతాంగ సంక్షేమాలే ఇతర రంగాల అభివృద్ధికి మూలస్తంభాలుగా వుంటాయని చంద్రబాబు ఒప్పుకోడు, చెప్పడు. వ్యవసాయరంగం అభివృద్ధి కావాలంటే అతికొద్ది శాతంగా వుండే భూస్వాములు, ధనికరైతులు మినహా, చిన్న చిన్న భూకమతాలపై ఆధారపడి జీవించే 70-80 శాతంగా వుండే అశేష రైతాంగ జనసామాన్యం భూమిపైనా, వ్యవసాయంపైనా కలిగుండే శ్రద్ధాశక్తులు మమకారం దెబ్బతిని పోకుండా, అవి మరింతగా పెరిగే తీరులో వారికి సహాయ సహకారాలు, నైతిక ప్రోత్సాహం అందివ్వాలి. అంతకంటే ముఖ్యంగా బడా భూస్వాముల చేతుల్లో బంధీ అయిపోయిన, అలానే దేవాలయాల కింద, ప్రభుత్వ పోరంబోకు పద్దు కింద మూలుగుతున్న వేలాది ఎకరాల భూమిని విడుదల చేయించి అత్యధిక శాతంగా వుండే రైతుకూలీలకి, పేద రైతులకి పంచాలి. రాష్ట్రంలో, దేశంలో వ్యవసాయ రంగం అభివృద్ధి కావడమనేది ఈ తీరులోనే సాధ్యం తప్ప చంద్రబాబు, అతడి వ్యవసాయ విధానం చెబుతున్న కాంట్రాక్టు వ్యవసాయం, కార్పొరేట్ వ్యవసాయం, ప్లాంటేషన్ వ్యవసాయాల వల్ల కానే కాదు. చంద్రబాబు వ్యవసాయాభివృద్ధి పథకం అశేష రైతాంగాన్ని భూముల నుంచి, వ్యవసాయం నుంచి వేరు చేసేసి వారి భూముల్లో వారినే కూలీలుగా మార్చేసేది, కాకుంటే పొట్టచేత పట్టుకొని పనికోసం పట్టణాలవేపు పరువులెత్తే దుస్థితిని రైతులనెత్తిన రుద్దేది మాత్రమే1

రాష్ట్రంలో సాగుయోగ్యమైన భూమిలో సుమారు పావు వాటా పడావుగానే పడుంది. 1990ల నుంచి సాగుదల రేటులో ఎలాంటి ఎదుగూ బొదుగూ లేక మడుగునీరు లాంటి పరిస్థితి ఏర్పడింది. భవిష్యత్‌లో ఇది మరింత అధ్వాన్నం కానుంది. ఒకప్పుడు జి.డి.పి.లో 50 శాతానికి మించి ఒక్క వ్యవసాయ రంగం నుంచి వచ్చి చేరేదిగానే వుండేది, అది ఇప్పుడు 30 శాతానికి పడిపోయింది, ఇంకా పడిపోనుంది. 1998లోనే చంద్రబాబు ప్రభుత్వం 3346 కోట్ల రూ॥ల వ్యయంతో కూడిన 'ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పునర్నిర్మాణ పథకం' (APERP) అనేదాన్ని చేపట్టింది. సాగునీరు, విద్య, ప్రాథమిక ఆరోగ్యం, రోడ్లు, పౌష్టికాహారం, ప్రజా వాణిజ్యం తదితర రంగాల అభివృద్ధి పేరుతో చేపట్టబడిన బహుళార్థసాధక ప్రాజెక్టు ఇది. ఇందులో ప్రపంచబ్యాంకు వాటా అంటే అప్పు 2172 కోట్లు. దీని అతీగతీ ఏమిటో ఎవరికీ తెలీదు, తెలిసే అవకాశం లేదు. ఎందుకంటే ఇది చంద్రబాబు ప్రపంచబ్యాంకుల మధ్య గుంభనంగా రూపుదిద్దుకున్న పథకం. బహుశా ఈ పథకంలో 'రోడ్లు' అంటే ఎక్స్‌ప్రెస్ రోడ్లు, నెక్లెస్‌రోడ్లే కావచ్చు; 'విద్య' అంటే బిజినెస్ స్కూల్ కావచ్చు; 'సాగునీరు' అంటే వాటర్‌షెడ్లు, నీటి సంఘాలు కావచ్చు; 'ప్రజా వాణిజ్యం' అంటే రైతుబజార్లు, డ్వాక్రా గ్రూపులు కావచ్చు. ఇలా ఊహించినా అందనివి ఇందులోని 'ప్రాథమిక ఆరోగ్యం', 'పౌష్టికాహారం' అనేవి. చంద్రబాబు పథకాల కుప్పలోంచి ఈ పాత పథకాన్ని వెతికి పట్టుకోవడం కష్టం కనుక దీన్ని ఇక్కడతో ఆపుదాం. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (C&AG) నివేదిక ప్రకారం రాష్ట్ర ఆదాయ వనరుకి రెట్టింపుగా వ్యయపద్దు పెరిగిపోతోంది. ప్రభుత్వ ఖజానా ఖాతా లోటు ఎకాఎకిన 51 శాతానికి ఎగబాకింది. ఇదీ చంద్రబాబు ప్రభుత్వ అభివృద్ధి పథకాల నిర్వాకం.

కేంద్రంలోని వాజ్‌పేయి ప్రభుత్వం, అంతకు మించిన దూకుడుతో రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం అనుసరిస్తున్న సరళీకృత విధానాల మంచిచెడుల గూర్చి లోతుగా అధ్యయనం చేస్తూ వస్తున్న ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్తలు ఏమంటున్నారో చూద్దాం! 'సెంటర్ ఫర్ ఇకనామిక్ స్టడీస్ అండ్ ప్లానింగ్'లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా వుంటున్న డా॥ అరుణ్‌కుమార్ ఏమంటాడంటే ''1999-2000 సం॥లో దేశ జనాభాలో కేవలం 0.05 శాతంగా వుండే ఒక పిడికెడు మంది స్టాక్ మార్కెట్‌లో నాలుగు లక్షల కోట్ల రూ॥లను ఆదా చేసుకున్నారు. దేశ జనాభాలో 67 శాతం మంది తమ జీవనాధారంగా ఆధారపడి వుండే వ్యవసాయ రంగం యొక్క మొత్తం సాంవత్సరిక ఆదాయానికి ఇది సమానం. ఈ తీరులో ఈ సరళీకృత విధానాలనేవి సమాజంలో తీవ్ర అసమానతలు పెరిగిపోడానికే దారితీస్తాయి''. 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్' (IIPA)లో సీనియర్ ఆర్థికవేత్తగా వుంటున్న డా॥ కమల్ నాయన్ కాబ్రా ఏమంటున్నాడంటే ''సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు విస్తృత స్థాయిలో మెరుగుపడాలంటే వ్యవసాయం లాంటి ప్రాథమిక రంగంలో విస్తృతస్థాయి ఎదుగుదల అవసరం. ఇందుకు భిన్నంగా సరుకులు-సేవల మధ్య సమతూకం దెబ్బతినేస్తూ జరిగే ఎదుగుదల ప్రతికూల ఎదుగుదలగానే వుంటుంది''. డా॥ కుమార్ అనే మరో ఆర్థిక వేత్త ఏమంటాడంటే ''దేశ జనాభాలో కేవలం మూడు శాతం మందే ఈ సరళీకృత విధానాల వలన లబ్ది పొందుతున్నారు. దేశ జనాభాలో 67 శాతం మంది వ్యవసాయ రంగంలోనే పనిచేస్తున్నారు. వీరంతా జి.డి.పి.లో నాల్గవ వంతుతో (25 శాతం) సరిపెట్టుకుంటున్నారు. కాగా, దేశ జనాభాలో కేవలం 20 శాతంగా వుండే సర్వీసు రంగంలో పనిచేసేవారు జి.డి.పి. నుంచి సగం కంటే ఎక్కువగానే పొందుతున్నారు''.

ప్రపంచబ్యాంకు చెప్పే అర్థశాస్త్ర పాఠాలు తప్ప ఇలాంటి ఆర్థిక శాస్త్రవేత్తలు చెప్పే పాఠాలు చంద్రబాబు చెవికెక్కవు. ప్రపంచబ్యాంకు నిర్దేశించే సరళీకృత విధానాలు, ప్రపంచీకరణ సూత్రాలు ప్రాతిపదికగా రూపుదిద్దుకున్న రాష్ట్ర వ్యవసాయ విధానం ఈ రాష్ట్రాన్ని పెను వినాశనం వేపే పరుగులెత్తిస్తుంది. చిన్న చిన్న భూకమతాలపైనే ఎలాగోలాగ బతుకు బండి ఈడ్చుకొస్తున్న అశేష రైతాంగం వారి భూముల నుంచి వెళ్ళగొట్టబడి వేరైపోతారు, ఆ భూములే భారీ వ్యవసాయ క్షేత్రాలుగా మారిపోతాయి, భూములు పోగొట్టుకున్న రైతులంతా తమ భూములతోనే ఏర్పడిన వ్యవసాయ క్షేత్రాలలో కూలీలుగా మారిపోతారు. ఆ రైతుకూలీలు సృష్టించే సంపదలన్నీ సంపన్న దేశాలకి తరలి పోతాయి. పల్లెలు వల్లకాడులు అవుతాయి; పట్టణాలు మురికి కూపాలవుతాయి; పట్టణ-గ్రామీణ సమతుల్యత దెబ్బతింటుంది; రైతుల ఆకలిచావులు ఆత్మహత్యలు నిత్యకృత్యమై పోతాయి, ఒక్క మాటలో చెప్పాలంటే చంద్రబాబు పాలనలో ఆంధ్ర రాష్ట్రం అనతి కాలంలోనే మరొక ఇథియోపియాగాను ఇంకొక మొరాకోగాను మారిపోయే పెను ప్రమాదం పొంచి వుంది. ఒకప్పుడు ఆఫ్రికా ఖండపు ధాన్యాగారాలుగా, అన్నదాతలుగా విలసిల్లిన ఈ దేశాలు ప్రపంచబ్యాంకు వాటిపై రుద్దిన అప్పులు, ఆంక్షలు, క్రూర నేర విధానాల పుణ్యమా అని కటిక దరిద్రానికి, అంతులేని రోగాలకి, ఆకలి చావులకి నిలయాలుగా మారిపోయాయి.

అయితే రాష్ట్ర ప్రజానీకం, ప్రత్యేకించి రాష్ట్ర రైతాంగం ఈ పెనుముప్పుని, పెను వినాశనాన్ని ఎదిరించి నిలిచి పోరాడుతారే తప్ప వాటికి మౌనంగా తలవంచేయరు. అలా తలవంచేయడాన్ని వారు వెనకేసుకున్న వీరోచిత త్యాగ సంప్రదాయాలతో కూడిన పోరాట చరిత్ర అనుమతించదు. పైగా మహత్తర నక్సల్‌బరి, శ్రీకాకుళ సాయుధ రైతాంగ పోరాటాలకి నాయకత్వం వహించిన సి.పి.ఐ. (యం-యల్) వారసత్వాన్ని దృఢంగా నిలబెడుతూ దేశ వ్యాపిత వర్గ విప్లవోద్యమ నిర్మాణంలో తలమునకలుగా పనిచేస్తున్న సి.పి.ఐ. (యం-యల్) (పీపుల్స్‌వార్) పురిటిగడ్డ, ఆ పార్టీ ఉద్యమాలు బలంగా వుంటున్నదీ ఆంధ్ర రాష్ట్రమే కావడం అదనపు విశిష్టాంశం. కనుక ఈ పార్టీ నాయకత్వంలో రాష్ట్ర రైతాంగం మరో యుద్ధభేరి మోగిస్తారు, ఆ యుద్ధంలో వారు అజేయులుగాను విజయులుగానే రుజువవుతారు. సామ్రాజ్యవాదులు, ప్రపంచబ్యాంకు, వారికి ఊడిగం చేసే చంద్రబాబులు చరిత్ర పెంటకుప్పపై ఎంగిలాకులుగా మిగులుతారు! ❑

---

(18 వ పేజీ తరువాయి.....)

దళం కూడా పాల్గొని అమరులను స్మరిస్తూ ప్రదర్శనలిచ్చింది. సుమారు 20 గ్రామాల ప్రజలు ఈ సభకు వచ్చారు.

గూడెం మండలం మండపల్లిలో సుమారు 10 గ్రామల ప్రజలతో 350 మందితో స్థూపావిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా కూడా జె.యన్.యం. దళం సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చింది.

ఈ సభలకు మన సంఘాల నాయకులు అధ్యక్షత వహించగా ఏరియా కమిటీ కార్యదర్శి ఉపన్యసించాడు. కేంద్ర నాయకుల అమరత్వాన్ని ఎత్తిపడుతూ కా॥ శ్రీధర్, బాలక్రిష్ణల సాహసాలను ఎలుగెత్తి చాటుతూ దిక్కులు పిక్కటిల్లే నినాదాలతో ఈ సభలు విజయవంతంగా ముగిసాయి. శత్రువు సమీపంలోనే వున్నాడని తెలిసే గుండె నిబ్బరంతో ధైర్యంగా, ఉత్సాహంగా విప్లవ ప్రజానీకం పాల్గొన్నారు. తాండవ ఏరియాలో మరో 20 గ్రామాలలో గ్రామగ్రామాన మట్టితో, రాళ్ళతో స్థూపాలు నిర్మించుకుని సంస్మరణ సభలు ఎక్కడికక్కడ జరుపుకున్నారు.

విశాఖ జిల్లా ఎల్లవరం ఏరియాలో పలకజీతి ప్రాంతంలో ఆగస్టు 2న సుమారు 20 మంది సాయుధ దళ సభ్యులతో రాష్ట్ర, డివిజన్ నాయకత్వం సమక్షంలో 500 మంది ప్రజలతో స్థూపావిష్కరణ జరిగింది. మండుటెండలో, నిప్పులు చెరిగే నిర్బంధంలో అమరుల వూపిరులే చల్లని గాలులుగా తలుస్తూ విషాద బాధాతప్త హృదయాలతో సభకు పురికివచ్చిన వందలాదిమంది ప్రజలు విడతలు, విడతలుగా దిక్కులు పిక్కటిల్లే నినాదాలతో ర్యాలీగా వచ్చారు. ఇటీవలే జరిగిన విప్లవకర భూసంస్కరణలను ఎత్తిపడుతూ, భూమికి, రాజ్యాధికారానికి మధ్యగల సంబంధాన్ని నినదిస్తూ తరలివచ్చిన ప్రజలను చూసిన పత్రికా విలేకరులు అచ్చెరువొందారు. తుపాకీ రాజ్యం చలాయిస్తదన్న ప్రభుత్వ దుష్ప్రచారంలో వాస్తవమెంతో, నక్సలైట్లకు ప్రజల మద్దతు ఎంత వుందో బూర్జువా పత్రికలకు రాయక తప్పని స్థితి విప్లవ ప్రజల చొరవవల్లే కల్గింది. సుమారు ఒంటిగంటకు జె.ఎన్.యం. కళాకారుల ప్రదర్శనలతో ఏ.ఆర్.సి.యస్. నేత జెండా ఆవిష్కరించగా గ్రామరాజ్య కమిటీ అధ్యక్షుడు స్థూపాన్ని ఆవిష్కరించాడు. ఏరియా కమిటీ సెక్రటరీ కా॥ ఆనంద్ అధ్యక్షత వహించాడు. ఈ సందర్భంగా జె.ఎన్.యం. ప్రదర్శనలు కా॥ శ్యాం స్మృతి గీతాలను ఆలపిస్తుంటే సమస్త ప్రజానీకం కంటతడిపెట్టారు. ప్రియతమ నాయకులకు మనసారా నివాళులర్పించారు. తమ శ్రమదానంతో కట్టిన ఈ స్థూపాన్ని పోలీసులు కూల్చడానికి వస్తే సాయుధంగా ప్రతిఘటించాలని శపథం చేసారు. రాష్ట్రకమిటీ సభ్యుడు కా॥ బాలక్రిష్ణ ఈ సందర్భంగా మాట్లాడాడు. బాలల సంఘాల సభ్యులు వింటిబద్దలతో స్థూపం ముందు ప్రతినబూనారు. ఇదే సందర్భంగా ఆదివాసీల నుండి ఎదిగివచ్చిన నాగులకొండ శాక్ కార్యదర్శి కా॥ జగన్ చేతుల మీదుగా విప్లవకర భూసంస్కరణలు అమలయిన గ్రామాల్లో పట్టాలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమం తదనంతరం ఈస్ట్ రీజియన్ కమిటీ సభ్యుడు డివిజన్ కమిటీ కార్యదర్శి కా॥ చలపతి జూలై 28 విశిష్టతను నొక్కిచెపుతూ పత్రికలకు ఇంటర్వ్యూలు ఇచ్చాడు.

ఈ సందర్భంగా జరిగిన సభ, ఇంటర్వ్యూలు పత్రికల్లో రావడంతో శత్రుగుండెల్లో భూకంపం రేగగా పీడిత ప్రజల, విప్లవ సానుభూతిపరులను ఉత్తేజ పరిచాయి. ఎల్లవరం ఏరియా దబ్బ ప్రాంతలో సుమారు 150 మంది ప్రజలు సాయుధ దళం సభ నిర్వహించుకున్నారు.

అమరుల సంస్మరణ వారం సందర్భంగా మొత్తంగా డివిజన్ వ్యాప్తంగా చిన్నా చితక సభలు సుమారు 100 వరకు వుండగా వేలాదిమంది ప్రజలు పాల్గొని తమ నాయకులకు జోహార్లు చెప్పారు. ❑

# దక్షిణ తెలంగాణా రిపోర్టులు

**4 ఏళ్ళుగా తప్పించుకు తిరుగుతూ, చివరకు పట్టి కరచిన ఇన్‌ఫార్మర్ గాలిరెడ్డి**

నిషేధాలు, నిర్బంధాల మధ్యన కూడా; మన ఉద్యమం అభివృద్ధి చెందటం కంటగింపుగా మారిపోయింది. దాంతో ప్రభుత్వం మరింత కొత్త కొత్త పన్నాగాలతో ముందుకొస్తుంది. దక్షిణ తెలంగాణాలో గెరిల్లాజోన్ సన్నాహక దశ కర్తవ్యాలను పూర్తిచేసే కర్తవ్యాలను వేగవంతం చేయాలని మనం నిర్ణయించుకోగా, శత్రువు మన దళాలనేగాక, సంఘ నాయకత్వాన్ని కూడా దెబ్బతీసి, గ్రామాల్లో మనం ఏర్పరచాలనుకుంటున్న నిర్మాణాలకు గండి కొట్టడానికి, నాయకత్వం లేకుండా చేయటానికి సంఘ నాయకత్వాన్ని కూడా అరెస్టులు చేసి, చిత్రహింసలు పెట్టి, బూటకపు ఎన్‌కౌంటర్లలో కాల్చిచంపటం మొదలుపెట్టాడు. మన దళాల, సంఘాల ఆచూకీని తెలుసుకోవటం కోసం, ఎక్కడికక్కడ ఇన్‌ఫార్మర్ యంత్రాంగాన్ని ఏర్పరచుకోవటం, అందుకోసం విచ్చలవిడిగా డబ్బులు వెదజల్లటం చేస్తున్నాడు. అందులో భాగంగానే మహబూబ్‌నగర్ జిల్లాలో కూడా మన దళాల ఏరియాలో ఇన్‌ఫార్మర్ యంత్రాంగాన్ని ఏర్పరచుకోవటం, జిల్లాలో కూడా మన దళాల ఏరియాలో ఇన్‌ఫార్మర్ యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. గుంటూరు జిల్లా నుండి వచ్చి అచ్చంపేట ఏరియా ఉడిమిల్ల గ్రామంలో స్థిరపడి, భూస్వామిగా మారి పెత్తందారుగా వ్యవహరిస్తూ వచ్చిన గాలిరెడ్డిని సుగాలి కులానికి చెందిన చుక్కానాయక్, గోవిందలను ఇన్‌ఫార్మర్‌లుగా మార్చుకున్నారు. అదే గ్రామానికి చెంది, అచ్చంపేటలో స్పెషల్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న హరికిషన్‌తో మిలాఖత్ అయి, గ్రామంలోని సంఘ నాయకులను పట్టించటానికి ఒప్పందం కుదుర్చుకున్నారు. దాన్లో భాగంగా గ్రామరక్షక దళ కమాండర్ అయిన కా॥ ముత్యాల ఆంజనేయులును 28-12-1996న పట్టించారు. ఆ కామ్రేడ్‌ను 'ఐనోలు' దగ్గర పోలీసులు కాల్చిచంపి ఎన్‌కౌంటర్ కట్టుకథ అల్లారు. అలాగే సంఘనాయకుడు కా॥ అవుట శ్రీను, మాజీ దళ సభ్యుడు, చెంచు గిరిజనుడు అయిన మండ్లి హన్మయ్యలను 27-11-97న గ్రామంలో పోలీసులకు పట్టించారు. వాళ్ళని 'పెట్రోల్‌సెన్' దగ్గర పోలీసులు కాల్చిచంపారు. ఈ ముగ్గురినీ పట్టిచ్చినందుకుగాను అచ్చంపేట సి.ఐ. వీళ్ళకి లక్ష రూపాయలు ఇవ్వగా, ముగ్గురూ దాన్ని పంచుకున్నారు.

ఈ ఇన్‌ఫార్మర్ల గుట్టు తెలిసిన దళం, బోడ్కా, గోవింద్‌లకు దేహశుద్ధి చేయగా, అన్ని విషయాలు బయటపడినాయి. దాంతో గాల్‌రెడ్డి పోలీసుల సంరక్షణలో అచ్చంపేటలో కాపరం పెట్టాడు. తన ఇన్‌ఫార్మర్ గిరీని అప్పటికీ మానుకోకుండా, అక్కడనుండే గ్రామంతో సంబంధాలు కొనసాగిస్తూ, సమాచారం సేకరించి, ఎప్పటికప్పుడు పోలీసులకు చేరవేస్తూ, ఉద్యమానికి తీవ్ర ప్రతిబంధకంగా మారాడు. ఇక వాడిని ఉపేక్షించటం వలన, మరింత నష్టాలు కలిగే పరిస్థితి ఏర్పడటంతో వాడిని ఖతం చేయాలని పార్టీ నిర్ణయించింది. శత్రు పహారాలో, అచ్చంపేట టౌన్‌లో వుంటున్న వాడిని ఖతం చేయటం కోసం ఒక యాక్షన్ టీంను ఏర్పరచింది. ఆ యాక్షన్ టీం ప్రజల సహకారంతో వాడి ఇంటిదగ్గరే వాడిని మట్టుబెట్టింది. నీడు మట్టి కరవడం, ఏరియాలోని మిగిలిన ఇన్‌ఫార్మర్లకు ఒక హెచ్చరిక కూడా.

**50 సం॥ల చైనా వార్షికోత్సవ బహిరంగ సభ**

రామాయంపేట మండలం దొంగల ధర్మారం గ్రామంలో మేలో చైనా వార్షికోత్సవాల సందర్భంగా ధర్మారంలో బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఆరోజు రాత్రి 8 గంటలకు దళం ఊరేగింపుగా పోయి వ్యవసాయక విప్లవం వర్ధిల్లాలి, చైనా వార్షికోత్సవం వర్ధిల్లాలి, ప్రపంచ ప్రజలారా ఏకం కండి, పీపుల్స్‌వార్ వర్ధిల్లాలి, నూతన ప్రజాస్వామిక విప్లవం వర్ధిల్లాలి మొదలగు నినాదాలతో హరిజనవాడ నుండి మొదలైన ఊరేగింపు గ్రామ ప్రధాన వీధులగుండా పోయి గ్రామం మధ్యలో గల రచ్చకట్ట దగ్గర బహిరంగసభ పెట్టడం జరిగింది. సభకు ఇందూప్రియాల్ దళ శాక్ కార్యదర్శి అధ్యక్షత వహించి, చైనా విప్లవ వార్షికోత్సవం మనం జరుపుకోవాల్సిన అవసరాన్ని వివరించాడు. చైనా విప్లవం వెలుగులోనే భారతదేశంలో కూడా దీర్ఘకాలిక సాయుధ పోరాటం ద్వారానే మన దేశంలో, ప్రపంచవ్యాప్తంగా విప్లవం విజయవంతమై పేద ప్రజలు పరిపాలించే సమసమాజం సాధ్యమౌతుందని ఆయన ప్రజలకు పిలుపునిచ్చాడు. మధ్య మధ్యలో పాటలు పాడటం జరిగింది. చివరగా ఆ ఊరి ప్రజలు పార్టీకి ఆర్థిక సహాయం 82 రూ॥లు ఇచ్చారు. సభకు 200 మంది ప్రజలు హాజరయినారు.

**బూటకపు ఎదురుకాల్పుల్లో అమరుడైన కా॥ లక్ష్మీ నారాయణకు విప్లవ జోహార్లు**

జూన్ 25న కరువుపై ప్రచారం చేసి తిరిగి వస్తున్న కామ్రేడ్ లక్ష్మీ నారాయణను పోతెపల్లి గ్రామం వద్ద పోలీసులు అరెస్ట్ చేసి తీవ్ర చిత్రహింసలకు గురిచేస్తున్నా లెక్కచేయకుండా భరించి పార్టీ రహస్యాలు కాపాడి తన ప్రాణాన్ని పోరుకు అంకితం చేసిన కా॥ లక్ష్మీ నారాయణకు విప్లవ జోహార్లు.

వెల్దండ మండలం గుండాల గ్రామంలో నిరుపేద దళిత వలసకూలీ కుటుంబంలో కా॥ లక్ష్మీ నారాయణ పుట్టాడు. పుట్టింది గుండాల గ్రామంలో అయినా తాను పెరిగింది మాత్రం వలస ప్రాంతాలలోనే. తన ఊరుకన్నా ఇతర పట్టణాలు, పల్లెలే ఎక్కువ పరిచయం వుంటాయి. పలాన పట్టణం అనేది లేకుండా కలియతిరిగి రిక్షా తొక్కాడు. కొడవలి పట్టి కోత కోసాడు. మట్టి తట్టలెత్తినాడు. పాలమూరు లేబర్ తమ శక్తిని ధారపోసి నిర్మించిన కట్టడాలలో ఎక్కడో ఒకచోట కా॥ లక్ష్మీ నారాయణ శ్రమ ఇమిడి వుండటం ఖాయం. ఈ వలసకూలీ మరో వలసకూలీని పెళ్ళి చేసుకున్నాడు. రెండు చేతులకు నాలుగు చేతులు కష్టం కలిసి చేసారు. తనకు ముగ్గురు పిల్లలు. కుటుంబ సభ్యుల సంఖ్య పెరిగిన కొద్దీ అదనపు పని పెరిగింది. కన్న కష్టాలు పడి కుటుంబాన్ని పెంచి పోషించాడు. కాయకష్టం చేసిన రోజు పూటకే సరిపోతున్న తీరును జూసి తనవలే తన

(తరువాయి 17వ పేజీలో......)

# అమెరికా పర్యటనలో అమెరికన్ యజమానులకు దాసోహమన్న వాజపేయి! బిల్‌గేట్స్ ముందు పాకులాడిన రాష్ట్రాల ముఖ్యమంత్రులు !!

భారతీయ దళారీ పాలకుల దాస్య ప్రవృత్తి వికారం కల్గించే స్థాయికి చేరుకుంటోంది. ఒకవైపు ప్రధాని వాజ్‌పేయి రుణాల కోసం బిక్షాపాత్ర చేతబట్టి మరీ విదేశాల్లో అడుక్కొంటూండగా మరోవైపు తమ తమ రాష్ట్రాలలో పెట్టుబడులు పెట్టాలంటూ 12 రాష్ట్రాల ముఖ్యమంత్రులు బిల్‌గేట్స్ ముందు చేయిచాపడంలో పోటీలు పడ్డారు. ఇక మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి రాజా దిగ్విజయ్‌సింగ్ అయితే కేవలం 400 అమెరికన్ డాలర్లను (18,000 రూ॥లు) అడుక్కోవడానికి సైతం సిద్ధపడిపోయాడు. ఆత్మగౌరవమన్నది ఏమాత్రం లేని ఈ దళారీ తొత్తులు విదేశీ యజమానుల ముందు తమ దాస్య ప్రవృత్తిని నిరూపించుకోవడంలో పోటీపడుతున్నారు. ఈ క్రమంలో బానిసల్లోకెల్లా పెద్ద బానిసలుగా తేలిన వారికి కాసిన్ని రొట్టెముక్కలు దొరికాయి. అయితే అలా రాలిన ప్రతి డాలరూ మన దేశం నుండి 10 డాలర్లను అదనంగా కొల్లగొట్టుకు పోవడానికి ఉద్దేశించబడినట్టిదే.

మొదటగా మనం, అతిగా ఊదరగొట్టబడిన వాజ్‌పేయి 13రోజుల అమెరికా పర్యటనకేసి చూద్దాం. ఇతగాడి పర్యటనా కాలంలో చాలాభాగం అమెరికాకు మనదేశాన్ని అమ్మివేసేందుకు; స్వలాభం కోసం దేశాన్నే విడిచిపెట్టి పోయిన అమెరికా భారతీయ కోటీశ్వరుల ప్రయోజనాలు నెరవేర్చేందుకు; హిందూ జాతీయ దురహంకారులతో అంటకాగడానికి ఖర్చై పోయింది. వాజ్‌పేయి అమెరికా పర్యటనను దండగమారి పనిగా దాదాపు ప్రతిపక్షాలన్నీ విమర్శించాయి. ఒక దేశ ప్రధానిగా తన పాత్రను నిర్వహించడానికంటే ఇతడు దత్తపుత్రిక వద్ద గడపటానికే తన సమయాన్నంతా వెచ్చించాడన్నది నిజమే కావచ్చు కానీ, అదే సమయంలో అమెరికా ప్రభువులు పెట్టమన్న చోటల్లా ఇతగాడు సంతకాలు పెడుతూ పోయాడు. రాజకీయపరంగా, ఆర్థికపరంగా, సైనికపరంగా సైతం భారతదేశ ప్రయోజనాలను అమెరికా సామ్రాజ్యవాద రథచక్రాలకు కట్టిపడివేసే క్రమానికి వాజ్‌పేయి పర్యటన మరింతగా తోడ్పడింది.

### రాజకీయ దాస్యం

అమెరికన్ యజమానులను ఉబ్బేయటంలో వాజ్‌పేయికి అడ్డూ ఆపూ లేకుండా పోయింది. అమెరికా రాబందులకు ఇష్టమైనదల్లా అప్పనంగా వడ్డించటం, అమెరికా విదేశీ విధానానికనుగుణంగా ప్రకటనలు చేయడం, మన దేశానికి సంబంధించిన ప్రతి అంశాన్ని అమెరికన్లకు అప్పగించటం వంటివి వాజ్‌పేయి కార్యక్రమంలో భాగమైపోయాయి. ''మునుపెన్నటికంటే ఈరోజు భారత్, అమెరికాలు స్నేహితులు, భాగస్వాములుగా వున్నాయం''టూ వాజ్‌పేయి ప్రకటించాడు. అమెరికాపై భారతదేశం ఆధారపడటం పెరుగుతుండటాన్ని అతడు 'సహజ మిత్రత్వం'గా అభివర్ణించాడు. 'క్లింటన్ భారత్ పర్యటన చారిత్రకమైనది'గా అతడు ప్రకటించాడు. మనదేశంపై అమెరికా ఆధిపత్యం, ఆజమాయిషీకి సంబంధించిన అంశానికొచ్చినపుడు, భారత్ ప్రయోజనాల కోసం విరామం లేకుండా పాటుపడుతున్న అమెరికన్ శాసనసభ్యుల ప్రయత్నాలను వాజ్‌పేయి ప్రశంసించాడు.

ఈ సామ్రాజ్యవాద నియంతల ముందు వాజ్‌పేయి సాగిలపడుతూండగా మరోవైపు అమెరికా పాలనా యంత్రాంగం భారతదేశాన్ని హీనాతిహీనంగా చూడటం సాగించింది. పైగా వాజ్‌పేయిని మరింతగా దాసోహపర్చుకోడానికి చెంపపెట్టు కూడా పెట్టింది. వాజ్‌పేయి, భారత్ పర్యటనను అమెరికా ప్రచార సాధనాలు పట్టించుకోలేదు. అమెరికా కాంగ్రెస్ జాయింట్ సెషన్‌లో వాజ్‌పేయి ప్రసంగించినపుడు కేవలం 70 మంది కాంగ్రెస్ సభ్యులు మాత్రమే హాజరైనారు. మొత్తం కాంగ్రెస్ సభ్యులలో వీరు 20 శాతం మాత్రమే. (కాగా ఈ సమావేశం ఎంత అతి ప్రచారానికి గురైందంటే వాజ్‌పేయి ప్రసంగిస్తున్నపుడు కాంగ్రెస్ సభ్యులు 21 సార్లు చప్పట్లు కొట్టారని, ప్రసంగం ముగిశాక గౌరవ సూచకంగా లేచి నిలబడినారని భారతీయ పత్రికలు ప్రకటించాయి). కాగా ఈ సమావేశంలో భర్తీ కాని కాంగ్రెస్ సభ్యుల సీట్లను ఉద్యోగులు, స్కూలు పిల్లలు పూరించారు. ఇకపోతే, భారత్-పాకిస్థాన్‌ల మధ్య కాశ్మీర్ సమస్యే అత్యంత కీలకమైనదిగా ప్రకటిస్తూ క్లింటన్ చివర్లో బాంబుపేల్చి, కాశ్మీర్ సమస్య మధ్యవర్తిత్వానికి తన సేవలందిస్తానంటూ మరోసారి ప్రతిపాదించాడు.

అమెరికా డిమాండ్లలో చాలా వాటిని వాజ్‌పేయి అంగీకరించినా మరోవైపు అమెరికా ఒక్కటంటే ఒక్క భారతీయ డిమాండును కూడా ఆమోదించలేదు. పోఖ్రాన్ అణుపరీక్షల సందర్భంగా భారతదేశంపై విధించిన ఆంక్షలను ఎత్తివేయడానికి క్లింటన్ ప్రభుత్వం తిరస్కరించింది. స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాతో సహా రెండు ప్రభుత్వరంగ బ్యాంకులకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవడాన్ని వెనక్కు తీసుకొనే అంశంపై అమెరికా భారతదేశానికి ఇంకా ఆమోదం తెలపాల్సే వుంది. దీనికి అదనంగా వాజ్‌పేయి, క్లింటన్ విడుదల చేసిన ఉమ్మడి ప్రకటనలో, సిటిబిటి ఉనికిలోకి వచ్చేంతవరకూ తాను అణుపరీక్షలకు దూరంగా వుంటానని, సిటిబిటిలోని వివాదాస్పదమైన నిబంధనను (Entry into Force) వ్యతిరేకించనని భారతదేశం లాంఛనంగా ప్రకటించింది. అణువిచ్ఛిత్తి సాధనాల ఉత్పత్తిని ఆపివేయాలంటూ భారతదేశంపై అమెరికా సాగిస్తున్న ఒత్తిడిని ఈ ఉమ్మడి ప్రకటన ప్రతిబింబించింది.

వాజ్‌పేయి తన సమయాన్ని అమెరికా ప్రభుత్వ అత్యున్నతాధికారులతో కలిసిమెలిసి తిరగడానికే వెచ్చించాడు. అమెరికా సెనేట్ విదేశీ సంబంధాల కమిటీతో, అంతర్జాతీయ సంబంధాల కమిటీతో హౌస్ మైనారిటీ లీడర్ రిచర్డ్ గెఫార్ట్‌తో, సెనేట్ విదేశీ సంబంధాల కమిటీ ఛైర్మన్ జెస్సీ హెల్మ్స్, ఇతర సభ్యులతో;

హౌస్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ కమిటీ ఛైర్మన్ బెంజిమిన్ గిల్మన్, ఇతర సభ్యులతో వాజ్‌పేయి సమావేశమైనాడు. భారతదేశం తరపున వ్యవహారాలు నడిపే అమెరికా కాంగ్రెస్‌లోని 'ఇండియా కాకస్' ఛైర్మన్ ఇచ్చిన విందుకు కూడా వాజ్‌పేయి హాజరైనాడు. ఈ 'ఇండియా కాకస్' ఇప్పుడు అమెరికా కాంగ్రెస్‌లోని శక్తిమంతమైన 'ఇజ్రాయిల్ కాకస్' కంటే పెద్దది.

ఈ పర్యటనతో మనదేశ జీవనాడిపై అమెరికా పట్టును బిజెపి ఆధ్వర్యంలోని ప్రభుత్వం మరింతగా బిగించింది. క్లింటన్ భారత్ పర్యటనతో మొదలైన అత్యున్నత స్థాయి సంప్రదింపులు వాజ్‌పేయి అమెరికా పర్యటనతో పూర్తి స్థాయిలో అమల్లోకి వచ్చాయి. ప్రధాని, రాష్ట్రపతే కాదు దేశంలోని సీనియర్ క్యాబినెట్ అధికారులు సైతం ఇప్పుడు అమెరికాతో నిత్య సంబంధాలలోకి వచ్చారు.

### 'హిందుత్వ' తురుపు ముక్క

ఇస్లామిక్ శక్తుల ప్రమాదానికి వ్యతిరేకంగా భారతదేశాన్ని బలిపశువుగా ఉపయోగించుకునేందుకుగాను 'హిందూత్వ' తురుపు ముక్కను ప్రోత్సహించే విషయమై అమెరికా సామ్రాజ్యవాదులు పెద్దగా విముఖత చూపనట్లుగా కనబడుతోంది.

అమెరికాలోని స్టేటన్ ఐలండ్‌లో విశ్వహిందూ పరిషత్ ఏర్పర్చిన సభలో వాజ్‌పేయి ప్రసంగించటమే కాదు, అతడు బహిరంగంగానే హిందూ జాతీయ దురహంకార ప్రకటనలు గావించాడు. 108 మంది సాధువులతో సహా 7000 మంది హాజరైన సభను వుద్దేశించి మాట్లాడుతూ తాను మొదట స్వయంసేవక్‌నని తర్వాతే ప్రధానమంత్రినని వాజ్‌పేయి చెప్పాడు. బాబ్రీమసీదు ప్రాంతంలో రామమందిరం నిర్మాణాన్ని పూర్తి చేయడంపై ప్రధాని హామీ ఇస్తారా అని స్వామి సత్యమిత్రానంద అడిగిన ప్రశ్నకు వాజ్‌పేయి ''నాకు మూడింట రెండొంతుల మెజారిటీ వచ్చివుంటే నేను కలలుకనే భారతదేశాన్ని నిర్మించగలిగేవాడిని'' అంటూ సమాధానమిచ్చాడు. పార్లమెంట్‌లో మెజారిటీ వుంటే వాజ్‌పేయి రామమందిరాన్ని నిర్మిస్తాడనే దీనర్థం. ఈరెండు ముఖాల రాబందు తన 'ఉదారవాద' ముసుగును కొనసాగించుకునేందుకుగాను ఆ తర్వాత తన తొలి ప్రకటనలను వదిలించుకోవాలని చూశాడు.

దీనికితోడుగా, అమెరికా సంపూర్ణామోదంతో విశ్వహిందూ పరిషత్ ఐక్యరాజ్య సమితిలో ప్రభుత్వేతర సంస్థగా సంప్రదింపులు జరపగల ప్రతిపత్తిని పొందింది. మరింత ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే 'కాంగ్రెస్ జాయింట్ సమావేశం'లో వాజ్‌పేయి ప్రసంగానికి ముందు ఒక హిందూ పుజారి చేత వేద శ్లోకాలను కూడా ఈ అమెరికా కాంగ్రెస్ సభ్యులే చదివింప జేశారు.

### పూర్తిగా ఆర్థిక లొంగుబాటు

వాజ్‌పేయి పర్యటనా కాలంలో అమెరికా, ఇండియాలు ఆరు బిలియన్ డాలర్ల విలువైన ఐదు వాణిజ్య ఒప్పందాలపై సంతకం చేశాయి. విద్యుత్ రంగంలో, (ఇందుకు గాను పలు ఒప్పందాలపై సంతకాలు జరిగాయి) శాస్త్ర సాంకేతిక రంగంలో (వ్యవసాయిక, జీవ సాంకేతిక రంగంతో సహా) పర్యావరణ సమస్యలు, ఆరోగ్య సంరక్షణ రంగాల్లో సహకారం కూడా ఈ ఒప్పందాలతో వున్నాయి. దీంతోపాటుగా భారతదేశంలో అమెరికా ఎగుమతులకు ప్రోత్సాహం కల్గించే లక్ష్యంతో అమెరికా ఇండియాకు వాణిజ్య సహాయం (ట్రేడ్ ఫైనాన్సింగ్), వాణిజ్య రుణాలకుగాను బిలియన్ డాలర్లను ప్రకటించింది. నిస్సందేహంగానే ఈ రుణాలు అమెరికా సరకులను కొనేలా నిర్బంధిస్తాయి. దీనికి తోడుగా రెండు పక్షాలూ చమురు ధరలు, వాణిజ్యం, విత్తం, పరిశుద్ధ ఇంధనం, ఎయిడ్స్ వ్యాధిపై అప్రమత్తత, పౌర విమాన రంగం, సమాచార సాంకేతిక రంగం, ద్వంద్వ పన్నులు వంటి అనేక ఇతర రంగాలలో సహకారం కోసం కూడా ముందడుగేశాయి. నిజానికి వాజ్‌పేయి పర్యటన ముగిసిన వెంటనే ఈ అంశాలపై చర్చలకుగాను అత్యున్నత స్థాయి సమావేశాలు మొదలయినాయి. పైగా టెలీ కమ్యూనికేషన్ల గురించి చర్చించడానికై అమెరికా ఫెడరల్ కమ్యూనికేషన్స్ కమీషన్ ఛైర్మన్ సెప్టెంబర్ చివర్లో కొత్త ఢిల్లీకి వచ్చాడు.

విదేశీ పెట్టుబడికి టెలికామ్ రంగం తలుపులు తెరవటం ద్వారా అమెరికా నుంచి బయలుదేరే ముందు తన విశ్వసనీయతను నిరూపించుకున్నాక వాజ్‌పేయి 400 మంది అమెరికా అత్యున్నత వాణిజ్య కార్యనిర్వాహకాధిపతులను ఉద్దేశించి (భారత పరిశ్రమల శాఖ దీన్ని ఏర్పర్చింది) ప్రసంగిస్తూ అమెరికా ప్రధాన బడితొత్తుగా ముందుకొచ్చాడు. నిర్ద్వంద్వంగా తన బానిసత్వాన్ని ప్రదర్శిస్తూ వాజ్‌పేయి వచ్చే సం॥రం నుండి భారతదేశంలో అమెరికా పెట్టుబడులను ఐదు బిలియన్ డాలర్లకు పెంచాలని, వచ్చే మూడేళ్ళలో ఆ మొత్తాన్ని సంవత్సరానికి 15 బిలియన్ డాలర్ల వరకూ పెంచాలంటూ అమెరికా వ్యాపార వర్గాలకు పిలుపిచ్చాడు. సంస్కరణల దశాబ్దం మొత్తంలో భారతదేశంలోని విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (FDI's) కేవలం మూడు బిలియన్ డాలర్లే కాగా ఇకమీదట సంవత్సరానికే 15 బిలియన్ డాలర్ల విలువైన విదేశీ పెట్టుబడులు రావటాన్ని ఎవరికి వారు ఊహించుకోవలసిందే. ఇదే జరిగితే దేశంలోని పరిశ్రమలు, ఆర్థిక రంగం తక్షణమే అమెరికా చేతుల్లోకి పోతాయి. పైగా దేశం మౌలిక సదుపాయాల రంగంలోని ప్రధాన విభాగాలను-విద్యుత్తు, భీమా, బ్యాంకింగ్, టెలికామ్-విదేశీ పెట్టుబడికిగాను తెరచి వుంచుతున్నట్లు కూడా వాజ్‌పేయి ప్రకటించాడు. వాణిజ్యపరమైన అవరోధాలను కూడా తగ్గిస్తున్నట్లు చెప్పాడు.

అమెరికా ద్రవ్య పెట్టుబడిపై పెరుగుతున్న సహకారం/పరాధీనతలతో పాటుగా, సంతకాలు పూర్తయిన కొన్ని నిర్దిష్ట ఒప్పందాలు సైతం అమెరికా ప్రయోజనాలకు అనుగుణంగా అమెరికా ఆదేశానుసారం జరిగినవే అని స్పష్టమైంది. అవి...

* వస్త్ర పరిశ్రమకి సంబంధించిన 94 అంశాలపై నూతన పన్నులను ప్రకటించాలని అంగీకరించారు. ఇది భారతీయ మార్కెట్‌ని అమెరికా ఎగుమతుల కోసం తెరచి వుంచడానికే రూపొందించబడింది.

* భారతదేశంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న 20 అమెరికన్ కంపెనీలపై పన్నుల దాడులు చేశారన్న ఆరోపణకు ప్రతిస్పందనగానే, రెండు దేశాల మధ్య కుదిరిన ద్వంద్వ పన్నుల విధానాన్ని

మెరుగుపర్చాలని అంగీకారం కుదిరింది. కొత్త ఒప్పందం కుదిరేంతవరకు పరస్పరం ఇచ్చిపుచ్చుకునే ప్రాతిపదికన పన్నుల వసూలు ఇప్పుడు నిలిపివేయ బడుతుంది.

* భారతదేశంలో అమెరికా వ్యాపారానికిగాను అందించే అవకాశాల కారణంగా, భారతదేశంలో ప్రైవేటీకరణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలంటూ అమెరికా వ్యాపార వర్గాలు ఒత్తిడి చేయటం మొదలెట్టాయి.

ఇంతకు మించిన అవమానకరమైన, ఏకపక్షతతో కూడిన 'ఒప్పందాలు' వుంటాయా? వాజ్‌పేయి భారత ప్రధానమంత్రిగా కంటే అమెరికా ఏజెంట్‌గానే ఎక్కువగా పనిచేస్తున్నాడని ఏ తటస్థ పరిశీలకుడికైనా సులువుగా బోధపడుతుంది.

## తాకట్టులో దేశ భద్రత

జాతీయంగా అంతర్జాతీయంగా ఉగ్రవాదాన్ని ఎదుర్కోవటం పేరుతో వాజ్‌పేయి తన అమెరికా పర్యటనా కాలంలో భారతదేశ సార్వభౌమత్వాన్ని మరింతగా అమెరికాకు తాకట్టు పెట్టేశాడు.

ఈ పథకం ప్రకారం అమెరికా ప్రాదేశిక రాజకీయ ప్రయోజనాలను ముందుకు తీసుకుపోయేందుకుగాను భారతదేశం అంతర్జాతీయ స్థాయిలో 'శాంతి పరిరక్షణ' పేరుతో ఒక బలిపశువుగా పాత్రను పోషిస్తుంది. ఇక దక్షిణాసియాలో భారతదేశ ఆధిపత్యం ద్వారా ఉమ్మడి ప్రయోజనాలను ప్రోత్సహించేందుకుగాను అమెరికా భారతదేశాన్ని బలపరుస్తుంది.

అందుచేత, సహజంగానే అమెరికా ఉగ్రవాదంపై ఐక్యరాజ్య సమితి సదస్సు కోసం భారతదేశం చేసిన ప్రతిపాదనకు గ్రూప్-8 దేశాల సంపూర్ణ మద్దతును సాధించి పెడతానని హామీనిచ్చింది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జి-8 దేశాల సహకారాన్ని అత్యున్నత స్థాయిలో తీసుకోవాలన్న ఢిల్లీ ప్రతిపాదనను అమెరికా ఆమోదించింది. ఈ నేపథ్యంలో ఇద్దరు సుప్రీంకోర్టు జడ్జీలు భారతదేశంలో పర్యటిస్తారు. సెప్టెంబర్ చివర్లో కౌంటర్ టెర్రరిజంపై జాయింట్ వర్కింగ్ గ్రూప్ రెండో సమావేశం మైఖేల్ షీహన్ (కౌంటర్ టెర్రరిజంపై అమెరికా విదేశాంగ శాఖ సమన్వయ కర్త) ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగింది. కౌంటర్ టెర్రరిజంలో నిపుణులైన అత్యున్నత స్థాయి ఇజ్రేయిలీ బృందం ఇప్పటికే కాశ్మీర్‌లో, దేశంలోని ఇతర ఉద్రిక్త ప్రాంతాలలో పర్యటిస్తున్నారు. దీనితోపాటు రెండు నెలల్లోపే అమెరికా విదేశాంగశాఖ మంత్రి మెడలిన్ ఆల్‌బ్రైట్ ''సంబంధాలను దృఢపర్చుకునేందుకు''గాను భారత్‌ని సందర్శించనుంది.

అమెరికా కాంగ్రెస్ జాయింట్ సెషన్‌ని వుద్దేశించి ప్రసంగిస్తూ వాజ్‌పేయి మొత్తం ఆసియా భద్రతనే ఇండో-అమెరికన్ ఎజెండాలో వుంచాలని చెప్పేంత వరకూ పోయాడు. భారత్-అమెరికన్ భద్రతా బంధాన్ని (సెక్యూరిటీ కొల్లాబరేషన్) మరింత దృఢపర్చేందుకోసం వాజ్‌పేయి, క్లింటన్‌లు రెండు ప్రధాన ఒప్పందాలపై సంతకం పెట్టారు.

మొదటగా, ఆఫ్ఘనిస్తాన్‌లోని తాలిబాన్‌కి, ఒసామాబిన్ లాడెన్‌కి వ్యతిరేకంగా అమెరికా పన్నే పథకాలలో భారతదేశం పాలు పంచుకుంటుంది. ఈ లక్ష్యాలను సాధించేందుకుగాను రెండు పక్షాలూ సంస్థాగత చట్రాన్ని ఏర్పర్చుకోడానికి అంగీకరించాయి. మరో మాటల్లో చెప్పాలంటే అమెరికా పాకిస్థాన్‌తో కలిసి ఏదైతే సాధించాలని వుందో దాన్ని ఇపుడు భారతదేశం సహాయంతో సంపూర్ణంగా సాధించుకోవాలని చూస్తోంది. ఇది భారత్-పాక్ సంఘర్షణలు, ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరుకోడానికే దారి తీస్తుంది.

రెండు. శాంతి పరిరక్షణపై జాయింట్ వర్కింగ్ గ్రూప్‌ని ఏర్పర్చాలని ఇండియా-అమెరికాల మధ్య నిర్ణయం జరిగింది. ఈ పథకాలను ముందుకు తీసుకుపోవడానికి అమెరికా రక్షణశాఖకు చెందిన అత్యున్నతాధికారి సెప్టెంబర్ మూడో వారంలోనే భారతదేశంలో పర్యటించాడు. పసిఫిక్ కమాండ్ కమాండర్ అయిన అడ్మిరల్ డెన్నిస్ బ్లెయిర్ ఫెర్నాండెజ్‌తోనూ, భారత్ రక్షణ బలగాల ఉన్నతాధికారులతోనూ అత్యున్నత స్థాయి చర్చలు జరిపాడు. అమెరికన్ సైనికులు వెళ్ళడానికి సాహసించని ప్రమాదకరమైన సమస్యాత్మక ప్రాంతాల్లోకి భారతీయ పదాతిదళ సైనికులను పంపాలనే అక్రమమైన, మోసపూరితమైన పథకం కూడా రూపొంది వుంది. స్పష్టంగానే ఈ పొత్తు కింది విధంగా నడుస్తుంది. భారీ ఎత్తున నష్టాలు జరిగే అవకాశమున్న నేలమీది సైనిక కార్యకలాపాలను భారతీయ సైన్యం నిర్వహించాల్సి వుంటుంది. మరోవైపున అమెరికన్లు సైనిక చర్యలను ముగించేందు కోసం వారి వైమానిక బలగాన్ని, క్షిపణులను ఉపయోగిస్తారు.

ఆసియాలోనూ, ప్రపంచవ్యాప్తంగానూ పెంటగాన్ -అమెరికా- వ్యూహంలో పనిముట్టుగా మారటం ద్వారా భారతదేశం ప్రమాదకరమైన దారిలో కొట్టుకుపోతోంది.

## బిల్‌గేట్స్ ముందు మోకరిల్లిన ముఖ్యమంత్రులు

కేంద్ర ప్రభుత్వం అమెరికా ప్రభువులకు దాసోహమైపోయిన చరిత్ర ఇలా వుండగా, మరోవైపు మన దేశంలోని 12 రాష్ట్రాల ముఖ్యమంత్రులు మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్ ముందు బారులు తీరి నిలబడేందుకుగాను తమ అపాయింట్‌మెంట్లనే మొత్తంగా మార్చేసుకున్నారు. బిల్‌గేట్స్‌తో కేవలం 30 నిమిషాల సమావేశం కోసంగాను కేంద్ర మంత్రి ప్రమోద్ మహాజన్ అమెరికా నుంచి వున్నఫళంగా వూడిపడ్డాడు. భారతీయ కంపెనీల అధిపతులు సైతం గేట్స్‌ని దర్శించడానికి పడిగాపులు గాశారు. అయినా కేవలం 24 గంటల భారత్ పర్యటనలో బిల్‌గేట్స్ తీరికలేని మనిషే కదా మరి.

ఈ సందర్భంగా ఎవరి రాజకీయాలు ఏవి అన్నది లెక్కలోకి రాకుండా పోయింది. కాంగ్రెస్ ముఖ్యమంత్రులు, బిజెపి స్వదేశీవాలాలు అందరూ వచ్చారు. చివరకు కేరళ నుండి సి.పి.ఐ. (యం) విద్యామంత్రి సైతం గేట్స్ దర్శనం కోసం పాకులాడాడు. రాజస్థాన్ ముఖ్యమంత్రి బిల్‌గేట్స్‌కి విద్యా సంస్థను నెలకొల్పడానికి 100 ఎకరాల భూమిని, 10 కోట్ల రూ॥లను ప్రతిఫలం ఆశించకుండా ఇస్తానని ప్రతిపాదించేశాడు. ఇక ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మైక్రోసాఫ్ట్‌కి ఏకంగా 200 ఎకరాల భూమినిస్తానని ప్రతిపాదించాడు.

(తరువాయి 8 వ పేజీలో......)

# జింబాబ్వే చరిత్రను తిరిగి వెనుకకు తిప్పుతున్న సామ్రాజ్యవాదుల పథకాలు

ఆఫ్రికా ఖండంలోని కాంగో, అంగోలా, సియర్రాలియోన్‌లలో లాగా జింబాబ్వేలో ఇపుడు అంతర్యుద్ధం జరగక పోయినా, భూమి సమస్య చుట్టూ రేగుతున్న వివాదం కారణంగా జింబాబ్వే ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. తెల్లజాతి రైతుల యాజమాన్యంలో వున్న కోటి 20 లక్షల ఎకరాలకు పైగా భూమిని వశపర్చుకోడానికి ప్రభుత్వానికి అధికారమిచ్చే నూతన రాజ్యాంగంపై జరిపిన ప్రజాభిప్రాయ సేకరణ (రెఫరెండం) లో జింబాబ్వే అధ్యక్షుడు రాబర్ట్ ముగాబే ఓటమి చెందడంతో అధికార జింబాబ్వే ఆఫ్రికన్ నేషనల్ యూనియన్-పీపుల్స్ ఫ్రంట్ (ZANU-PF) పార్టీ అన్నివైపులా ముట్టడికి గురైనట్లయింది. జింబాబ్వే ఓటర్లలో మెజారిటీగా వున్న భూమిలేని రైతులు, నిరుపేద వ్యవసాయ కూలీలు తమను ఒకనాడు జాతివిముక్తి యుద్ధంలోకి నడిపిన ప్రభుత్వం చేపట్టిన ఇలాంటి 'విప్లవాత్మక' చర్యలను బలపర్చేందుకు ముందుకు రాకపోవడమే వింతగొల్పుతుంది. ఓటర్లలో 25 శాతం మాత్రమే ఈ 'రెఫరెండం'కి మద్దతుగా ఓటు వేశారు. 1980లో జాతి విముక్తి సాధించిన తర్వాత గత 20 ఏళ్ళలో అధికార పార్టీ సాధించిన పేలవమైన పాలనా రికార్డును ఇది సూచిస్తుంది. ప్రజలు అధికార పార్టీని ఇంకెంత మాత్రం విశ్వసించడం లేదు. వారు రాజకీయాలపైనే మొత్తంగా ఆసక్తిని కోల్పోయారు. ఇందుకు అధ్యక్షుడు ముగాబే ఆరోపిస్తున్నట్లుగా శ్వేత జాతికి చెందిన వాణిజ్య వ్యవసాయదారుల యూనియన్ పన్నిన కుట్రలూ, చేసిన బెదిరింపులనే వేలెత్తి చూపటంకన్నా అధికార పార్టీ ఎదుర్కొంటున్న సమస్యకు మూలాలు చాలా లోతుగానే వున్నాయి. నూతనంగా ఆవిర్భవించిన దేశాన్ని నయా వలస విధానంలోకి లాగేందుకు సామ్రాజ్యవాదం పన్నిన నేరపూరిత కుట్రల ఫలితంగానే జింబాబ్వేలో విప్లవం విద్రోహం పాలయింది. ఆ దేశ రైతాంగం, కార్మికులు రెఫరెండం సమయంలో రాజకీయ అనాసక్తతతో చేసిన తప్పుడు నిర్ణయం విప్లవ విద్రోహ చర్యలో భాగమే తప్ప మరొకటి కాదు. ''జింబాబ్వే రైతులు పరిణతి చెంది'' రెఫరెండంని తిరస్కరించినందుకు పాశ్చాత్య ప్రపంచం సంతోషిస్తోంది. అయితే మొత్తం ఓటర్లలో కేవలం 13.75 శాతం మాత్రమే ఆ రెఫరెండంని తిరస్కరించారన్న నిజాన్ని పాశ్చాత్య ప్రపంచం తెలుపడం లేదు.

**జింబాబ్వే పురోగమనాన్ని అడ్డుకున్న ''చారిత్రక ఒప్పందం''**

1980లో జింబాబ్వే ''స్వాతంత్ర్యం'' సాధించిన తరువాత కూడా వలస వచ్చి తిష్టవేసి కూర్చున్న తెల్లజాతి ఆక్రమణలోనే సారవంతమైన వ్యవసాయ భూములు మిగిలి వుంటున్నాయి. ముగాబే నాయకత్వంలోని నల్లజాతి మెజారిటీ ప్రభుత్వానికి, పదేళ్ళపాటు శ్వేతజాతి రైతుల ప్రయోజనాలను కాపాడాలనే రాజ్యాంగపు హామీ అడ్డంకిగా వుంది. ఈ పదేళ్ళ కాలం గడచిన తర్వాత సైతం భూమిని కొనేవారు, అమ్మేవారు ఇద్దరూ సమ్మతించినట్లయితేనే ఆ భూమిపై వ్యవహారం నడపాలనే నిబంధన కూడా రాజ్యాంగంలో వుంది. అంటే పరిహారం చెల్లించకుండా భూమిని స్వాధీనం చేసుకోరాదని, అది కూడా భూ యజమానుల సమ్మతితోనే జరగాలని దానర్థం. ఈ రకమైన ఆంక్షలకు వీలిచ్చిన రాజ్యాంగం బ్రిటన్‌లో రూపొందించబడగా, నవ జింబాబ్వే కోసం దాన్ని బ్రిటీష్ పార్లమెంట్ ఆమోదించింది. ఈ రాజ్యాంగం వలస పాలకుల నుండి విముక్తి కోసం పోరాటంలో రక్తం ధారపోసిన జింబాబ్వే నల్లజాతి రైతుల, కార్మికుల భవిష్యత్‌ను హరించి వేసింది.

ఇటువంటి రాజ్యాంగ బద్ధతను జింబాబ్వే ఆఫ్రికన్ నేషనల్ యూనియన్ జింబాబ్వే ఆఫ్రికన్ పీపుల్స్ యూనియన్‌లకు చెందిన పీపుల్స్ ఫ్రంట్ (ZANU-ZAPU-PF) ఆమోదించిన కారణంగా జింబాబ్వే పాలకులుగా వలసవాదులు లేనప్పటికీ వారి ప్రయోజనాలను పరిరక్షించాల్సిన బాధ్యతను ఈ ఫ్రంట్ తీసుకోవలసి వచ్చింది. మార్గరెట్ థాచర్ బ్రిటన్ ప్రధానిగా వున్న కాలంలో లండన్‌లోని లాంకాస్టర్ హౌస్ వద్ద జరిగిన చర్చల్లో జింబాబ్వే జాతీయ నాయకులు ఇందుకు అంగీకరించారు. నల్లజాతి మెజారిటీ ప్రజల పాలనకు దారితీసిన ఈ పరివర్తన ''ఒక మనిషికి ఒక ఓటు'' అనే బూర్జువా ప్రజాస్వామిక సూత్రం మీదే ఆధారపడి జరిగినప్పటికీ అది జింబాబ్వే దేశ పేద ప్రజానీకం కోసం చేసిన గుణాత్మకమైన, విప్లవాత్మకమైన ముందడుగుగా రుజువు కాలేదు. అయితే 'పవిత్రమైన సొంత ఆస్తి' సూత్రాలపైనా, మనిషిపై మనిషి చేసే దోపిడీ విధానంపైనా ఆధారపడి రాజ్యాంగం రూపొందించబడినందువల్ల జింబాబ్వే భవిష్యత్తు 'ముందుచూస్తే నుయ్యి, వెనుక చూస్తే గొయ్యి' లాగా కొనసాగుతోంది.

బ్రిటీష్ వలసపాలకులపై విజయం సాధించిన తర్వాత ''శాస్త్రీయ సోషలిస్ట్ వ్యవస్థ''ను నిర్మించడమనే లక్ష్యానికి విధేయత ప్రకటించిన 'జాను-పిఎఫ్' జాతీయ విముక్తి ఉద్యమం తనకు చోదకశక్తిగా నిలిచిన సూత్రాలను వదులుకున్న దాని ఫలితమే ఈ తరహా రాజ్యాంగ నిబంధనలను ఆమోదించడానికి దారితీసింది. జింబాబ్వే నల్లజాతి ప్రజలను ప్రత్యక్షంగా పరిపాలించడాన్ని కొనసాగించటం ఇక సాధ్యంకాదని గుర్తించిన తర్వాత బ్రిటీష్ వలస పాలకులు బిషప్ ఎబెల్ ముజొరెవాను (1979లో నల్లజాతి మెజారిటీ పాలనగా చెప్పబడిన దానిలో ఇతగాడు ప్రధానమంత్రి అయినాడు), నదబనింగి సిట్‌హోల్‌ని (పోరాటం సాగించకుండా నిలిచిపోయిన ఆఫ్రికన్ జాతీయమండలి నేత), జెరెమియ్ చిరావుని ('జింబాబ్వే యునైటెడ్ పీపుల్స్ ఆర్గనైజేషన్'ని మొదలుపెట్టేందుకోసం శ్వేత ప్రధాని ఇయాన్‌స్మిత్ మంత్రివర్గంలోంచి రాజీనామా చేసిన నల్లజాతి మంత్రి) వదిలిపెట్టేశారు. శ్వేత జాతి వలస పాలనకు వారసురాలిగా దళారీ ప్రభుత్వాన్ని స్థాపించేందుకు చేసిన పలు ప్రయత్నాలలో బ్రిటీష్ పాలకులు వీరి ద్వారా అంతకుముందు అనేక చర్చలు, ఒప్పందాలు నిర్వహించారు. వీరిని ఇప్పుడు వదిలి పెట్టేయటం జరిగిన తర్వాత అమెరికా, బ్రిటీష్ ప్రభుత్వాలు 'మితవాద మిలిటెంట్' జోసువానికోమో, 'విప్లవకర మిలిటెంట్' రాబర్ట్ ముగాబేలతో చర్చలు సాగించాల్సిందిగా నాటి రొడేషియా (జింబాబ్వే మునుపటి పేరు) తెల్లజాతి ప్రధాని ఇయాన్‌స్మిత్‌కి సలహానిచ్చాయి. జింబాబ్వే ఆఫ్రికన్ జాతీయ యూనియన్, జింబాబ్వే ఆఫ్రికన్ పీపుల్స్

యూనియన్‌ల ''ప్రజాసంఘటన'' లేకుండా ఏ ఒప్పందమూ కుదరదని, అంతవరకూ జాతీయ విముక్తి యుద్ధం కొనసాగుతుందని అమెరికా, బ్రిటీష్ ప్రభుత్వాలు రెండూ నిర్ధారించుకున్నాయి. అమెరికా విదేశాంగ మంత్రి హెన్రీకిసింజర్, బ్రిటీష్ ప్రభుత్వం కలిసి అంతకుముందు ప్రతిపాదించిన రెండు ''ఒప్పందాల''ను నికోమో, ముగాబెలు తిరస్కరించారు. పై ప్రతిపాదన ప్రభుత్వానికి చెల్లించే ఆదాయం, పన్నులపై ఆధారపడి వుండే పరిమిత ఓటింగ్‌కి పిలుపిచ్చింది. ఇంకా ఈ ప్రతిపాదన ప్రకారం మంత్రివర్గ అధినేతతో పాటు 50 శాతం దాకా మంత్రులు నల్లజాతికి చెందిన వారుగా వుండొచ్చు కాని సాయుధ బలగాలు, న్యాయశాఖ, శాంతి భద్రతల విభాగం మాత్రం బ్రిటీష్ వారి ఆధీనంలోనే వుంటాయి. అయితే సాయుధ పోరాటం వెల్లువలాగా పెరగటం, నల్లజాతి చైతన్యం శరవేగంగా పెంపొందటంతో ఇయాన్‌స్మిత్ తన గత పథకాలను వెనక్కు తీసుకోవలసి వచ్చింది. అంతేగాక బ్రిటీష్ వలసవాదుల, పాశ్చాత్య సామ్రాజ్యవాదులకు చెందిన 'ప్రయోజనాలను పరిరక్షించుకోవటం' అనే సరికొత్త బ్రిటీష్-అమెరికన్ వ్యూహంలో ఇతగాడు భాగమైపోయాడు. 1977లో అమెరికా అధ్యక్షుడిగా జిమ్మీకార్టర్ పదవీ బాధ్యతలు స్వీకరించినపుడు విదేశాంగ మంత్రి జడ్.బ్రెజెన్‌స్కీ ''ఒక తీవ్రమైన సామాజిక మార్పు అంటే అది తప్పనిసరిగా 'మార్క్సిస్ట్ విప్లవమే' అని అర్థం చేసుకోరాదంటూ'' కార్టర్‌ని సమాధానపర్చాడు. అందుచేత అమెరికా, బ్రిటన్‌లు ''రొడీషియాలో మెజారిటీ ప్రజల పాలనను సాధించడానికి మిలాఖత్తు అవ్వాలని'' ఖండాంతర విప్లవాల వ్యాప్తిని అరికట్టేందుకుగాను నల్లజాతి ఆఫ్రికా నాయకులతో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కూడా బ్రెజెన్‌స్కీ నొక్కి చెప్పాడు. చిట్టచివరికి వైట్‌హౌస్‌లోని థాచర్, శాలిస్‌బరీలోని ఇయాన్ స్మిత్‌లు ఇద్దరూ ఈ కొత్త అవగాహనకే వచ్చారు. ఈ ప్రాతిపదికతోనే 1979లో జాను (ZANU), జాపు (ZAPU)లతో లండన్‌లోని లాంక్‌స్టర్ హౌస్‌లో సంప్రదింపులు జరిగి నల్లజాతి మెజారిటీ పాలనకి, ముగాబే ఇప్పుడు మార్చాలని చూస్తున్న దుర్మార్గపు రాజ్యాంగ నిర్మాణానికి దారి కల్పించాయి.

## గత రెండు దశాబ్దాల పరిణామాలు

ఆనాటి రాజ్యాంగం గత 20 సం॥లుగా జింబాబ్వేలోని శ్వేతజాతి నివాసితుల, పాశ్చాత్య సామ్రాజ్యవాదుల ప్రయోజనాలను నిలబెట్టడంలో తోడ్పడుతూ వచ్చింది. ఇది నిజమైన జాతీయవాద పంథాలో జింబాబ్వే ఆర్థిక వ్యవస్థను, సమాజాన్ని మార్చడంలో ముగాబేని అడ్డుకోవడమేగాక, అతడు తన సోషలిస్ట్ ఎజెండాను వదులుకోవడానికి కూడా దోహదం చేసి, ప్రభుత్వ పాలనాంగాలను, సంస్థలను అవినీతిమయం చేయగల్గింది. సారవంతమైన భూముల్లో చాలా భాగం తెల్లజాతి వలస రైతుల ఆధీనంలో వుండిపోయాయి. జింబాబ్వే ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయరంగం వెన్నెముకలాంటిది. కాని ఏ పంటలు పండించాలి, అంతర్జాతీయ మార్కెట్‌లో వేటిని ప్రవేశపెట్టాలి అనే అంశాలపై ప్రభుత్వానికి కనీస ఆజమాయిషీ కూడా లేకుండా పోయింది. భూమిపై నిజమైన యజమానులైన నల్లజాతి రైతులు, వ్యవసాయ కార్మికుల హక్కులను తిరస్కరించటమన్నదే దేశంలోని భూ చట్టాలలోని అత్యంత ప్రగతి నిరోధకమైన అంశం. సమాజ విప్లవ పరివర్తనకు ఉద్దేశించిన కార్యక్రమాన్ని వదులుకోవటమన్నది, ఆర్థిక వ్యవస్థను, సమాజాన్ని విచ్చలవిడి లూటీ కోసం తెరచి వుంచాలనే ఐ.యం.యఫ్., ప్రపంచబ్యాంకు, సామ్రాజ్యవాదుల ఆదేశాలకు తలవంచేలా పాలకవర్గాలను మరింత ముందుకు నెట్టడమేకాక, ప్రజల్లోని మెజారిటీని దుర్భరమైన కష్టాల పాలు చేసింది. ముగాబే 'విప్లవకర' ప్రభుత్వం ఇలా సామ్రాజ్యవాదంతో సహకరించటంతో ప్రజలు నిస్సహాయులై పోయారు. వలసవాద రాబందులకు అర్థబానిసలుగా వుంటున్న స్థితి నుండి బయటపడేస్తామని హామీ ఇచ్చిన విప్లవ నాయకుల చేతిలోనే జింబాబ్వే ప్రజలు విద్రోహం పాలయ్యారు.

ఈరోజు 60 శాతం జింబాబ్వే ప్రజలు దారిద్ర్యరేఖకు దిగువన వుంటున్నారు. గత 20 సం॥లలో నేరాల స్థాయి రెట్టింపై కూర్చుంది. ప్రభుత్వ వున్నతాధికారుల, కింది స్థాయి ఉద్యోగస్తుల అవినీతి అవధులు మీరింది. అత్యంత సారవంతమైన భూమిలో కోటి 20 లక్షల ఎకరాల కంటే ఎక్కువ భూమి మొత్తం జనాభాలో కేవలం 1.2 శాతంగా వున్న తెల్లజాతి చేతుల్లోనే వుంటోంది. జింబాబ్వే రైతుల్లో చాలామంది ఆకలిదప్పులకు గురై ఎలాంటి ప్రభుత్వ నిధుల్ని కానీ సహాయాన్ని కానీ పొందలేకున్నారు. ఈ పరిస్థితుల్లో ''జాతివిముక్తి జరిగిన తర్వాత శ్వేతజాతి ఆధీనంలోని భూములపై నల్లజాతి వారిని యజమానులుగా చేస్తామన్న'' వాగ్దానాలు గురించి ఎంత తక్కువ చెబితే అంత బాగుంటుంది. దీనికి పరాకాష్టగా తెల్లజాతి రైతుల భూముల స్వాధీనంపై 10 సం॥ల నిషేధం గడువు 1990లో తీరిపోయింది. ముగాబే ప్రభుత్వం భూముల్ని అమ్మడానికి ఇష్టపడే వారి నుండి భూముల్ని పొందడానికి బ్యూరాక్రాట్లను అనుమతించింది. శ్వేతరైతుల భూములు కొన్ని ఇలా బ్యూరాక్రాట్ల చేతుల్లోకి పోయాయి. బ్రిటన్ నిధులతో పథకం ద్వారా ఇది జరిగింది. శ్వేతరైతుల భూములు, భవనాలకు నష్టపరిహారం చెల్లించేందుకు జింబాబ్వే ప్రభుత్వం బ్రిటన్ నుండి కోట్లాది పౌండ్లను స్వీకరించింది. ఇలా బదిలీ అయిన భూముల్లో స్వల్ప భాగం మాత్రమే సాధారణ రైతుల పరమైనాయి. పదే పదే వాగ్దానాలు గుప్పించడం పదే పదే వాగ్దాన భంగం జరగటం సహజమై పోయింది. ఈ విధంగా ప్రయోజనం పొందిన అధికార వర్గం ఆ భూమిని ఉత్పత్తి కోసం ఉపయోగించటానికి ఏ మాత్రం ఆసక్తి చూపలేదు. ప్రస్తుత, ముగాబే ప్రభుత్వాన్ని దిగజార్చేందుకోసం పాశ్చాత్య ప్రచార సాధనలు ఈ నిజాన్ని తమకనుకూలంగా వాడుకుంటున్నాయి.

జింబాబ్వే ఆఫ్రికన్ జాతీయ యూనియన్ వాగ్దానం చేసినట్లుగా సోషలిజం వైపుకు దారితీసే స్వతంత్ర అభివృద్ధి పంథాని చేపట్టేందుకు బదులుగా, ముగాబే ప్రభుత్వం సామ్రాజ్యవాద బంధనాల్లోకి దేశాన్ని మరింతగా నెట్టేలా ప్రపంచబ్యాంకు ఆదేశానుసారం 1989-93 మధ్య కాలంలో ఆర్థిక సంస్థాగత సర్దుబాటు కార్యక్రమాన్ని ప్రారంభించింది. సామ్రాజ్యవాద సంస్థల ఆదేశాలకు అనుగుణంగా ఆర్థిక వ్యవస్థను ప్రభుత్వ నియంత్రణ నుంచి తప్పించి, సరళీకరించి, ఎగుమతి ఆధార వ్యవస్థగా మార్చివేశారు. ఈ ఆర్థిక మార్పుల తీవ్రత పరాకాష్ట దశలో వున్నప్పుడే గల్ఫ్ యుద్ధం సంభవించింది. ముగాబే నాయకత్వంలోని జింబాబ్వే ప్రభుత్వం మొదట్లో గల్ఫ్‌లో అమెరికా జోక్యాన్ని వ్యతిరేకించిందిగానీ మరిన్ని కోట్ల డాలర్ల తాయిలంకి ఆశపడి గల్ఫ్‌లో జోక్యంపై అమెరికా ప్రతిపాదించిన తీర్మానానికి అనుకూలంగా వోటు వేసింది.

ప్రపంచ ఆర్థిక మార్కెట్‌లోకి మరింతగా చొచ్చుకు పోవాలని ముగాబే దృఢంగా ప్రయత్నించటంతో దేశంలో ద్రవ్యసంస్థల అధికారం బాగా పెరిగి ప్రచార సాధనలపై కూడా అవి పట్టు సాధించాయి. ఈ ద్రవ్య సంస్థల ఆజమాయిషీ ఫలితంగా 1992-95 కాలంలో వస్తూత్పత్తి 40 శాతం మేరకు పడిపోయింది. ద్రవ్య, స్పెక్యులేటివ్ రంగాలలోకి పెట్టుబడి ప్రవాహం మారటంతో పరిశ్రమల మూత క్రమం మొదలైంది. దేశం ఎగుమతుల ద్వారా సాధించిన ఆదాయాల్లో 35 శాతం దాకా, పోటీలు పడి తెచ్చిన విదేశీ రుణాల చెల్లింపుకే వాడేయటం జరిగింది.

1997 నవంబర్ 14న జింబాబ్వే డాలర్ విలువ 75 శాతానికి పడిపోయింది. దేశ ద్రవ్య వ్యవస్థ కుప్పగూలి పోయింది. బ్యాంకు వడ్డీరేట్లు 5 శాతం పెరిగాయి. ప్రభుత్వ వ్యయంపై వడ్డీలు 6 నెలల కాలంలో 16 నుంచి 35 శాతం దాకా పెరిగి పోయాయి. 1997 సెప్టెంబర్ మొదలుకొని కేవలం 18 నెలల కాలంలో ద్రవ్యోల్బణ రేట్లు 15 నుంచి 45 శాతానికి పెరిగాయి. 2000 సం॥లో ద్రవ్యోల్బణ రేటు 60 శాతానికి చేరింది. నిత్యావసర సరకుల, ఆహార పదార్థాల ధరలు ద్రవ్యోల్బణం రేటుకంటే ఎక్కువైపోయి ఆహారదాడులకు దారితీశాయి. ఆహారదాడులు లేక జనం పిల్చుకున్నట్లుగా 'ఐ.యం.యఫ్. దాడులు' 1993, 95, 98 సం॥లలో జరిగాయి. 1998లో 30,000 పైగా ఉద్యోగాలను తొలగించేశారు. పెరుగుతున్న దారిద్ర్యం ప్రభావానికి గురైన 50,000 మంది జాతి విముక్తి యుద్ధ సైనికులు వీధుల్లోకి వచ్చి రాజధాని హరారేలోని ముగాబే ప్రభుత్వాన్ని దించి వేస్తామని హెచ్చరించారు. దీంతో కలవరపడిపోయిన ముగాబే తక్షణమే వారిని సమాధానపర్చి ప్రతి విముక్తి యుద్ధ సైనికుడికి పరిహారంగా 50,000 జింబాబ్వే డాలర్లను, నెలకు తలా 2000 డాలర్ల ఫించన్‌ని ప్రకటించేశాడు. విముక్తి యుద్ధ సైనికుల జోలికి పోవాలంటే భయపడిపోయిన ముగాబే వారికి చెల్లించిన ఖర్చులను రాబట్టుకునేందుకుగాను సామాన్య ప్రజలపైబడి భారీ పన్నులు విధించాడు.

ముగాబే ఒకవైపు సామ్రాజ్యవాద ద్రవ్య పెట్టుబడికి నమ్మినబంటుగా మారి, ప్రపంచబ్యాంకు, ఐ.యం.యఫ్.లు నిర్దేశించిన పథకాలను అమలు చేశాడు. మరోవైపు తన క్షీణిస్తున్న అధికార పునాదిని నిలబెట్టుకునేందుకుగాను ''1993 భూదఖలు చట్టం'' క్రింద తెల్లజాతి యాజమాన్యంలోని 1500 వ్యవసాయ క్షేత్రాలను కొనడం ద్వారా తన నిరంకుశోద్యోగ వర్గపు జేబులు నింపాలని నిర్ణయించుకున్నాడు. అయితే బ్రిటన్, ప్రపంచబ్యాంక్, ఐ.యం.యఫ్.లు 1998లో శ్వేతరైతుల పక్షం వహించి వ్యవసాయ క్షేత్రాల బలవంతపు అమ్మకాలపై వీటో ప్రయోగించాయి. మార్కెట్ రేట్ల ప్రకారం భూమికి పూర్తి పరిహారం చెల్లించాలని అవి డిమాండ్ చేశాయి. అయితే ముగాబే ప్రభుత్వంవద్ద అంత డబ్బు లేదు. అప్పటినుండి అతడు భూమిపై నష్టపరిహార చెల్లింపులకుగాను పశ్చిమ దేశాలను, ప్రత్యేకించి బ్రిటన్‌ని ఒత్తిడి పెట్టడం మొదలెట్టాడు. అయితే బ్రిటన్ ఈ సమస్యను వదిలిపెట్టి 'భూస్వాధీనానికి' ముందు కొన్ని షరతులను అమలు చేయాలని కోరింది. భూస్వాధీనాన్ని రాజ్యాంగం నిషేధిస్తున్నందువల్ల 'విప్లవకారుడైన' ముగాబే భూస్వాధీనానికి నష్టపరిహారం చెల్లించాలనుకున్నాడు. 20 సం॥ల క్రితం లాంకస్టర్ హౌస్ ఒప్పందంపై సంతకం పెట్టింది కూడా ఇతగాడే. ఆ రాజ్యాంగ నిబంధనను ఆరోజు అతడేమాత్రం వ్యతిరేకించలేదు. ఇప్పుడు మాత్రం భూ 'పునఃపంపిణీ'కి ఆర్థిక సహాయం చేస్తానని ఇచ్చిన హామీని బ్రిటన్ గౌరవించాలంటూ కొన్నిసార్లు బెదిరిస్తున్నాడు. మరి కొన్నిసార్లు ఏ నష్ట పరిహారం చెల్లించకుండానే శ్వేతరైతుల భూముల్ని స్వాధీనపర్చుకుంటానని బెదిరిస్తున్నాడు. ఇలా వివాదం కొనసాగుతోంది.

## ముగాబే వ్యూహాత్మక రోగమనం, వ్యగడల పటాటోపం

20 సం॥ల క్రితం లాంకస్టర్ హౌస్‌లోనే ముగాబే వ్యూహాత్మక తిరోగమనం జరిగిపోయింది. ఆ తర్వాత దాని తార్కిక ఫలితమైన సూత్రబద్ధ లొంగుబాటు కూడా జరిగిపోయింది. ఆ తర్వాత దారిద్ర్యం పెరిగిపోవటం, ఉద్యోగాల తొలగింపు, ఆహార దాడులు, ఉన్నతాధికారుల అవినీతి, లూటీ, ప్రజల మద్దతు కోల్పోవటం వంటివి వరుసగా ముగాబే బాధలకు, కష్టాలకు తోడైనాయి. ఇప్పుడితడు తన ప్రజలకు తొలి విప్లవం ఎక్కడ తప్పటగుడు వేసిందో చెప్పకుండానే 'రెండో విప్లవం' మొదలెట్టేస్తానని బెదిరిస్తున్నాడు. ''జింబాబ్వే ప్రజలను వందేళ్ళకు పైగా దోపిడీ చేసి వారిని అర్థబానిస స్థితిలో వుంచిన'' సామ్రాజ్యవాదం ముగాబేకి ఇప్పుడు గర్హనీయమైనదై పోయింది. చాలా బాగుంది. కానీ అధికారంలో వున్న గత 20 సం॥లలో సామ్రాజ్యవాదంతో, ప్రపంచబ్యాంకు, ఐ.యం.యఫ్.లతో తానెందుకు మిలాఖత్తు అయ్యాడో ముగాబే వివరించటం లేదు. జాతి విముక్తి పోరాటాన్ని నడిపిన ఆనాటి వైభవోజ్వల కీర్తి దానికదేగా అతడి తదుపరి చర్యల అపకీర్తి నుండి విముక్తుడిని చేయలేదు. జింబాబ్వేలో నిజంగానే రెండో విప్లవం అవసరమెంతైనా వుంది కానీ ఇతడి నాయకత్వంలో మాత్రం కాదు. ఎందుకంటే బ్రిటన్ అందజేసిన పొండ్లతో తన బ్యూరాక్రటిక్ వ్యవస్థను మేపటం ద్వారా తన సొంత అధికార పునాదిని పటిష్టపర్చుకోవాలని మాత్రమే ఇతగాడు ఆశిస్తున్నాడు.

గత 20 సం॥లుగా జింబాబ్వే రైతాంగానికి భూమిపై మమకారం ఏమాత్రం తగ్గుముఖం పట్టలేదు. వ్యవసాయ కార్మికులు నిజమైన విప్లవ చైతన్యంతో మేల్కొన్నట్లయితే భూమిపై సమిష్టి నిర్వహణలోని మహదానందానికిగాని, అత్యంత అధునాతనమైన, సారవంతమైన భూములను సొంతం చేసుకోవడానికిగాని వారెన్నడూ అడ్డుచెప్పరు. నూతన రాజ్యాంగంపై ప్రజాభిప్రాయ సేకరణని జరపబోయే ముందు వ్యవసాయ భూముల్లో పనిచేస్తున్న వారివద్దకు ముగాబేగాని అతని పాలనా యంత్రాంగం కాని పోనేలేదు. వారి సమస్యలను నిజంగా చిత్తశుద్ధితో పట్టించుకుని వుంటే వ్యవసాయ కార్మికులు మూకుమ్మడిగా ముగాబేకి ఓటేసేవారు. ముగాబే తెల్లజాతి వారిని శత్రువులుగా వర్ణిస్తూ కేవలం జాతి ప్రాతిపదికమీదే సమస్యతో వ్యవహరించాడు. అయితే ఇలాంటి వాగాడంబరం సామ్రాజ్యవాద వ్యతిరేకిగా ముగాబే ప్రతిష్టను పెంచలేక పోయింది. ప్రజల్ని పట్టించుకోకుండా దూరంగా వుంచి, నిర్లక్ష్యం చేశారు కాబట్టే భూమి పునఃపంపిణీ వంటి అత్యంత కీలకమైన అంశంపై సైతం ప్రజలు అనుకూలంగా ఓటు వేయలేదు. ''నష్టపరిహారం చెల్లించకుండా భూమిని స్వాధీనం చేసుకోవడంపైనే'' ఈ రెఫరెండం జరుగుతోందంటూ ప్రభుత్వం అధికారికంగా చేసిన ప్రచారాన్ని ఏదో ఒక మేరకు అర్థం చేసుకున్న కొద్దిమంది మాత్రమే ముగాబేకి

అనుకూలంగా ఓటు వేశారు. గ్రామీణ జనాభాలో ఓటు వేసిన వారిలో మెజారిటీ అంటే 25 శాతం ప్రజలు రెఫరెండంకి అనుకూలంగా ఓటేశారు. ఇకపోతే ఈ రాజ్యాంగపరమైన రెఫరెండం ముగాబే మరోసారి అధికారంలోకి రావడంమీద తీర్పునివ్వటం లాంటిదే అంటూ ''ప్రజాస్వామిక మార్పుకోసం ప్రతిపక్ష ఉద్యమం'' చేసిన ప్రచారాన్ని విన్నవారు ముగాబేని వ్యతిరేకించాలనే నిర్ణయం తీసుకున్నారు. ప్రధానంగా పట్టణాలలో ఇలా జరిగింది. పట్టణాల్లోని పెటీబూర్జువా వర్గానికి చెందిన మెజారిటీ, ఇతరులూ ప్రభుత్వ వ్యతిరేక ఓటును వేశారు. జాతి విముక్తి యుద్ధపు మాజీ హీరో ఎంత అధోగతి పాలయ్యాడో ఇది తెలుపుతుంది. వెనుకబడిన పీడిత దేశాలలో ప్రస్తుతం ఆర్థిక స్వాతంత్ర్యానికి సంబంధించి ప్రపంచ పెట్టుబడిదారీ ధోరణి ప్రబలుతోంది. దీనితో జతకలిపిన వస్తు వ్యామోహతత్వం, అనైతిక విలువల తళతళలతో నగర జనాభా గుడ్డిదై పోయింది. నూతన రాజ్యాంగానికి మద్దతు ఓటు కోసం ప్రయత్నించిన ముగాబే నయావలసవాదానికి, నూతన ప్రపంచ (పెట్టుబడిదారీ) వ్యవస్థకి వ్యతిరేకంగా స్వయం సంపూర్ణ, స్వతంత్ర ఆర్థిక వ్యవస్థను నిర్మించేందుకుగాను ముందుకు రావలసిందిగా ప్రజలకు పిలుపివ్వలేదు. నిజానికి ఒక నూతన పునాదిమీద సమాజాన్ని నిర్మించే దృక్పథమే అతని రాజ్యాంగంలో లేకుండా పోయింది.

అందుచేత, ప్రజలమీద, ప్రత్యేకించి రైతులు, వ్యవసాయ కార్మికులమీద, నగరాల్లోని కార్మికవర్గంమీద ఆధారపడటానికి బదులుగా, తెల్లజాతి రైతుల వ్యవసాయ క్షేత్రాలను (అన్నిటినీ కాదు 4500 క్షేత్రాలలో 1500 క్షేత్రాలను) స్వాధీనపర్చుకోవడం ద్వారా తన కోసం పనిచేసేందుకు విముక్తి యుద్ధ సైనికులను నియమించే పథకాన్ని ముగాబే చేపట్టాడు. ఇలా చేయటం ద్వారా మరికొన్ని కోట్ల పౌండ్ల వాయిదా రుణాలను విడుదల చేసేలా బ్రిటన్‌ని ఒత్తిడికి గురిచేయవచ్చు. ఈ విముక్తి యుద్ధ సైనికులు వందలాది వ్యవసాయ క్షేత్రాలను ఆక్రమించి వాటిలో పనిచేస్తున్న కొంతమంది తెల్లజాతి రైతులను, నల్లజాతి కూలీలను కొట్టారు. ఇద్దరు తెల్లవారిని ఆరుగురు నల్లవారిని చంపివేశారు. సమస్యను రేపటానికి ఇది చాలు. దీనికనుగుణంగానే పాశ్చాత్య అనుకూల, శ్వేతజాతి ఆధిపత్యంలోని పత్రికా రంగం మిన్నంటే ప్రచారానికి దిగి ''శ్వేత రైతులపై దౌర్జన్యాల'' పై మాట్లాడేలా బ్రిటన్‌పై ఒత్తిడి కలిగించాయి. అదే సమయంలో నల్లజాతి వ్యవసాయ కూలీల హత్యా సంఘటనలు పత్రికలకు, పాశ్చాత్య ప్రపంచంకి పెద్ద సమస్యగా కన్పించకుండా పోయింది. రాజకీయాలే నిర్ణయాత్మక అంశంగా మరోసారి ద్వంద్వ విలువలను మామూలుగానే పాటించారు. ఈ 'దౌర్జన్యాలను'' ఆపివేయాల్సిందిగా ఆదేశించటానికిగాను భూమిపై నష్టపరిహార చెల్లింపులకు డబ్బు ఇవ్వాలంటూ ముగాబే డిమాండ్ చేశాడు. ''దౌర్జన్యాలను, భూముల చట్ట వ్యతిరేక ఆక్రమణలను ముందుగా ఆపివేసి, 2000 సం॥ ఏప్రిల్‌లో జరగాల్సి వున్న ఎన్నికలను స్వేచ్ఛగా నిష్పాక్షికంగా జరపాలనే ''ప్రాతిపదికమీద బ్రిటన్ పై డిమాండ్‌ని తోసిపుచ్చింది. చివరకు రెఫరెండంలో ఓట్లు సాధించలేక దెబ్బతిన్న ముగాబే రెచ్చిపోయి ''జింబాబ్వేలో ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయి లేక జరగవు'' అనేది బ్రిటన్‌కి సంబంధించిన వ్యవహారం కాదంటూ చివరగా ప్రకటించాడు. ఈ పరిణామాల మధ్యలో ఇతడు వ్యవసాయ క్షేత్రాలలో శాంతి పునరుద్ధరణను వాగ్దానం చేశాడు. అట్లే 'వాణిజ్య రైతుల యూనియన్' నేతలను కలిసి వారికి అవసరమైనదల్లా చేస్తానని మాటిచ్చాడు. ఇంకా సంపూర్ణ స్థాయి యుద్ధం మొదలయినదంటూ బ్రిటన్‌ని బెదిరించాడు. అదే సమయంలోనే సంప్రదింపుల ద్వారా పరిష్కారానికి లండన్‌కి ఒక ప్రతినిధి బృందాన్ని కూడా పంపాడు.

ఇప్పుడు ముగాబే స్థానంలో 'ప్రజాస్వామిక మార్పుకు పోరాటం' పార్టీని అధికారంలోకి తేవటమే జింబాబ్వేలో పశ్చిమ దేశాల ప్రధాన సమస్య. ఈ 'మూవ్‌మెంట్ ఫర్ డెమోక్రటిక్ ఛేంజ్' నేత ట్వాన్‌గిరై. ఇతడు జింబాబ్వే ట్రేడ్‌యూనియన్స్ కాంగ్రెస్ ప్రధాన నేతకూడా. శ్వేత రైతులకు చెందిన 'వాణిజ్య రైతుల యూనియన్' కూడా ఇతడిని ఇతడి పార్టీని బలపరుస్తోంది. ఎందుకంటే ఇతగాడికి కులీన కార్మికవర్గంలో గట్టి పునాది వుంది. దానికితోడు సామ్రాజ్యవాదుల ప్రయోజనాలను వ్యతిరేకించటంలో ఇతగాడికి ఏ ఆసక్తీ లేదు. ప్రచార సాధనాలు కూడా ఇతడిని బలపర్చాయి. ముగాబే వ్యతిరేక శక్తులతో ఇతనికి శతృత్వమూ లేదు. ముగాబే పలుకుబడి క్షీణించినందువల్ల ప్రభుత్వాన్ని ఎంపిక చేయటంలో బూర్జువా వర్గపు ప్రయత్నాలు ముగాబేపై వేటు వేసేందుకు కూడా దారి తీయవచ్చు. మొత్తంగా చూస్తే ముగాబేకి సంబంధించినంత వరకూ భూమి సమస్య నిజమైన సమస్యే కాదు. అట్లే సామ్రాజ్యవాద వ్యతిరేకత పట్ల అతనికి ఏ పట్టింపూ లేదు. ప్రభుత్వానికి దూరంగా వుంచబడిన మెజారిటీ ప్రజలతోనూ, ముగాబేని పక్కకు నెట్టేయడానికి చురుగ్గా రంగంలోకి దింపబడిన అతిస్వల్ప మైనారిటీ పజలతోనూ జూదక్రీడ సాగుతోందంతే.

జింబాబ్వేలో 'భూములపై దాడులకు', 'వ్యవసాయ క్షేత్రాల చట్ట వ్యతిరేక ఆక్రమణ'లకు వ్యతిరేకంగా సామ్రాజ్యవాదుల ఆధిపత్యంలోని మీడియా విష ప్రచారాన్ని మొదలెట్టింది. వ్యవసాయ క్షేత్రాలపై పరిమిత హింసను మీడియా 'హత్యలు, దారుణకాండ'గా అభివర్ణిస్తూ, ముగాబేని 'రాక్షసుడిగా' చిత్రించింది. అయితే వందేళ్ళ క్రితం శ్వేత జాతి వలసవాదులు నల్లజాతి ప్రజలను సామూహికంగా నిర్మూలించటం ద్వారా నిజమైన యజమానులను భూముల్నుండి తొలగించినప్పుడు, వలసవాద భూతాలకు వ్యతిరేకంగా ప్రతిఘటనకు దిగిన వేలాది ప్రజలను చంపి, పాశవికమైన అణచివేతతో జింబాబ్వేని మొత్తంగా తమ ఆక్రమణలో వుంచుకోవడాన్ని కొనసాగించినపుడు అప్పుడు మాత్రమే జింబాబ్వేలో వాస్తవంగా హత్యలూ, మారణకాండలు పెద్ద ఎత్తున జరిగాయన్న విషయాన్ని పాశ్చాత్య అనుకూల మీడియా అస్సలు పేర్కొనడం లేదు. ఈ విధంగా రక్త పంకిల చరిత్ర కలిగిన వలసవాదులు రాత్రికి రాత్రే నిస్సహాయులైన బాధితులుగా వర్ణించబడ్డారు. జింబాబ్వేలో భూములు ప్రాథమికంగా ప్రజల మౌలికమైన ఆహార ధాన్యాల అవసరాలను తీర్చే నల్లజాతి రైతులు, వ్యవసాయ కార్మికులకే చెందుతాయి కానీ తమ వ్యవసాయ వుత్పత్తులను సామ్రాజ్యవాద మార్కెట్లకు ఎగుమతి చేసే శ్వేతజాతి వాణిజ్య రైతులకు చెందవు. ప్రచార సాధనాలు సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకు ఊడిగం చేసే దుష్ట క్రీడలో మునుగుతూ, భూములు కోల్పోయిన నల్లజాతి ప్రజల బాధల వెనుక వున్న చేదు నిజాన్ని నేరపూరితంగా దాచిపెడుతున్నాయి.

(తరువాయి 22వ పేజీలో......)

(40వ పేజీ తరువాయి.....)

దొర-బాబుల రక్షణ కోసం, దారుణమైన దోపిడీ అణచివేతలకి గురైపోతూ వాటికి వ్యతిరేకంగా తిరగబడి పోరాడే ప్రజలతోనూ, ప్రజల తరపున పోరాడే విప్లవకారులతోనూ తలపడుతున్న పోలీసులు కొన్ని సందర్భాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. నిప్పులాంటి ఈ నిజాన్ని మరుగుపరుస్తూ పోలీసులు ప్రజల కోసం ప్రజల శాంతి భద్రతలు, ధన మాన ప్రాణాల రక్షణ కోసం, సమాజ అభివృద్ధి కోసం ప్రాణ త్యాగాలు చేస్తున్నారని చెప్పడం పందిని నందిగా చెప్పే దగాకోరు, దండాకోరు అబద్ధం!

''పోలీసుల త్యాగాలను గుర్తించడం, పోలీసు విధులలోని కష్టనష్టాలను సానుభూతితో అర్థం చేసుకోవడం ప్రజల బాధ్యత'' అంటున్నాడు దొర. ఈ బాధ్యతను కాదంటే ప్రజల భరతం పడతాం అనే పోలీసు బెదిరింపుగానే దీన్ని ప్రజలు అర్థం చేసుకోవాలి. కేవలం దొర-బాబుల్ని రక్షించడం కోసం, తమను భక్షించడం కోసమే వున్న పోలీసుల కష్టనష్టాలపట్ల ప్రజలు ఏ మాత్రం సానుభూతిగా వుండజాలరనే విషయం ఈ పోలీసు దొరకి తెలీంది కాదు. అందుకే నయానా కాకపోతే భయానైనా ప్రజల సానుభూతిని గుంజుకోవాలనే ఈ బెదిరింపు చేస్తున్నాడు దొర.

''మానవ హక్కులు భంగపడ్డాయన్న ఆరోపణలకు అవకాశం లేని విధంగా చట్టాన్ని అమలుచేసే యంత్రాంగాన్ని సమాజం ఎందుకు నిర్మించలేక పోతున్నది సామాన్య ప్రజలకు అర్థం కాని విషయమయ్యింది'' అని అంటున్నాడు పోలీసు దొర. ఇందులోని పోలీసు మెలిక అర్థమవుతున్నదే! 'మానవ హక్కులు భంగపడ్డాయన్న ఆరోపణలకు అవకాశం లేని విధంగా చట్టాన్ని అమలు చేయడంపట్ల ఈ పోలీసు దొరకి ఎలాంటి ఆశక్తి లేదని అర్థం అవుతోంది. పోతే, ఇలాంటి ఆరోపణలకు అవకాశం లేని విధంగా చట్టాన్ని అమలుచేసే యంత్రాంగాన్ని సమాజం ఎందుకు నిర్మించలేక పోతోందో సామాన్య ప్రజలకు అర్థంకాని విషయంగా వుందట! ఇది ప్రజలకు అర్థంకాని విషయంఅనే ఒక అబద్ధంతో అసలు చర్చని దాచేస్తున్నాడు దొర. నిజానికి ఈ విషయం ప్రజలకి అర్థం కానిదేమీ కాదు. ఇది వర్గ సమాజం, ఇది అసమసమాజం, ఇది దోపిడీ సమాజం, దోపిడీ పాలకవర్గ దొర-బాబులు శాసిస్తున్న సమాజం ఇది. మానవ హక్కుల్ని మంట గలపకుండా ఈ సమాజ శాసనకర్తలైన దోపిడీ పాలకులు తమ దోపిడీ అణచివేతల్ని సాగించలేరు. కనుకనే, తమ పోరాట చొరవతో సాధించుకున్న పరిమిత మానవహక్కులపై కూడా ఈ దోపిడీ పాలకవర్గాలు, కాపలాకోసమే వుంటున్న పోలీసులు ఎడతెరిపిలేని దాడులు చేస్తూనే వున్నారు. కనుక ఈ దోపిడీవర్గ సమాజాన్ని సమూలంగా ధ్వంసించేసి దాని స్థానే వర్గదోపిడీ పీడనలు లేని నూతన సమాజం నిర్మించబడాలి. అలాంటి కొత్త సమాజం మాత్రమే దొర దుర్బుద్ధితో కోరుకునే 'మానవ హక్కులు భంగపడ్డాయన్న ఆరోపణలకు అవకాశం లేని' విధంగా గాక, మానవహక్కులు భంగపడే అవకాశమే లేని విధంగా చట్టాన్ని, దాన్ని అమలు చేసే పటిష్టమైన యంత్రాంగాన్ని కూడా రూపొందించ గలుగుతుంది. ప్రజలు, ప్రజలకి బాసటగా వుంటూ పీపుల్స్‌వార్ లాంటి విప్లవ నిర్మాణాలు పోరాడుతున్నవి ఇలాంటి నూతన సమాజ నిర్మాణం కోసమే! ఈ నిజం పోలీసు దొరకి తెలీందేమీ కాదు. కానీ, తెలీనట్టు నటిస్తూ, అసలు విషయాన్ని దాచేస్తూ, క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ (నేర న్యాయవ్యవస్థ)ను 'మెరుగు పరచాలి' అని గట్టిగా ప్రతిపాదిస్తున్నాడు. దీనర్థం మరింకేమీ కాదు-ఈ దొర-బాబులు మానవహక్కుల్ని ఎంత దారుణంగా మంట కలిపేస్తున్నా కూడా మంట కలిపేస్తున్నారు అనే ఆరోపణలకే అవకాశం లేని తీరులో చట్టాలకి, న్యాయ వ్యవస్థకి మరింత గట్టిగా నట్లూ, మరలూ బిగించేయాలని చెప్పడమే దీని అంతరార్థం.

''దొంగ దెబ్బ తీసే అరాచక శక్తులతో అనుదినం పోరాడుతూ మరణిస్తున్నారు (పోలీసులు)'' అంటున్నాడు దొర. ఎంతటి అడ్డగోలు అబద్ధం! దొంగ దెబ్బలు తియ్యడమే వృత్తిగాను, ప్రవృత్తిగాను పనిచేసే పోలీసుల్ని దొంగదెబ్బ తీసేవారెవరనేది ప్రశ్న. దోపిడీ దొంగలు, బందిపోట్లు, గూండాలు, మాఫియాలు లాంటి అసాంఘిక నేరస్థ ముఠాలా? వీరు కూడా అరాచక శక్తులేనని దొర మాట వరసకి అంటాడేమోగానీ అతడు మాట్లాడుతున్నది మాత్రం ఇలాంటి వారిని గురించి కాదు, ఇంతకంటే ప్రధానంగా అతడు మాట్లాడేది దోపిడీ పీడనలు లేని నూతన సమాజం కోసం పోరాడుతున్న పీపుల్స్‌వార్ లాంటి విప్లవ శక్తుల గురించి; తమ న్యాయమైన సమస్యలు కోర్కెలపై జీవన్మరణ పోరాటాలు చేస్తున్న అనేక రంగాలలోని పీడిత తాడిత ప్రజల గురించే! ఈనాడు ఈ దొర-బాబుల దృష్టిలో అతిపెద్ద అరాచక శక్తులు ప్రజలు, విప్లవకారులే! దశాబ్దాల నుంచి పరిష్కారం లేని తమ న్యాయమైన కోర్కెలపై అత్యంత ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రదర్శన నిర్వహించిన అంగన్‌వాడీ మహిళలు; కల్తీ విత్తనాలు, కల్తీ పురుగుమందులు, కల్తీ ఎరువులు, గిట్టుబాటు ధరలు, సక్రమ నీటి సరఫరా, సక్రమ విద్యుత్ సరఫరా లాంటి తమ దైనందిక సమస్యలపై ఆందోళనలు చేసే రైతన్నలు; ప్రపంచబ్యాంకు ఆదేశాలకు అనుగుణంగా వేలాది మిల్లుల్ని మూసేస్తున్న కారణంగా వీధిన పడుతున్న లక్షలాది కార్మికులు- వీరంతా దొర-బాబుల దృష్టిలో అరాచక శక్తులే! ఈ జాబితా ఇంతటితో ఆగదు. దారుణంగా పెంచేసిన విద్యుత్ ఛార్జీలపై ఆందోళన చేసే సాటి పార్లమెంటరీ ప్రతిపక్షాలు కూడా దొర-చంద్రబాబుల దృష్టిలో అరాచక శక్తులే!

బందిపోట్లు, మాఫియా ముఠాలు పోలీసుల్ని దొంగదెబ్బతీసి మట్టుపెట్టడాలు అనేది ముంబాయి, ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్ లాంటి చోట్ల, అలాగే వీరప్పన్ ఇలాకాలోను చూస్తాంగానీ, ఆంధ్ర రాష్ట్రంలో పోలీసులకింకా ఇలాంటి చేదు అనుభవాలు లేవనే చెప్పాలి. ఇక సాధారణ ప్రజలు పోలీసుల్ని దొంగదెబ్బతీసే అవకాశమూ లేదు, వారికి అలాంటి అవసరమూ లేదు. పోతే పీపుల్స్‌వార్ చేతుల్లో రాష్ట్రంలో కొంతమంది పోలీసులు మట్టిగరుస్తున్న మాట నిజం. కానీ ఇది పోలీసులపై పీపుల్స్‌వార్ తీస్తున్న దొంగదెబ్బగా చెప్ప ప్రయత్నిస్తే అది దారుణమైన వక్రీకరణ, దారుణమైన అబద్ధమే అవుతుంది. పోలీసుల బూటకపు ఎన్‌కౌంటర్లు, లాకప్ హత్యలు, మనుషుల్ని మాయం చేసేయడాలు, కిరాయి హంతకులతో బెల్లి లలిత లాంటి ఉద్యమ కారిణులను అతి నీచంగా హత్య చేయించడాలు లాంటి పోలీసు దొంగ

దెబ్బలు కావు పోలీసులపై పీపుల్స్‌వార్ కొడుతున్న దెబ్బలు. దోపిడీ రాజ్యంపైనా, దాని కాపలా కాచే పోలీసులపైనా ప్రకటించి మరీ చేస్తున్న యుద్ధం 'పీపుల్స్‌వార్' యుద్ధం. బలమైన క్రూరమృగాన్ని ఎదిరించాల్సి వచ్చే వేటగాడు అదునుచూసి నైపుణ్యంతో దాన్ని ఏమార్చి మట్టుపెట్టడం దొంగదెబ్బ అనిపించుకోదు. అలానే పీపుల్స్‌వార్ అనుసరించే గెరిల్లా యుద్ధతంత్రం కూడా! కనుక, పీపుల్స్‌వార్ గెరిల్లా పోరాటాన్ని దొంగదెబ్బగా చెప్ప ప్రయత్నించే పోలీసు దొర అబద్ధపు ప్రచారాన్ని ప్రజలు విశ్వసించరు.

''పోలీసుశాఖ, ప్రభుత్వం ఆ కుటుంబాలకు అండగా నిలిచి ఆదుకుంటున్నాయి. పెన్షన్ ప్రయోజనాలు, ఎక్స్‌గ్రేషియా, ఆర్థిక సహాయం ఇచ్చి ఆదుకోవడం జరుగుతోంది'' అంటూ మరణించిన పోలీసు కుటుంబాలకు అందించే ఆర్థిక సహాయాలు ఇతర అనేక సహాయాలు గూర్చి చాలా సాదాసీదాగా చెబుతున్నాడు దొర. ప్రాణంలేని డబ్బుతో పోలిస్తే ప్రాణం వుండే మనిషి జీవితానికి ఎలాంటి విలువా లేదని చాటిచెప్పే, సమస్త మానవీయ విలువల్ని విలువు లోతున పాతర వేసేసే సామ్రాజ్యవాద విష సంస్కృతిని పెంచి పోషిస్తున్న ఈ దొర-బాబులు పోలీసులు చనిపోవడం గూర్చి పట్టించుకోవద్దని, చనిపోవడం ద్వారా వారి కుటుంబాలకి లాభం తప్ప నష్టం లేదనే తీరులో అనేక ఆర్థిక రాయితీలు ప్రలోభాలతో బడుగువర్గాల నుంచి వచ్చే సాధారణ పోలీసులను వశపరచుకొని వారిని పోరాడే ప్రజలమీదికి, విప్లవకారుల మీదికి రేచుకుక్కల్లా ఉసిగొలుపుతూ తమ స్వార్థ నీచ ప్రయోజనాల కోసం అత్యంత అమానుషంగా వారి జీవితాలు బలి తీసుకుంటున్నారు. ప్రపంచబ్యాంకుకి పక్కా ఏజెంట్‌గా పనిచేస్తూ టోకుగా రాష్ట్రాన్ని అమ్మేస్తున్న చంద్రబాబు తన ప్రజా వ్యతిరేక విధానాలతో రాష్ట్ర ప్రజలతో యుద్ధానికి దిగిపోయాడు. ఈ విషమ పరిస్థితుల్లో పని కోల్పోతున్న కార్మికులు, భూములు కోల్పోతున్న రైతన్నలు, ఉపాధి వనరులు కోల్పోతున్న దళితులు, ఉపాధి అవకాశాలే ఎండమావులైపోయిన నిరుద్యోగ యువత, మరీ ప్రత్యేకించి వివిధ రంగాలలోని పేద స్త్రీలు-ఈ సాధారణ ప్రజలంతా బ్రతకలేక మూకుమ్మడి ఆత్మహత్యలకి పాల్పడిపోతూ చావడం లేదా తమ బ్రతుకు బాగుకోసం చావుని సైతం ధిక్కరించి తెగించి పోరాడటం-ఈ రెండే రెండు మార్గాలతో మిగిలున్నారు.

కనుకనే వీరంతా జీవన్మరణ పోరాటాలకి తలపడుతున్నారు. ఇలాంటి రాష్ట్ర ప్రజల్ని, ఆ ప్రజలకి అండగా నిలిచి పోరాడుతున్న పీపుల్స్‌వార్ లాంటి విప్లవ శక్తుల్ని అణచివేయడం కోసం బడుగు పోలీసు బలగాలని అత్యంత అనాగరికంగా ఉరకదోలిస్తున్నారు పాలక దొర-బాబులు. ఈ యుద్ధంలో ప్రజలు ప్రజలకి నాయకత్వం వహించే విప్లవ శక్తులైనా నాశనం కావాలి-లేదంటే పేద ప్రజల నుంచే వచ్చే సాధారణ పోలీసులు చచ్చినా చస్తారు. ఎవరు నాశనమైతేనేం? తాము తమ ఆస్తులు, తమ విలాసాలు మిగలాలి-ఇదీ దోపిడీ దొర-బాబుల నీచవ్యూహం. ఈ దుష్ట వ్యూహానికి బడుగు పోలీసులు బలవుతున్నారు, ఇది తప్పనిసరి! నిప్పులాంటి ఈ నిజాన్ని దాచేయడానికి పడరానిపాట్లు పడిపోతూ, ప్రజా విప్లవ శక్తుల చేతుల్లో మట్టికరుస్తున్న పోలీసుల కుక్కచావుల్ని ఘనంగా కీర్తించేస్తున్నాడు ఈ పోలీసు దొర. తమలాంటి దొర-బాబుల ప్రయోజనాల రక్షణకి పోలీసులు మరిన్ని మరిన్ని ఆత్మ బలిదానాలకు సిద్ధపడాలంటే వారిని ఈ రకంగా కీర్తించడం తప్పనిసరి కదా! ఇలాంటి కీర్తిగానాలతో ఉబ్బరిస్తూ బడుగు పోలీసుల చేత దొర-బాబులు చేయిస్తున్న ప్రతిజ్ఞ ఏమంటే ''నేటి మా ఆత్మార్పణం-రేపటి మీ కోసం సమర్పణం'' ఎంతటి విషాదం! రేపు అనేదే లేని బడుగు పోలీసులు దొర-బాబుల భోగలాలస భవిష్యత్తు భద్రత కోసం బలి కావాలట! ఇందులో ఎలాంటి ఒత్తిడీ లేదు, పోలీసులు స్వచ్ఛందంగానే ఈ ఆత్మార్పణలకి సిద్ధపడుతున్నారు అని నమ్మించే ప్రయత్నమే ఈ ప్రతిజ్ఞ, ఈ నినాదం.

ఈ వ్యాసమంతటా 'పోలీసులు' 'వారు' అనే తప్ప 'మేము' అని ఈ పోలీసు దొర అనకపోవడం అనేది యాదృచ్ఛికం ఏమీ కాదు, చాలా సహజమే! దొర లాంటి పోలీసు దొరలు సాధారణ పోలీసులు ఒకటి కాదు, ఒక వర్గానికి చెందిన వారు కాదు. దొర లాంటి పోలీసు దొరలు, చంద్రబాబులు, రామోజీరావులు ప్రపంచబ్యాంకు దొరల వెనుక నడిచేవాళ్లు. ఈ దొర-బాబులంతా ప్రజలకి వర్గ శత్రువులు. ఈ వర్గ శత్రువుల చేతుల్లో కేవలం కిరాయిగూండాలుగా వ్యవహరించే బడుగు పోలీసులు ప్రజలకి, విప్లవకారులకి ఇప్పటికి శత్రువులే, కానీ వర్గ శత్రువులు కాదు. కనుక రేపు ప్రజాయుద్ధం తీవ్రమైతే వీరు ప్రజల ప్రక్క చేరగల అవకాశాలున్నాయి. అంతదాకా పోలీసు దొర ఆశిస్తున్నట్లు ''పోలీసులకి ప్రజలు సహకరించడం'' అనేది అసంభవం. అంతదాకా ఈ బడుగు పోలీసుల బలిదానాలకి పోలీసు దొరల బూటకపు నివాళులే తప్ప ''నిజమైన నివాళి'' (దొర కోరే ప్రజల సహకారం) దుర్లభం!

''మనిషికి అత్యంత ప్రియమైనది ప్రాణం'' అంటూ బూటకపు తాత్విక గంభీరతని ఒలకబోస్తూ తన వ్యాసాన్ని ప్రారంభించాడు దొర. అంటే ప్రారంభమే పెద్ద అబద్ధంతో ప్రారంభించాడు. ఎందుకంటే ఇది అందరి ప్రాణాలకూ వర్తింపు అయ్యేదేననే సత్యాన్ని ఈ పోలీసు దొర సుతరామూ ఒప్పుకోడు. ఈ దొర-బాబుల దృష్టిలో సామాన్య ప్రజల ప్రాణాలు, విప్లవకారుల ప్రాణాలు ప్రియమైనవీ, విలువైనవీ కానేకావు. తమ ప్రాణాలు మాత్రమే విలువైనవి, ప్రియమైనవి. బడుగు పోలీసుల ప్రాణాలు కూడా ప్రియమైనవేనని దొర ఒప్పుకుంటాడు, ఎందుకంటే అవి తనకోసం బలి కావలసినవి గనుక. తమ ప్రాణాలు మాత్రమే 'ప్రియమైనవి' (అంటే ప్రీతి పాత్రమైనవి, ఖరీదైనవి కూడా) అని అహంకరించే వీరు, ప్రజల ప్రాణాలు ప్రజల కోసం పోరాడే విప్లవకారుల ప్రాణాలు ప్రాణాలే కావు అని భావించే ఈ అనాగరిక అమానవీయ దొర-బాబులు ప్రజలనుంచి, విప్లవకారుల నుంచి తమ 'ప్రియాతిప్రియమైన' ప్రాణాలకి ఎసరు ఏర్పడితేనే తప్ప ప్రజలు విప్లవకారుల ప్రాణాలు కూడా 'ప్రియమైనవే'నని గుర్తించలేరు. ఇది వర్గ విప్లవ తాత్వికత. పోలీసు దొర వర్గాతీత తాత్వికత బూటకత్వాన్ని ఎండగట్టే తాత్వికత. మనుషులందరి ప్రాణాలు ప్రియమైనవేనని దొర-బాబుల చేత కూడా గుర్తింపజేయడానికి సాగుతున్నదే వర్గ విప్లవోద్యమం. ఇది విజయవంతమై తీరుతుంది. 'మనిషికి అత్యంత ప్రియమైనది ప్రాణం'' అని ఒక అబద్ధంగా గాక ఒక నిజంగానే ఈ దొర-బాబులు గుర్తించే రోజు రేపు రాక తప్పదు. ❑

# 'వస్తువులందరికీ ప్రాణాలు ప్రియమైనవే' అని దోపిడీ పాలకవర్గ 'దొర-బాబు'ల చేత స్వయం గుర్తింపజేయడానికి సాగుతున్నదే రాష్ట్రంలోని వర్గ విప్లవోద్యమం! పోలీసు 'దొర' దీన్ని గుర్తించడం అవసరం!!

పాలకవర్గ పార్టీలు, ప్రభుత్వాలు, ప్రభుత్వ యంత్రాంగంలోని ఉన్నతాధికార్లు ప్రత్యేకించి పోలీసు అధికారులు ఒళ్లు కంపరం పుట్టించే నిలువెత్తు అబద్ధాలని నిత్యం మాట్లాడేస్తుండటమనేది ఒక కళగానే అభివృద్ధి చేసుకున్నారనిపిస్తుంది. వీరు మాట్లాడే అబద్ధాలు అతిశయోక్తులేలే అని తేలిగ్గా తీసిపారేయ దగ్గవి కావు, అర్ధసత్యాలుగా భావించి అసంతృప్తితో సరిపెట్టుకోదగ్గవి అంతకంటే కావు. ఇవి నిట్టనిలువు అబద్ధాలు. పందిని నందిగా చెప్పే అబద్ధాలు, దొంగని దొరగా చూపే అబద్ధాలు. 'శాంతి పరిరక్షణ' అంటే 'హింసని రెచ్చగొట్టడం' మాత్రమేనని అర్థం చేసుకోవాల్సిన అబద్ధాలు. ఆంధ్రప్రదేశ్ పోలీసు డైరెక్టర్ జనరల్ మరియు ఇన్స్పెక్టర్ జనరల్ అయిన హెచ్.జె. దొర నోరు విప్పితే మాట్లాడే అబద్ధాలు ఇదిగో ఈ కోవకి చెందినవే! అక్టోబర్ 21న అమర పోలీసుల సంస్మరణదినమట! ఆ సందర్భంగా ఈ పోలీసుదొర 21-10-2000 నాటి తెలుగు దినపత్రిక 'వార్త'కు పంపిన 'అమర పోలీసు వీరులకు అక్షర సుమాంజలి' అనే వ్యాసంలో అతడి కలం కక్కిన అబద్ధాలను పరిశీలిద్దాం.

''ప్రజలకోసం, సమాజం కోసం పోలీసు వీరులు రక్తం చిందిస్తూనే వున్నారు'', ''అంతర్గత శాంతి భద్రతల పరిరక్షణ కోసం వీరు నిత్యం ప్రమాదాల నడుమ పనిచేయాల్సి వస్తోంది. శాంతి భద్రతలు లేనిదే అభివృద్ధి వుండదు. ప్రజల ధన మాన ప్రాణాలు కాపాడ్డానికి సమాజంలో శాంతి భద్రతలు రక్షించడానికి ఏర్పడినదే పోలీసు వ్యవస్థ'' అని అంటున్నాడీ దొర. ఏ ప్రజలకోసం, ఎలాంటి సమాజాన్ని నిలబెట్టడం కోసం పోలీసులు రక్తం చిందిస్తున్నారో ఇతడు వివరించడు, పోలీసుల రక్తబలిదానంతో ఏ ప్రజలు ఏ తీరులో లబ్ధి పొందుతున్నారో ఇతడు వివరించడు. 'శాంతి భద్రతలు లేనిదే అభివృద్ధి వుండదు'' అనేది దొంగ 'చంద్ర'కృష్ణుడి గీతోపదేశం. దీన్నే ఇక్కడ ఈ భక్తుడు వల్లిస్తున్నాడు. ఎవరి శాంతిభద్రతల రక్షణ? ఎవరి అభివృద్ధి? ఎవరి శాంతి భద్రతలకి ఎవరినుంచి, ఎందువల్ల ముప్పు ఏర్పడుతోంది? ఇదంతా 'ప్రజలకోసం' 'సమాజం కోసం' అంటూ అసలు సత్యాన్ని అలవోకగా దాచేసేందుకు ఆడుతున్న పచ్చి అబద్ధాలివన్నీ! ఆ అసలు సత్యం ఏమంటే- ప్రజలనుంచి దూరమైపోయిన, వేరైపోయిన, ప్రజల్లో ఒక భాగంగా ఎంతమాత్రం చెప్పడానికి వీల్లేని, జనాభాలో నూటికి ఇద్దరు ముగ్గురు లేక ఐదారుగురుగా వుండే సంపన్న బడా బాబుల గురించి వీరు మాట్లాడుతున్న మాటలే ఇవి. 'శాంతి భద్రతలు' అంటే ఇదిగో తమలాంటి ఈ ముచ్చుకాయి ముగ్గురి దొర-బాబుల శాంతి భద్రతల గురించే ఈ పోలీసు దొర, ఆ చంద్రబాబు దొర తెగ ఆందోళన పడిపోతున్నది.

'అభివృద్ధి' అంటే ఈ అల్ప సంఖ్యాకుల అభివృద్ధి గూర్చే ఈ దొర-బాబుల ఆరాటమల్లా! ప్రజల ధనమాన ప్రాణాలని పోలీసులు రక్షించడమా! ఇంతకంటే క్రూరమైన జోక్ వుంటుందా? లాకప్ హత్యలు, లాకప్ అత్యాచారాలు, గ్రామాలమీద పడి ప్రజల్ని చావగొట్టి మహిళలపై పాశవిక అత్యాచారాలు జరిపి; వారి కోళ్లు, గొర్రెలు కొల్లగొట్టుకు పోవడాలు; బూటకపు ఎన్కౌంటర్ హత్యలు; మనుషుల్ని మాయం చేసేయడాలు; లాకప్ చిత్రహింసలు; గ్రామాలకి గ్రామాలే ఖాళీ చేయించడాలు; గ్రామాల్ని కాల్చి పారేయడాలు ఇలాంటివన్నీ ఈరోజు పోలీసుల నిత్యకృత్యాలై పోయాయి. పోలీసుల నుంచి ఈ ఘోరాలు, నేరాలు జరగకుండా వుంటే చాలనుకునే ప్రజలు తమ ధన, మాన ప్రాణాల్ని పోలీసులు రక్షిస్తారని అనుకోగలరా? అసలింతకీ పోలీసు రక్షణతో తప్ప కాపాడుకోలేని 'ధనం' అంటూ సామాన్య ప్రజల దగ్గర ఏముంటుందని? ధనం వుండదుగానీ వారికి మానప్రాణాలు వుంటాయి. కానీ వాటికి నిరంతర ముప్పు పోలీసులనుంచే! కనుక పోలీసులు రక్షించేది ప్రజల ధనప్రాణాలు కానేకాదు, పైన చెప్పిన ముచ్చుకాయ ముగ్గురు దొర-బాబుల ధన ప్రాణాలనే! వీరి ధన ప్రాణాల రక్షణకి అనుక్షణ పోలీసు కాపలా అవసరమవుతోంది. పోలీసు రక్షణ లేనిదే ఒక్క అడుగు కూడా వేయలేని దుస్థితి వీరిది. తమ పడక గదుల్లో సైతం పోలీసు పహారా పెట్టుకోవాల్సిన దురవస్థలో వారుంటున్నారనేది నిజం. ఈ పిడికెడుమంది దొర-బాబుల ధనప్రాణాల్ని శాంతి భద్రతల్ని రక్షించడం కోసం, వీరి అభివృద్ధి కోసం (అంటే వీరింకా ఇంకా ఈ దేశంలోనేగాక విదేశాల్లో సైతం దాచుకోవాల్సినంతటి ధనరాశుల్ని పోగేసుకోవడం కోసం) వీరిని అనుక్షణం పోలీసులు కాచుకోవాల్సి వస్తోంది. ఎందుకని?

ఎందుకంటే- ప్రజలకు శాంతి భద్రతలనేవి లేకుండా చేయడంలోనే ఈ దొర-బాబుల శాంతి భద్రతలు, ప్రజల సామూహిక వినాశనంలోనే వీరి అభివృద్ధి వున్నాయి గనుక; ప్రజల కోపాన్ని, అసహ్యాన్ని వీరు నిత్యం మూటగట్టుకుంటూ వుంటారు గనుక; ప్రజలంటే వీరికి వెన్నులో వణుకు గనుక; ప్రజల న్యాయమైన ప్రతి చిన్న ఆందోళనలోనూ వీరు పెనుముప్పునే చూస్తూ వుంటారు గనుక; ప్రజల్ని నిత్యం అనుమానిస్తూ వారిని అదుపు చేయాలని కోరుకుంటారు గనుక- ప్రజలనుంచి వీరికి రక్షణ అవసరం, అందుకు వీరికి అనుక్షణం పోలీసు కాపలా అవసరం. ప్రజా పీడకులు, ప్రజా వంచకులు, ప్రజా శత్రువులు అయిన పిడికెడుమంది

(తరువాయి 38వ పేజీలో......)